PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 174 | విజయవాడ, గురువారం 26 జనవరి 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 26 January 2023 | Rs

ఫ్లెక్సీలపై నిషేధ ఉత్తర్వులు

చట్ట నిబంధనలకు వ్యతిరేకం

- కేంద్రానికి, రాష్ట్రానికి నోటీసులు

లోపలి పేజీలో..

భారత్ ప్రజాస్వామ్యానికే మాతృమూర్తి

- రిపబ్లిక్ డే ప్రసంగంలో రాష్ట్రపతి

లోపలి పేజీలో..

వాలంటీర్లతో పశు సంరక్షణ

- ప్రతి గ్రామంలో ఒకరిద్దరికి బాధ్యతలు
- సమీక్షలో సిఎం వైఎస్ జగన్

జెండా ఊపి సంచార పశు అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామస్థాయిలో ఒకరిద్దరు వాలంటీర్లను పశు సంరక్షణ బాధ్యతల్లో నిమగ్నం చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సూచించారు. క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం .డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్యసేవలో భాగంగా పశు అంబులెన్స్ వాహనాలకు సిఎం జెండా ఊపి ప్రారంభించారు అనంతరం పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యశాఖల్లో గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాలంటీర్లకు ఈ బాధ్యత అప్పగించడం ద్వారా పశుపోషణ విధానాలపై అవగాహన పెంచడం సాధ్యమవుతుందని చెప్పారు. దీనికోసం అవసరమైన నియమ నిబంధనలను రూపొందించాలని చెప్పారు. రసాయనాలకు తావులేని పశుపోషణ విధానాలపై అవగాహన పెంచాలని చెప్పారు. పాలల్లో రసాయనక మూలకాలు ఉన్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయని అటువంటి పరిస్థితి రాకుండా చూడాలని చెప్పారు. పశు సంవర్ధకశాఖలో అన్ని రకాల సేవల కోసం ఒకే నెంబర్‌ను వినియోగించాలని, పశువుల అంబులెన్స్‌ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని , దీనికోసం నిబంధనలు రూపొందించాలని అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న పశుసంవర్ధక విభాగాన్ని బలోపేతం చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రతి పశువుకూ హెల్త్ కార్డుఇచ్చే దిశగా ఆలోచన చేయాలని సిఎం సూచించారు. పశువులకు వ్యాక్సినేషన్‌పై దృష్టిపెట్టాలని లక్ష్యాలు నిర్దేశించుకుని ఆమేరకు వ్యాక్సిన్లు వేయాలని సిఎం సూచించారు. చిత్తూరు డెయిరీ పునరుద్ధరణకు మరో రెండు,మూడు వర్గాల్లో శంకుస్థాపనకు సిద్ధం చేయాలని సిఎం అధికారులకు సూచించారు. మొదటి విడతలో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలతో జిడిపి పెరుగుతుందని, మత్స్య ఉత్పత్తుల ఎగుమతి పెరుగుతుందని, దీనివల్ల ఆదాయాలు పెరుగుతాయని సిఎం వెల్లడించారు. ఆర్‌బికె స్థాయిలోనూ ఆక్వా కొనుగోళ్లు జరిగేలా చూడాలని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చూడాలని చెప్పారు. ఇందుకోసం ఫీడు, సీడు రేట్లపై నియంత్రణ కోసం చట్టాలను తీసుకువచ్చామని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

ములాయంసింగ్

చిన జీయర్‌స్వామి

106 పద్మ పురస్కారాలు

- ప్రకటించిన కేంద్రం
- ములాయంకు పద్మ విభూషణ్
- తెలుగు రాష్ట్రాల్లో 12మందికి
- చినజీయర్‌కు పద్మభూషణ్
- కీరవాణికి పద్మశ్రీ

-వార్త లోపలిపేజీల్లో



ఎం.ఎం కీరవాణి

కేంద్రం దిగి రావాలి

'హోదా', విభజన హామీలు అమలు చేయాల్సిందే

- ప్రత్యేక హోదా సాధన సమితి, యువజన విద్యార్థి సంఘాలు
- 'అనంత'లో ప్రత్యేక హోదా సమరయాత్ర 2.0 ప్రారంభం

ప్రజాశక్తి- అనంతపురం, కర్నూలు ప్రతినిధులు

రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలను కేంద్రంలోని బిజెపి మోసం చేసిందని విద్యార్థి, యువజన సంఘాలు, ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు విమర్శించారు. కేంద్రం దిగొచ్చి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం మెడలు వచ్చి వీటిని సాధించుకుందామన్నారు. అంతవరకూ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా సాధన సమరయాత్ర 2.0 అనంతపురం నగరం నుంచి బుధవారం ప్రారంభమైంది. ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్

మిగతా 2లో

అనంతపురంలో బస్సుయాత్రను జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, సిపిఐ రామకృష్ణ, విద్యార్థి యువజన సంఘాల నాయకులు

అతుల్ సింగ్

వెంకట రావు

రాష్ట్రానికి 17 పోలీస్ పతకాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు కేంద్ర ప్రభుత్వం పతకాలను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి అడినల్ డిజిపి అతుల్ సింగ్‌కు, మంగళగిరిలోని 6 బెటాలియన్ ఎపిఎస్‌పికి చెందిన రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట రావుకు రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకాలకు ఎంపియ్యారు. వీరితో పాటు మరో 15 మంది రాష్ట్ర పోలీసులకు ప్రతిభా పతకాలు లభించాయి.

-వార్త 2లో

మత కల్లోలాలకు కారకుడు మోడీ

- ముస్లింల పట్ల కొట్టొస్తున్న పక్షపాతం
- బ్రిటన్‌లో ప్రసారమైన బిబిసి డాక్యుమెంటరీ రెండో భాగం

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వద్ద మంగళవారం రాత్రి బిబిసి డాక్యుమెంటరీని వీక్షిస్తున్న విద్యార్థులు

లండన్ : భారత ప్రధాని మోడీపై బిబిసి తీసిన డాక్యుమెంటరీ ఇండియా : ది మోడీ క్వశ్చన్ రెండో భాగం మంగళవారం రాత్రి బ్రిటన్‌లో బిబిసిలో ప్రసారమైంది. 2014లో మెజారిటీ కన్నా పెరిగిన బలంతో 2019లో తిరిగి ప్రధానిగా మోడీ ఎన్నికైన తర్వాత దేశంలోని ముస్లిం మైనారిటీలకు, మోడీకి మధ్య గల సమస్యాత్మక సంబంధాల గురించి ఈ భాగంలో క్షుణ్ణంగా పరిశీలించారు. అకస్మాత్తుగా 370వ అధికరణను రద్దు చేయడం, వివాదాస్పదమైన పౌరసత్వ (సవరణ) చట్టం, 2019 (ఈ చట్టం వివక్షాపూరితంగా వుందని, రాజ్యాంగ విరుద్ధమని గణనీయ వర్గాలు భావిస్తున్నాయి. సుప్రీం కోర్టు దీనిని విచారించాల్సి వుంది), 2002లో ఈశాన్య ఢిల్లీలో రేగిన మతోన్మాద హింస వీటన్నింటినీ ఈ నివేదిక పరిశీలించింది. ఈ తుది డాక్యుమెంటరీ భాగంలో ప్రతి అంశంపైనా స్వతంత్ర నివేదికలను, సాక్ష్యాధారాలను, బాధిత పక్షాలు, విద్యావేత్తలు, మీడియా సభ్యులు, పౌర సమాజం వ్యాఖ్యలను బిబిసి నిశితంగా పరిశీలించి, సమీక్షించింది. ప్రతి విషయంలో ప్రభుత్వ, పోలీసు బలగాల డిఫెన్స్ వాదనలను కూడా ఉటంకించింది. ఇందులో బిజెపి దృక్కోణానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురి వ్యాఖ్యలతో సహా ప్రముఖ జర్నలిస్టు, మాజీ బిజెపి ఎంపి స్వపన్ దాస్ గుప్తా వ్యాఖ్యలు వున్నాయి. 'ప్రజా శ్రేయస్సుకి సంబంధించి కొత్త యుగాన్ని ఆవిష్కరిస్తామని, వినూత్నమైన భారతదేశాన్ని నెలకొల్పుతామని మోడీ హామీఇచ్చినప్పటికీ ఆయన పాలనలో దేశంలో 'మతపరమైన కల్లోలం' ఏర్పడిందని డాక్యుమెంటరీ పేర్కొంది. గుజరాత్ అల్లర్లలో ఆయన పాత్ర లేదంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చినప్పటికీ "ఆందోళనలు మాత్రం పోవడం లేదు" అని డాక్యుమెంటరీ పేర్కొంది.

వేధింపులకు గురి చేసి హత్యలు

2014లో అధికారంలోకి వచ్చిన మూడేళ్ళ తర్వాత, ముస్లింలను హతమార్చిన కేసులు విపరీతంగా పెరిగాయి. పింక్ రివల్యూషన్ పేరుతో గొడ్డు మాంసాన్ని రవాణా చేయడం రాన్రాను తీవ్ర వివాదాస్పద అంశంగా మారింది. ఆ తర్వాత గొడ్డు మాంసాన్ని అనేక

మిగతా 7లో

రెండోసారి నోటీసులు

- 28న విచారణకు రావాలని వైఎస్ అవినాష్‌రెడ్డికి సిబిఐ ఆదేశాలు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి/పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డికి సిబిఐ రెండోసారి నోటీసులు జారీ చేసింది. సిబిఐ మొదటిసారి సోమవారం నోటీసులు అందజేసిన సంగతి తెలిసిందే. అయితే, తనకు ఐదు రోజులు సమయం కావాలని అవినాష్‌రెడ్డి సిబిఐని కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం సిబిఐ బృందం రెండు వాహనాల్లో వెళ్లి పులివెందుల వచ్చింది. ఈ నెల 28న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణ నిమిత్తం హాజరు కావాలని నోటీసులు అందజేసింది. దీనికి ఆయన స్పందిస్తూ ఐదు రోజులు గడువు కావాలని కోరినట్లు, దీనికి సిబిఐ బృందం నుంచి ఎటువంటి స్పందనా లేనట్లు సమాచారం. ఈ కేసు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు సుప్రీంకోర్టు బదిలీ చేసిన తర్వాత విచారణ వేగవంతమైంది. అందులో భాగంగా వివేకా హత్య కేసులో అనుమానితులుగా ఉన్న పలువురి నివాస పరిసర ప్రాంతాల్లో సిబిఐ అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు.

వామపక్ష అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తున్న లెఫ్ట్‌ఫ్రంట్ కన్వీనర్ నారాయణ్ కర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి తదితరులు

త్రిపుర లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థుల ప్రకటన

43 స్థానాల్లో సిపిఎం పోటీ

అగర్తల : ఫిబ్రవరిలో జరగనున్న శాసనసభ ఎన్నికలకు త్రిపుర లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థులను బుధవారం ప్రకటించింది. 60 స్థానాల రాష్ట్ర శాసనసభలో 47 స్థానాలకు లెఫ్ట్ ఫ్రంట్ పోటీ చేయనుంది. వీటిలో 43 స్థానాల్లో సిపిఎం బరిలో దిగనుంది. సిపిఐ, ఆర్ఎస్‌పి, ఫార్వార్డ్ బ్లాక్ పార్టీలు తలా ఒక స్థానంలో పోటీ చేస్తాయి. ఒక స్థానంలో ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగుతున్న పౌరహక్కుల కార్యకర్త పురుషోత్తంరాయ్ బర్మన్‌ను లెఫ్ట్ ఫ్రంట్ బలపరుస్తోంది. కాంగ్రెస్ పోటీ చేసే మిగతా 13 స్థానాల్లో బిజెపిని ఓడించాలన్న లక్ష్యంతో లెఫ్ట్ ఫ్రంట్ పోటీలో ఉండదు. ఈ ఎన్నికల్లో సిపిఎం 24 మంది కొత్తవారిని అభ్యర్థులుగా నిలిపింది. పార్టీ నిర్మాణ అవసరాల రీత్యా ఎనిమిదిమంది సీనియర్ నాయకులు ఈ సారి ఎన్నికల బరినుండి తప్పుకున్నారు. వీరిలో త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్‌తో పాటు సీనియర్ నేతలు బాదల్ చౌదరి, బానులాల్ సాహా తదితరులు ఉన్నారు.

సకలజనుల గొంతుక అవుతా

- నన్ను ఆశీర్వదించండి
- ప్రజలకు నారా లోకేష్ లేఖ
- రేపటి నుంచి 'యువగళం పాదయాత్ర'

లోకేష్‌కు హారతి ఇచ్చి తిలకం దిద్దుతున్న ఆయన సతీమణి బ్రహ్మణి

ప్రజాశక్తి- యంత్రాంగం

జగన్ పాలనలో ఇబ్బందులు పడుతున్న సకలజనుల గొంతుకను అవుతానని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. తనను ఆశీర్వదించి, ఆదరించండని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యువగళం పేరుతో ఈ నెల 27 నుంచి కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు చేపట్టిన లోకేష్ పాదయాత్ర శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు బుధవారం ఆయన బహిరంగ లేఖ రాశారు. వైసిపి బాదుడే బాదుడు పాలనలో బాధితులు కాని వారు లేరని ఈ లేఖలో పేర్కొన్నారు. కర్షకులు, కార్మికులు, కూలీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు ఇలా ప్రతి ఒక్కరూ మాకొద్దీ అరాచకపాలన అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాథమికంగా పౌరులకు ఇచ్చిన ప్రశ్నించే హక్కును వైసిపి నేతలు హరించారని విమర్శించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి రాష్ట్రానికి ఆదాయం సమకూర్చే పరిశ్రమల యజమానుల్ని బెదిరించి పంపేస్తున్నారని ఆరోపించారు. బాధితులకు అండగా నిలుస్తున్న రాజ్యాంగం, న్యాయ వ్యవస్థలపై మూకదాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, పెను సంక్షోభంలోకి ప్రజలను నెట్టేస్తోన్న సర్కారును తక్షణమే గద్దె దింపాల్సిందేనని కోరారు. సమస్యల పరిష్కారానికి, అరాచక సర్కారుతో పోరాడడానికి సారథిగా వస్తున్నానని, యువతకి భవితనవుతానని, అభివృద్ధికి వారధిగా నిలుస్తానని, రైతన్నని రాజుగా చూసే వరకూ విశ్రమించనని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు సోదరుడిగా రక్షణ అవుతానని తెలిపారు. అవ్వాతాతలకు మనవడినై బాగోగులు చూస్తానని పేర్కొన్నారు. మీరే ఒక దళమై, బలమై నా యువగళం

మిగతా 2లో

న్యూజీలాండ్ ప్రధానిగా క్రిస్ హిప్కిన్స్ ప్రమాణ స్వీకారం

వెల్లింగ్టన్ : న్యూజీలాండ్ 41వ ప్రధానిగా క్రిస్ హిప్కిన్స్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. గత వారంలో అనూహ్యంగా జసిండా ఆర్డెర్న్ రాజీనామా చేయడంతో హిప్కిన్స్ ఈ బాధ్యతలు స్వీకరించారు. ద్రవ్యోల్బణం మహమ్మారిలా పీడిస్తోందంటూ వ్యాఖ్యానించిన నూతన ప్రధాని తక్షణమే ఆర్థిక వ్యవస్థపై దృష్టి సారిస్తామన్నారు. కొత్తగా ప్రధాని బాధ్యతలు చేపట్టిన 44 ఏళ్ల హిప్కిన్స్ 9 నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కోనాల్సి వుంది. ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీతో పోలిస్తే పాలక లేబర్ పార్టీ వెనుకంజలో వుందని ఒపీనియన్ పోల్స్ పేర్కొంటు న్నాయి. ఆర్డెన్స్ రాజీనామాను ఆమోదించిన తర్వాత గవర్నర్ జనరల్ సింద్రీ కిరో, నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో హిప్కిన్స్‌చే ప్రమాణం చేయించారు. కార్మెల్ సెపులోని డిప్యూటీ ప్రధానిగా ప్రమాణం చేశారు. ఆర్డెర్న్ హయాంలో హిప్కిన్స్ విద్యా, పోలీసు శాఖ మంత్రిగా చేశారు. కోవిడ్ సమయంలో సంక్షోభ నివారణా చర్యలను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రజల్లో మంచి పేరు సంపాదించారు.

రోడ్డు ప్రమాదంలో మృతులు

డివైడర్‌ను ఢీకొన్న బొలేరో

- నలుగురు మృతి
- ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, తిరుపతి సిటీ

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కోనంగి వారి పల్లి సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వెస్ట్ డిఎస్‌పి నరసప్ప కథనం ప్రకారం... మహారాష్ట్ర షోలాపూర్‌కు చెందిన అజయ్ నందన్ (30), రిషికేష్ మధుసూదన్ జంగన్ (28), మయూర్ దయానందన్ (25), అతార్ అనంత్ తెంబునికర్ (19), అంబదాన్ కుమార్, రోహిత్, రోహన్, సుదవ, యాస్‌పటేల్ కలిసి తిరుమల వచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కాణిపాక వినాయక స్వామిని దర్శించేందుకు బొలేరో వాహనంలో బయల్దేరారు. కాణిపాకం వైపు వెళుతుండగా నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారి కోనంగి వారి పల్లి వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డు మధ్యలోని డివైడర్‌ను ఢీకొంది. దీంతో అజయ్ నందన్, రిషికేష్ మధుసూదన్ జంగన్, మయూర్ దయానందన్ అక్కడికక్కడే మతి చెందారు. ఆస్పత్రికి తరలిస్తుండగా అతార్ అనంత్ తెంబునికర్ మృతిచెందాడు. మిగతా ఆరుగురికిఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు చంద్రగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లే అవుట్లలో 5 శాతం స్థలం రిజర్వు చేయనక్కర్లేదు

- జీఓ నెంబరు 145 రద్దు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రయివేటు లే అవుట్లలో 5 శాతం స్థలాన్ని ఆర్థికంగా వెనుకబడిన తరగతుల (ఇడబ్ల్యుఎస్) వారికి రిజర్వు చేయాలని 2021లో జారీ చేసిన జీఓ నెంబరు 145ని రద్దు చేస్తూ ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బుధవారం పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మీ జీఓ ఎంస్ నెంబరు 13తో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇడబ్ల్యుఎస్ తరగతి ప్రజలకు 5 శాతం స్థలాన్ని రిజర్వు చేస్తే కానీ లే అవుట్లకు అనుమతి ఇవ్వని పరిస్థితి ఇప్పటి వరకు ఉందని, వివిధ రియల్ ఎస్టేట్ డెవలపర్స్, ప్రజల నుంచి ఆ నిబంధనను సవరించాలని వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

మెనూ చార్జీలు పెంచాలి

- మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మధ్యాహ్న భోజన పథకం మెనూ చార్జీలు పెంచాలని మధ్యాహ్న భోజన పథకం (ఎండిఎం) కార్మికుల యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎండిఎం డైరెక్టర్ నిధి మీనాను యూనియన్ నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం దఫ దఫాలుగా మెనూలో మార్పులు చేస్తుందని పేర్కొన్నారు. ఇవన్నీ వండడానికి ప్రైమరీ స్కూల్ విద్యార్థికి రూ.5.58, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థికి రూ.8.57 ఇస్తున్నారని వివరించారు. ఇంత తక్కువ మెనూ ఛార్జీతో ప్రభుత్వం చెప్పేవన్ని వండి పెట్టాలంటే ఏ రకంగా సాధ్యమవుతుందో చెప్పాలని కోరారు. నిత్యావసర, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, అందుకు అనుగుణంగా చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. డైరెక్టర్‌ను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి, ఎండిఎం వర్కర్లు సుబ్బాయమ్మ, కమల భాయి ఉన్నారు.

ఎఫ్ఆర్ఎస్ అమలు చేయొద్దు

- మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ ఆధారిత హాజరు (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని పురపాలక శాఖలో సిబ్బందికి, కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయొద్దని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మికి ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె నాగభూషణ, కె ఉమామహేశ్వరరావు బుధవారం లేఖ రాశారు. కార్మికులు, సిబ్బంది అత్యధికులకు స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్, ఎఫ్ఆర్ఎస్ స్వయంగా తీసి యాప్ ద్వారా పంపించే చైతన్యం లేదని, ఫోన్లు కూడా లేవని తెలిపారు. అటువంటి వారిపై బలవంతంగా ఎఫ్ఆర్ఎస్ రుద్దడం సరైంది కాదన్నారు. వెంటనే కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించి కార్మికులకు నష్టం జరగకుండా చూడాలని కోరారు.

నాడు జగన్‌కు ఉన్న రూల్సే నేడు లోకేష్‌కు..

- ఎమ్మెల్సీ తలశిల రఘురాం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు గతంలో జగన్ పాదయాత్రకు ఎలాంటి నిబంధనలు వర్తింపజేశారో..అవే ఉంటాయని వైసిపి ఎమ్మెల్సీ తలశిల రఘురాం అన్నారు. అనుమతులు ఇచ్చినా టిడిపి నేతలు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని రఘురాం విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్రకు హైప్‌ను సృష్టించేందుకు టిడిపి నీతిమాలిన రాజకీయాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తే అందరూ హర్షిస్తారని పేర్కొన్నారు.

చంద్రబాబు కేసు విచారణ నుంచి తప్పుకున్న జడ్జి

ప్రజాశక్తి, అమరావతి

అమరావతిలో అసైన్డ్ భూ భాగోతంపై సిఐడి నమోదు చేసిన కేసులను కొట్టేయాలంటూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణ దాఖలు చేసి రిట్ పిటిషన్ల విచారణ నుంచి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి తప్పుకున్నారు. ఈ వ్యాజ్యాలను మరో జడ్జికి నివేదించేందుకు వీలుగా చీఫ్ జస్టిస్ ఎదుట ఫైలు ఉంచాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు. న్యాయమూర్తి కాకముందు తాను పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉండగా ఈ కేసు దర్యాప్తు చేసే అధికారులు తనను సంప్రదించారని, అందువల్లే ఈ వ్యాజ్యాలను విచారణ చేయబోనని వివరించారు. అమరావతే రాష్ట్ర రాజధానని గత పాలక ప్రభుత్వ పెద్దల ద్వారా తెలుసుకున్న టిడిపి నేతలు ఆ ప్రాంతంలో పేదలకు చెందిన అసైన్డ్ భూముల్ని చట్ట వ్యతిరేకంగా కొనుగోలు చేశారని సీఐడీ కేసు నమోదు చేసింది. చట్ట విరుద్ధంగా నామమాత్రపు ధరకే అసైన్డ్ భూములుకొన్నారని సీఐడీకి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. పేదల నుంచి చౌకగా భూములు కాజేశారని, ఇదొక భూకుంభకోణమని సీఐడీకి ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు, నారాయణ ఇతరులపై సిఐడి కేసు నమోదు చేసింది. వీటిని కొట్టేయాలని వారిద్దరూ హైకోర్టులో 2021లో పిటిషన్లు దాఖలు చేశారు.

వైసిపి ప్రభుత్వంలోనే ఎస్‌సి, ఎస్‌టిలకు లబ్ది

- మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గత టిడిపి ప్రభుత్వం కంటే ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయాంలోనే ఎస్‌సి, ఎస్‌టిలకు ఎక్కువ లబ్ది చేకూరిందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం కంటే 45 శాతం ఎస్‌సిలకు, 25 శాతం గిరిజనులకు అధికంగా నిధులను ఖర్చు చేశామని తెలిపారు. మూడున్నరేళ్లలో రూ.49 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. దళిత, గిరిజన పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ కాల పరిమితిని పదేళ్లు పొడిగించడం అభినందనీయమన్నారు.

సిఎం జిల్లాలో ఎరువుల కొరత

- ఉన్నతాధికారుల సమీక్షలో వెల్లడి
- చాలా చోట్ల సమస్య

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలోనే రైతులు ఎరువుల కొరత ఎదుర్కొంటున్నారని వ్యవసాయశాఖ కమిషనరేట్ బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో వెల్లడైంది. కడపతో పాటు రాయలసీమలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఎరువులకు కటకట నెలకొన్నట్లు ఉన్నతాధికారుల దృష్టికొచ్చింది. తక్షణం తగిన చర్యలు చేపట్టాలని కింది స్థాయి అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు వెళ్లాయి. రబీలో అదనుకు అవసరమైన ఎరువులు దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారని 'ప్రజాశక్తి'లో కథనాలు రావడంతో స్పందించిన వ్యవసాయశాఖ కమిషనరేట్‌లో వ్యవసాయ ఉత్పాదకాల సరఫరాను పర్యవేక్షించే ఉన్నతాధికారులు రాయలసీమ జిల్లాల అధికారులతో వెబ్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీమలోకెల్ల కడప జిల్లాలోనే ఎరువులకు సమస్య ఉన్నట్లు క్షేత్ర స్థాయి అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సమయంలో పండ్ల తోటలకు రైతులు కాంప్లెక్స్ ఎరువులు విరివిగా వేస్తారని, అవి తగినంతగా అందుబాటులో లేవని జిల్లా సిబ్బంది తెలిపారు. యూరియా, డిఎపి, కాంప్లెక్స్‌ల్లో 20-20-0-20, 14-35-14 ఎరువులు పలు చోట్ల కావాల్సిన మేరకు అందుబాటులో లేవని ఉన్నతాధికారులకు వివరించారు. రైతుకు అవసరమైన ఎరువు అదనుకు దొరకట్లేదన్నారు. రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె)కు ఎరువుల కోసం ఇండెంట్ పెడితే పదిహేను రోజులకు కూడా పంపట్లేదని తెలిపారు. కొరత సమస్య తీర్చడానికి అత్యవసరంగా ఒక రైల్వే రేక్‌ను పంపిస్తున్నామని హెడ్ ఆఫీస్ అధికారులు హామీ ఇచ్చారు. రేక్‌లో సగం ఎరువులను అన్నమయ్య జిల్లాకు పంపాలన్నారు. సత్యసాయి జిల్లాలోనూ కొన్ని ఎరువులు లభ్యం కావట్లేదని సిబ్బంది సమాచారం ఇచ్చారు. కాంప్లెక్స్ అవసరమైన చోట యూరియా, యూరియాకు డిమాండ్ ఉన్న చోట కాంప్లెక్స్‌లను అంటగడుతున్నారని తెలిపారు. హబ్‌లు, ఆర్‌బికెల స్థాయిలో సమీక్షించి స్పష్టమైన అంచనాలను పంపాలని హెడ్‌క్వార్టర్ అధికారులు ఆదేశించారు.

డిఎఓలకు షోకాజ్‌లు!

తమ పరిధిలోని ఆర్‌బికెలను కనీసం నెలకోసారి భౌతికంగా సందర్శించని మండల వ్యవసాయాధికారులు (ఎఒ) ఉన్నారని వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్ హరికిరణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడైంది. ఎఒల పనిని పర్యవేక్షించని జిల్లా వ్యవసాయ అధికారుల (డిఎఒ)కు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని కమిషనర్ హెచ్చరించినట్లు తెలిసింది.

ఫ్లెక్సీలపై నిషేధ ఉత్తర్వులు చట్ట నిబంధనలకు వ్యతిరేకం

- కేంద్రానికి, రాష్ట్రానికి నోటీసులు

ప్రజాశక్తి, అమరావతి

రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలను, బ్యానర్లను నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయని హైకోర్టు చెప్పింది. కేంద్రం 2021లో వెలువరించిన నోటిఫికేషన్‌కు కూడా ఇవి వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొంది. ఫ్లెక్సీలు, బ్యానర్ల తయారీపై ఆధారపడినవారి గోడు పట్టించుకోకుండా ఏకపక్షంగా నిషేధం విధించడం సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకమని స్పష్టం చేసింది. ఓవెన్ పీవీసీ ఫ్లెక్సీ బ్యానర్ల వినియోగంపై జోక్యం చేసుకోరాదని ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు జస్టిస్ ఎం. గంగారావు, జస్టిస్ శ్రీనివాస్‌ల డివిజన్ బెంచ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసి విచారణను వచ్చే నెల 22కి వాయిదా వేసింది. జీవోలు 65, 75ను సవాల్ చేస్తూ వాటిని తయారు చేసే కంపెనీలు హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఏకపక్షంగా బ్యాన్ ఉత్తర్వులు చెల్లవని సీనియర్ అడ్వొకేట్లు చల్లా కోదండరామ్, జి రామారావు వాదించారు. పర్యావరణ పరిరక్షణ కోసమే జీవోలు ఇచ్చామని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ ఎస్ శ్రీరామ్ చెప్పారు.

'ఉక్కు' ప్రజా గర్జనలో పాల్గొనండి

- ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సిపిఎం లేఖ

ప్రజాశక్తి- విశాఖపట్నం

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన ఈ నెల 30న నిర్వహిస్తున్న ఉక్కు ప్రజా గర్జనలో పాల్గొవాలని, దీనిపై వెంటనే ప్రకటన చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు బుధవారం లేఖ రాశారు. లేఖలోని అంశాలు ఇలా ఉన్నాయి... 'విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా కార్మికులు, ప్రజలు గడిచిన రెండేళ్ల నుంచి ఉద్యమం కొనసాగిస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం లేదు. ఎట్లాగైనా అమ్మేందుకు వేగంగా ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే ట్రాన్సాక్షన్, లీగల్ అడ్వయిజరీ కమిటీలతోపాటు ఆస్తుల మదింపు కమిటీలను కూడా నియమించింది. నిత్యం స్టీల్‌ప్లాంట్ యాజమాన్యాన్ని ఢిల్లీకి పిలిపించుకుంటూ ప్లాంట్‌ను అమ్మేందుకు వారికి కావలసిన సమాచారాన్ని తీసుకుంటున్నారు. స్టీల్‌ప్లాంట్ ఇండిపెండెంట్ డైరెక్టర్లను విశాఖకు తరచూ పంపిస్తున్నారు. ఉద్యమంలో చీలికలు తీసుకురావడానికి, ఎప్పటికప్పుడు ఇక్కడ జరిగే పరిణామాలను మోడీ ప్రభుత్వానికి చేరవేయడానికి, ప్లాంట్‌కి సంబంధించిన సమాచారాన్ని ప్లాంట్ యాజమాన్యంతో రహస్యంగా సేకరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపించడానికి జివిఎల్ నర్సింహారావును విశాఖకు మోడీ ప్రభుత్వం పంపించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ప్లాంట్‌కి లాభాలు రానీయకుండా కుట్రతో స్టీల్ ఉత్పత్తిని తగ్గించే చర్యలు బిజెపి చేపట్టింది. ఈ ఏడాది మూడు వేల కోట్ల రూపాయలు లాభాలు రావలసిన ప్లాంటుకు రెండు వేల కోట్ల రూపాయలు నష్టాలు తెచ్చే చర్యలకు తెగబడింది. ప్లాంట్ విస్తరణ కోసం ఉన్న భూములను కొంతమందికి ధారాదత్తం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మీడియాలో వస్తోంది. 32 మంది బలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కును, ఆంధ్రుల హక్కును రక్షించుకునేందుకు ఈ ఉద్యమానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీరు ప్రత్యక్ష బాధ్యత తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి వరకూ కార్మికవర్గం, విశాఖ ప్రజలు సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్నారు. ఇప్పుడు రాజకీయ ఉద్యమంగా దీనిని మార్చి రాష్ట్ర వ్యాప్తంగా ఉధృత స్థాయిలో నడిపేందుకు మీరు తక్షణం చర్యలు చేపట్టాలి. ఈ నెల 30న నిర్వహిస్తున్న ఉక్కు ప్రజా గర్జనలో ముఖ్య అతిథిగా పాల్గొవాలని కమిటీ ఇప్పటికే తమరిని కోరింది. ఈ గర్జనకు టిడిపి, జనసేన, సిపిఎం, సిపిఐ నాయకులు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణలను, కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆహ్వానించింది. ఈ నెల 28న శారదా పీఠవార్షికోత్సవ సభలో పాల్గొనడానికి మీరు విశాఖ వస్తున్నారు. ఉక్కు ప్రజా గర్జనకు మీరు వస్తున్నట్లు నేటికీ ఖరారు చేయలేదు. తమరు ఉక్కు ప్రజా గర్జనలో పాల్గొంటున్నట్లు తక్షణం ప్రకటించాలని హృదయపూర్వకంగా కోరుతున్నాం. ఈ సభకు అన్ని రాజకీయ పార్టీల అధినాయకులూ హాజరవ్వాలని కూడా తమరు విజ్ఞప్తి చేయాలని కోరుతున్నాం.' అని లేఖలో డాక్టర్ గంగారావు పేర్కొన్నారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది : గవర్నర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రమాణంచేయిస్తున్న గవర్నర్ విశ్వభూషన్

ప్రజాస్వామ్య పురోగమనానికి నాంది పలికే శక్తిగల ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పిలుపునిచ్చారు. 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ తుమ్మళపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఓటర్ల దినోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య సమాజంలో ప్రతి పౌరునికి ఉన్న అత్యంత శక్తి వంతమైన అహింసా సాధనం ఓటుహక్కు అని అన్నారు. ఈ ఏడాది 'నథింగ్ లైక్ ఓటింగ్ - ఐఓట్ ఫర్ ష్యూర్' నినాదంతో రాష్ట్రంలోని 26 జిల్లాల ప్రధాన కార్యాలయాలు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఒకే రోజు ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మొబైల్ నెంబర్‌ను నమోదు చేసుకుని ఇ-ఓటరు కార్డు పొందవచ్చన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్‌మీనా రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం మంది ఓటర్ల నుంచి ఆధార్‌ను సేకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన కళాశాల విద్యా శాఖ కమిషనరు పి భాస్కర్, నెల్లూరు, చిత్తూరు, విశాఖ, పశ్చిమగోదావరి కలెక్టర్లు కెవిఎన్ చక్రధర్, ఎం హరినారాయణ, ఎ మల్లికార్జున, ప్రశాంతి, ఆరోగ్యశ్రీ సిఇఒ ఎంఎన్ హరేంద్రరకపసాద్, నెల్లూరు ఎస్‌పి సిహెచ్ విజయరావు, శాసనమండలి డిప్యూటీ సెక్రటరీ కె రాజకుమార్, ఆర్ వనితారాణి, ఎఆర్ఓ, బిఎల్ఓలకు రాష్ట్ర గవర్నర్ ప్రశంసాపత్రాలు అందేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సబ్ కలెక్టర్ అతిదిసింగ్, డిఆర్ఓ కె మోహన్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పి గౌతంరెడ్డి, వర్ల రామయ్య పాల్గొన్నారు.

రాష్ట్రానికి 17 పోలీస్ పతకాలు

- ఇద్దరికి రాష్ట్రపతి పతకాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు కేంద్ర ప్రభుత్వం పతకాలను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి అడినల్ డిజిపి అతుల్ సింగ్‌కు, మంగళగిరిలోని 6 బెటాలియన్ ఎపిఎస్‌పికి చెందిన రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట రావుకు రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకాలకు ఎంపియ్యారు. వీరితో పాటు మరో 15 మంది రాష్ట్ర పోలీసులకు ప్రతిభా పతకాలు లభించాయి. దేశవ్యాప్తంగా మొత్తం 901 మందికి పోలీసు పతకాలు అందజేయన్నారు. ఈ మేరకు బుధవారం కేంద్ర ప్రభుత్వం అవార్డుల జాబితాను విడుదల చేసింది. 140 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ (పిఎంజి), 93 మంది పోలీసులకు రాష్ట్రపతి పోలీసు పతకాలు(పిపిఎం), 668 మందికి పోలీస్ విశిష్ట సేవా (పోలీసు మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను ప్రకటించింది. గ్యాలంట్రీ పతకాలు దక్కించుకున్న 140 మందిలో అత్యధికంగా 48 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఉన్నారు. మహారాష్ట్ర నుంచి 31 మంది, జమ్మూకశ్మీర్ నుంచి 25, ఝార్ఖండ్ నుంచి 9, ఢిల్లీ నుంచి 7, ఛత్తీస్‌గఢ్ నుంచి ఏడుగురు పోలీసులకు గ్యాలంట్రీ పురస్కారాలు దక్కాయి.

ప్రతిభా పతకాలు లభించిన పోలీసులు వీరే

ఆంధ్రప్రదేశ్‌కు రెండు రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకాలతో పాటు, 15 పోలీసు ప్రతిభా పతకాలు లభించాయి. తెలంగాణకు రెండు రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకాలతో పాటు, 11 పోలీసు ప్రతిభా పతకాలు లభించాయి.

రాష్ట్రం నుంచి పోలీసు ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన వారిలో బల్లి రవిచంద్ర (ఎస్పీ, గుంటూరు), ఎర్రం శ్రీనివాస్ రెడ్డి (సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, డోన్), కోరంగి ప్రవీణ్ కుమార్ (డిఎస్పి,విశాఖపట్నం) , గొడ్డపాటి సత్యనారాయణ (ఎఎస్పి, కాకినాడ), జె. శివనారాయణ స్వామి (డిఎస్పి, ఎసిబి కర్నూల్), అంగడి సాధిక్ అలీ (ఇన్‌స్పెక్టర్, మొలక చెరువు), ప్రత్తిపాటి సుకుమార్ (రిజర్వ్ ఎస్ఐ, విజయవాడ), దారా సూరిబాబు (ఎస్ఐ,విశాఖపట్నం), గంగులయ్య పార్థసారథి (ఏఎస్ఐ, తిరుపతి), కడియాల సాంబశివరావు (ఏఎస్ఐ, చేబ్రోలు), ఎర్రం శ్రీనివాసరావు (ఏఎస్ఐ, పల్నాడు), తిరుమలరాజు సూర్యనారాయణ రాజు (ఏఎస్ఐ, భోగాపురం), నీలగిరి వరప్రసాద్ (ఎస్ఐ, స్పెషల్ ఇంటలిజెన్స్ బ్రాంచ్, విజయవాడ), కొలసాని వెంకట రామారావు (డిప్యూటీ అసాల్ట్ కమండర్, గ్రే హౌండ్స్), దబ్బకూటి సూర్యనారాయణ (రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, విజయవాడ) ఉన్నారు.

సబ్‌ప్లాన్ పొడిగింపు ఆర్డినెన్స్ కంటితుడుపు చర్యే

- ప్రత్యేక నిధి చట్టం చేయాలి
- రాష్ట్ర సదస్సులో పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ అమలు కాలపరిమితిని పదేళ్లు పొడిగిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం కంటి తుడుపు చర్యేనని జనసేన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సమగ్ర ప్రణాళిక తయారీ, నిధుల కేటాయింపు- వినియోగంపై దృష్టి సారించి నిర్దిష్ట కార్యాచరణతో పూర్తి స్థాయి ప్రత్యేక నిధి చట్టంగా రూపొందించాలని ఈ సమావేశం తీర్మానించింది.

జనసేన అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టిలకు సంపూర్ణ సాధికారికత కల్పించాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో బుధవారం 'ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్- వైసిపి నిర్లక్ష్యం' అనే అంశంపై పవన్‌కల్యాణ్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఎన్ని గొప్పచట్టాలు సంస్కరణలు తీసుకొచ్చినా ఆచరణలో అమలు చేయాల్సిన వ్యక్తికి హృదయం లేనప్పుడు ఎన్ని చట్టాలు చేసినా వృథాయేనని ఈ సందర్భంగా పవన్ వ్యాఖ్యానించారు. జనసేన అధికారంలోకి వస్తే ఎస్‌సి,ఎస్‌టిలకు సంపూర్ణ సాధికారిత తీసుకురావడంతో పాటు నిలిచపోయిన ప్రతిపథకాన్ని పునరుద్ధరిస్తామన్నారు. ఈ సమావేశంలో పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, నాయకులు డి వరప్రసాద్, పెదపూడి విజయ్‌కుమార్, వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

106 పద్మ పురస్కారాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన పద్మ అవార్డులను ప్రకటించింది. మొత్తం 106 పద్మ పురస్కారాలను ప్రకటించగా వాటిలో 12 తెలుగు రాష్ట్రాలకు దక్కాయి. ఆధ్యాత్మిక రంగంలో తెలంగాణకు రెండు పద్మభూషణ్‌లు దక్కాయి. చిన జీయర్‌స్వామి, కమలేష్ డి పటేల్‌కు ఈ అవార్డులను కేంద్రం ప్రకటించింది. ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణికి ఆంధ్రప్రదేశ్ నుండి పద్మశ్రీ దక్కింది. ఆయనతో పాటు గణేష్ నాగప్ప కృష్ణరాజనగర (సైన్స్ అండ్ టెక్నాలజీ) అబ్బారెడ్డి నాగేశ్వరరావు (సైన్స్ అండ్ ఇంజినీరింగ్), సివి రాజు, కోట సచ్చిదానంద శాస్త్రి (ఆర్ట్), సంకురాత్రి చంద్రశేఖర్ (సామాజిక సేవ) ప్రకాశ్ చంద్రసూద్ (సాహిత్యం)లు ఆంధ్రప్రదేశ్ నుండి పద్మశ్రీలు పొందారు. తెలంగాణ నుండి మోదడుగు విజయ్‌గుప్తా (సైన్స్ అండ్ ఇంజినీరింగ్), హనుమంతరావు పసుపులేటి (వైద్యం), బి. రామకృష్ణారెడ్డి (సాహిత్యం, విద్య) పద్మశ్రీలు పొందారు. దేశ వ్యాప్తంగా తొమ్మిదిమందిని పద్మభూషణ్‌కు, 91 మందిని పద్మశ్రీ పురస్కారాలకు కేంద్రం ఎంపిక చేసింది.

పద్మ విభూషణ్‌లు వీరే

సమాజ్‌వాదీ పార్టీ నేత ములాయంసింగ్‌కు మరణానంతరం పద్మవిభూషణ్ అవార్డును కేంద్రం ప్రకటించింది. ఆయనతో పాటు గుజరాత్‌కు చెందిన బాలకృష్ణజోషి (ఆర్కిటెక్ట్), బెంగాల్‌కు చెందిన దిలీప్ బమహలనోబిస్ (వైద్యం)లకు కూడా మరణానంతర పద్మ విభూషణ్ అవార్డులను కేంద్రం ప్రకటించింది. ప్రముఖ తబలా విద్వాంసుకు జాకీర్ హుస్సేన్, కేంద్ర మాజీ మంత్రి ఎస్ ఎం కృష్ణ (పబ్లిక్ అఫైర్స్) ఎన్ఆర్ఐ విభాగంలో శ్రీనివాస్ వర్ధనజ (సైన్స్ అండ్ ఇంజినీరింగ్)లకు పద్మ విభూషణ్ అవార్డులను కేంద్రం ప్రకటిచింది.

సుధామూర్తి.. వాణి జయరాంకు పద్మభూషణ్

కళారంగంలో తమిళనాడుకు చెందిన వాణి జయరాం,కర్ణాటకకు చెందిన సుధామూర్తికి సామాజిక సేవ రంగంలో పద్మభూషణ్ అవార్డులను కేంద్ర ప్రకటించింది. అదే విధంగా కర్ణాటకకు చెందిన ఎస్ఎల్ భైరప్ప (సాహిత్యం, విద్య), మహారాష్ట్రకు చెందిన కుమార మంగళం బిర్లా (వాణిజ్యం), దీపక్ ధార్ (సైన్స్ అండ్ ఇంజినీరింగ్), సుమన్ కళ్యాణ్‌పూర్ (కళలు), ఢిల్లీకి చెందిన కపిల్ కపూర్ (విద్య)లకు పద్మభూషణ్ అవార్డులు దక్కాయి.

ప్రజా గర్జనతో కేంద్రం హడలిపోవాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖ

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 30న చేపట్టే ఉక్కు ప్రజాగర్జనతో కేంద్ర ప్రభుత్వం హడలెత్తిపోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంనాటికి 713వ రోజుకు చేరాయి. దీక్షలో ఎస్ఎంఎస్- 2 విభాగ కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి పోరాట కమిటీ నాయకులు జె.రామకృష్ణ, వర్షాల శ్రీనివాసరావు, చిత్రాడ సన్యాసిరావు, గుమ్మడి నరేంద్ర, డి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నా కేంద్ర ప్రభుత్వం వెనుకకు తగ్గకపోవడం దారుణమన్నారు. ఈ నెల 30న విశాఖలో నిర్వహించనున్న ఉక్కు ప్రజాగర్జనకు కార్మికులు, నిర్వాసితులు, ప్రజా సంఘాలు, ప్రజలు కుటుంబ సభ్యులతో వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

పోలవరం ఎఫ్ఆర్ఎల్‌పై సంయుక్త సర్వే

- సిడబ్ల్యుసి అంగీకారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రం కొన్నేళ్లుగా అడుగుతున్న పోలవరం ఫుల్ రిజర్వాయర్ లెవెల్ (ఎఫ్ఆర్ఎల్) ముంపు ప్రాంతాల సంయుక్త సర్వేకు కేంద్ర జల సంఘం అంగీకరించింది. ఇంతకుముందు సమావేశాల్లో భద్రాచలంలోని ఏనిమిది అవుట్ ఫాల్ తూముల విషయంలో కూడా తెలంగాణ చూపించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకుని సంయుక్త సర్వే నిర్వహణకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. కేంద్ర జల సంఘం చైర్మన్ కుష్వీందర్ వోరా అధ్యక్షతన బుధవారం ఢిల్లీలో పోలవరం ప్రాజెక్టు ముంపు సమస్యలపై అంతర్రాష్ట్ర సమావేశం కేంద్ర జల సంఘం కార్యాలయంలో జరిగింది. దీనికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇంజినీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డి, పోలవరం చీఫ్ ఇంజినీర్ సుధాకర్, తెలంగాణ నుంచి ఇంజినీర్ ఇన్ చీఫ్ నాగేంద్రరావు, చీఫ్ ఇంజినీర్ కొత్తగూడెం శ్రీనివాస్‌రెడ్డి, సిఎం ఓఎస్‌డి శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ఇంటర్ స్టేట్ గోదావరి డైరెక్టర్ సుబ్రమణ్యప్రసాద్, ఒడిశా రాష్ట్రం నుంచి ఇంజినీర్ ఇన్ చీఫ్ అశుతోష్‌దాస్ పాల్గొన్నారు. అలాగే కేంద్ర జల సంఘం, పోలవరం అథారిటీ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అధికారులు వాటికి సంబంధించిన అన్ని ఆధారాలను కేంద్ర జలసంఘం చైర్మన్‌కు సమర్పించారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం జిల్లాలో బూర్గంపాడు, భద్రాచలం మండలాల్లోని ఆరు గ్రామాల్లో 899 ఎకరాల భూమి ముంపు పరిధిలోకి వస్తుందని సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లలో మార్క్ చేసి చూపించగా ఇందుకు సిడబ్ల్యుసి చైర్మన్ అంగీకారం తెలిపి పోలవరం అథారిటీ ఆధ్వర్యంలో తక్షణమే సంయుక్త సర్వే చేపట్టాలని నిర్ణయించారు. దీనికి ఆంధ్రప్రదేశ్ సహకరించాలని కోరారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) ఆదేశాల మేరకు గతంలో పోలవరం ప్రాజెక్ట్‌లో ఎఫ్ఆర్ఎల్ వద్ద నీరు నిల్వ ఉన్నప్పుడు ముర్రేడు, కిన్నెరసాని వాగుల నీటి ప్రవాహాలపై ఉండే ప్రభావాలను అంచనా వేయాలని ఆదేశించడం జరిగింది. ఆ మేరకు ఈ రెండు వాగులపై జాయింట్ సర్వే జరిపి ముంపు ప్రభావం ఉందని గుర్తించడం జరిగింది. ఆ ప్రభావిత ప్రాంతాలను డిమార్కేట్ తక్షణమే చేయాలనీ ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌కు సూచించారు. అదనంగా మొదటి దశలో మరో ఆరు పెద్దవాగులపై ఇలాంటి ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఈ సర్వేలన్ని పిపిఎ ఆధ్వర్యంలో జరగాలని సిడబ్ల్యుసి ఆదేశించింది. మణుగూరు భార జల ప్లాంట్, భద్రాచలం రామాలయం పరిసర ప్రాంతాల్లో కూడా సర్వే చేసి ముంపు ప్రమాదానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించాలని సిడబ్ల్యుసి సూచించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకం కాదనీ, పోలవరం ప్రాజెక్టు మూలానా ఉత్పన్నమయ్యే సమస్యలను అధ్యయనం చేసి తగిన రక్షణ చర్యలు చేపట్టమని మాత్రమే కోరుతున్నదని ఇంజినీర్ ఇన్ చీఫ్ నాగేంద్రరావు అన్నారు. ఒడిశా రాష్ట్రం ఇంజినీర్ ఇన్ చీఫ్ అశుతోష్ దాస్ మాట్లాడుతూ గత ఏడాది జులైలో వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని తమ రాష్ట్రంలో పోలవరంతో వచ్చే ఇబ్బందులను మరోసారి కొత్తగా అధ్యయనం చేసి తగిన రక్షణ చర్యలు చేపట్టామని కోరారు. ఈ భేటిలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రతినిధులు పాల్గొనకపోవడం గమనార్హం.

సకలజనుల గొంతుక అవుతా

మొదటి పేజీ తరువాయి

పాదయాత్రని నడిపించాలని లోకేష్ కోరారు.

తిరుమల చేరుకొని రాత్రి బస

'యువగళం' పాదయాత్ర కోసం హైదరాబాద్ నుంచి లోకేష్ బుధవారం బయలుదేరారు. ఇంటి నుంచి బయల్దేరే ముందు తన తల్లిదండ్రులు చంద్రబాబు, భువనేశ్వరి, అత్తమామలు బాలకృష్ణ, వసుంధర కాళ్లకు నమస్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన సతీమణి నారా బ్రహ్మణి హారతిచ్చారు. జూబ్లీహిల్స్‌లోని నివాసం నుంచి భారీ బైక్ ర్యాలీ నడుమ ఎన్‌టిఆర్ ఘాట్‌కు లోకేష్ చేరుకున్నారు. తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, ఆ పార్టీ సీనియర్ నేత కంభంపాటి రామ్మోహనరావు తదితరులతో కలిసి ఎన్‌టిఆర్‌కు పుష్పాంజలి ఘటించారు. అనంతరం అక్కడ నుంచి నేరుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని విమానంలో కడప చేరుకున్నారు. కడపలోని పెద్దదర్గా, దేవుని కడప శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత లోకేష్ తిరుపతికి, అక్కడి నుంచి తిరుమల చేరుకొని రాత్రి బస చేశారు.

కేంద్రం దిగి రావాలి

మొదటి పేజీ తరువాయి

చలసాని శ్రీనివాస్, డివైఎఫ్‌వై, ఎఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, ఎఐఎస్‌బి, పిడిఎఫ్‌యు, ఎఐఎస్ఎ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు మద్దతు తెలిపారు. బస్సు యాత్రను జెండా ఊపి చలసాని శ్రీనివాస్, రామకృష్ణ, విద్యార్థి యువజన సంఘాల నాయకులు ప్రారంభించారు. అంతకుముదు నగరంలోని అంబేద్కర్ సర్కిల్‌లోగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతపురంలో ప్రారంభమైన బస్సు యాత్ర తొలిరోజు ఈ జిల్లాతోపాటు నంద్యాల, కర్నూలు జిల్లాల్లో సాగింది. బస్సు యాత్ర ప్రారంభంలోనూ, కర్నూలు కలెక్టరేట్ వద్ద జరిగిన సభలోనూ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర భవిత కోసం ఈ యాత్ర చేపట్టామని తెలిపారు. ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని రాష్ట్ర బిజెపి నాయకులు అనడం రాష్ట్రానికి ద్రోహం చేయడమేనని విమర్శించారు. హోదా సాధించేవరకూ ఆందోళన కొనసాగుతుందన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోగా విశాఖ ఉక్కును అమ్మేస్తుంటే రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన తదితర రాజకీయ పార్టీలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. అనంతపురంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు కోరడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రానికి బిజెపి ఏమి చేసిందో చెప్పిన తర్వాతే ఓట్లు అడగాలని పేర్కొన్నారు. రాష్ట్రానికి పూర్తి స్థాయిలో బిజెపి అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని మోసం చేసిన బిజెపిని నిలదీయలేదని రాష్ట్ర ఎంపిలు తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర నాయకులు ఓబుళు మాట్లాడుతూ రాష్ట్రానికి బిజెపి అన్ని విధాలా దగా చేసిందన్నారు. జాతీయ సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు ఎనిమిది సంవత్సరాలు కావస్తోన్నా ముందుకు సాగలేదని, కనీసం ప్రహరీ కూడా కట్టని దౌర్భాగ్య స్థితిలో ఉందన్నారు. మాట తప్పను.. మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి విభజన హామీలపై ఇప్పుడు నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేసే వరకూ పట్టువిడవకుండా ఉద్యమాన్ని యువజన, విద్యార్థి సంఘాలు కొనసాగిస్తాయని తెలిపారు. విభజన హామీలు అమలు జరుపుతామని 2014 ఎన్నికలకు ముందు కేంద్రంలోని బిజెపి ప్రకటించి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తామని, ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చిన బిజెపి... వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని గుర్తు చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు బాగుండాలని, నిరుద్యోగులకు ఉపాధి ఉండాలని చేపట్టిన ఈ యాత్రను పోలీసుల ద్వారా అనేక నిర్బంధాలను ప్రయోగించి అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. ఈ నెల 20నే హిందూపురం నుంచి ప్రారంభం కావాల్సి ఉండగా నిబంధనల పేరుతో అడ్డుకోవడంతో కోర్టు మెట్లెక్కి అనుమతి తీసుకుని బుధవారం నుంచి ప్రారంభించినట్టు తెలిపారు. సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ ఈ యాత్రకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ యాత్ర పది రోజులపాటు జరగనుంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియనుంది.

సిఎం జగన్‌ను కలిసిన 'సిరివెన్నెల' కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సినీ పాటల రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. సిరివెన్నెల అనారోగ్య సమయంలో చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరించడంతో పాటు ఆయన కుటుంబానికి విశాఖలో ఇంటి స్థలం మంజూరు చేయడం పట్ల జగన్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో సిరివెన్నెలకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా జగన్‌తో పంచుకున్నారు. సిఎంను కలిసిన వారిలో సిరివెన్నెల భార్య పద్మావతి, కుమారులు యోగేశ్వరశర్మ, రాజా, కుమార్తె శ్రీలలితాదేవి, సిరివెన్నెల సోదరుడు సిఎస్ శాస్త్రి ఉన్నారు.

జగనన్న తోడు దరఖాస్తుదారులకు

కాలపరిమితిని పెంచాలి

ఎపి రజక వృత్తిదారుల సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న తోడు పథకం కోసం దరఖాస్తులు చేసుకునేందుకు రెండు రోజులు మాత్రమే కాలపరిమితిని పెట్టడం సరైందికాదని కనీసంగా ఈ గడువును 20 రోజులకు పెంచాలని ఎపి రజకవృత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుదవారం ఎపి రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం భాస్కరయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. జగనన్న పథకం కోసం రజక, నాయీబ్రాహ్మణ, టైలర్స్ లాంటి వృత్తిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 24న ప్రకటించారని తెలిపారు.

దరఖాస్తులను ఈ నెల 26వ తేదీలోపు సచివాలయంలో అందజేస్తే 30న లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తామనే ప్రభుత్వం ప్రకటన మోసపూరితమైందని పేర్కొన్నారు. ఎక్కువ మంది అర్హులను అనర్హులను చేసే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం కేవలం రెండురోజులు గడువు పెట్టిందని విమర్శించారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రెండు రోజుల్లో కులధృవీకరణ, ఆదాయం, లేబర్‌సర్టిఫికేట్‌లు తెచ్చుకోవడం సాధ్యమా అని ప్రశ్నించారు. దరఖాస్తులు చేసుకునేందుకు కనీసంగా 20 రోజులు గడువు వుండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో వున్న లబ్ధిదారుల వద్ద వున్న సర్టిఫికెట్‌లను ఇపుడు పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

కోర్టుకు వ్యక్తిగతంగా హాజరవ్వండి

సిఎస్‌కు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి అమరావతి

కోర్టు ధిక్కార కేసులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్‌లు ఫిబ్రవరి 22న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని హైకోర్టు ఆదేశించింది. సత్యసాయి జిల్లా కదిరికి చెందిన కాంట్రాక్టర్ లెక్చరర్ దాసరి ఉమాదేవి సహా 115 మంది హైకోర్టును ఆశ్రయించారు. పర్మినెంట్ లెక్చరర్లకు ఇచ్చే ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలన్న ఉత్తర్వులను ప్రభుత్వం అమలు చేయలేదు. దీంతో వాళ్లు దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌ను బుధవారం జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు విచారించారు. కోర్టు ధిక్కార పిటిషన్‌ను ఎందుకు విచారణ చేపట్టరాదోనని ఇచ్చిన నోటీసులపై వాదనల నేపథ్యంలో అధికారుల తరపున వాదించేందుకు న్యాయవాదులు ఎవరూ హాజరుకాలేదు. దీంతో ఆగ్రహించిన న్యాయమూర్తి పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసి తదుపరి విచారణను ఫిబ్రవరి 22కి వాయిదా వేశారు.

బ్యాంకుల్లో సులభతర విధానాలతో సేవలు

- ప్రభుత్వ పథకాల అమలుకు తోడ్పాటు
- కిసాన్ క్రెడిట్ కార్డులపై దృష్టిసారించాలి
- నగదు రహిత లావాదేవీలపై అవగాహన

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సులభతర విధానాలను అనుసరిస్తూ ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలందించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ బ్యాంకర్లకు సూచించారు. జిల్లా సంప్రదింపుల మండలి (డిసిసి), జిల్లాస్థాయి సమీక్షా మండలి (డిఎల్ఆర్‌సి) సమావేశాన్ని నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలుకు బ్యాంకులు తోడ్పాటు అందించాలన్నారు. వెనుకంజలో ఉన్న బ్యాంకులు లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకానికి మత్స్య శాఖ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి మత్స్యకారుడు సద్వినియోగం చేసుకునేలా బ్యాంకర్లు సహకరించాలని కోరారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, టిడ్కో గృహ నిర్మాణ రుణాలనూ లబ్ధిదారులకు సకాలంలో మంజూరు చేయాలన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల జారీలో లక్ష్యాలను అధిగమించకపోవడంపై కారణాలను తెలుసుకున్నారు. రైతులకు ఎంతో మేలు చేకూర్చే ఈ కార్డులను జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రూ.కోటి నుంచి రూ.10 కోట్ల లోపు గల చిన్నతరహా పరిశ్రమలకు, రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల పెట్టుబడి గల మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు రుణాలను మంజూరు చేయాలన్నారు. రబీ, ఖరీఫ్ పంట రుణాలనూ సకాలంలో మంజూరు చేయాలని చెప్పారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగులకు రూ.లక్ష నుంచి రూ.50 లక్షల వరకు రుణాన్ని కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ పథకం లక్ష్యాలను నెరవేర్చడానికి బ్యాంకులు సహకరించాలన్నారు. అభివృద్ధి పథంలో జిల్లా ముందుకు వెళ్లేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమన్నారు. నగదు రహిత లావాదేవీలు జిల్లాలో శతశాతం అమలయ్యేలా ఫైనాన్షియల్ లిటరసీ ప్రోగ్రాంను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. సమావేశంలో డిసిసిబి సిఇఒ డి.వరప్రసాద్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ జి.వి.బి.డి హరిప్రసాద్, ఆర్‌బిఐ ఎల్‌డిఒ అనిల్ కుమార్, యుబిఐ డిప్యూటీ రీజనల్ అధికారి దుర్గాప్రసాద్, నాబార్డు డిడిఎం వరప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ డి.వి విద్యాసాగర్, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఆర్.ప్రసాదరావు, పలు బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ అవినీతి కోటలు బద్ధలు

యనమల రామకృష్ణుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే పాదయాత్ర ప్రభంజనంతో జగన్ అవినీతి కోటలు బద్దలవడం ఖాయమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తెలిపారు. యాత్రకు సవాలక్ష ఆంక్షలు విధించడం జగన్ అభద్రతా భావానికి నిదర్శమని బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పాదయాత్రకు పొంతన లేని సమాచారం కోరుతూ డిజిపితో లేఖ రాయించడమేంటని ప్రశ్నించారు. గతంలో జగన్ పాదయాత్ర చేసినప్పుడు తాము ఇలానే అడ్డుకున్నామా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగ శాతం 13 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. 'యువగళం' పాదయాత్ర ప్రభంజనం సృష్టించనుందని తెలిపారు. కాగా లోకేష్ పాదయాత్రకు మూడు రోజులు అనుమతిస్తూ పెట్టిన కండిషన్లు హాస్యాస్పదంగా ఉన్నాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. యాత్ర సక్రమంగా సజావుగా, జరిగేలా చూడాలన్న ఆలోచన పోలీస్ శాఖకు ఏ కోశానా లేనట్టుందని టిడిపి కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో అన్నారు.

పాఠశాలలు దెబ్బతినకుండా వర్క్ అడ్జస్ట్‌మెంట్

అప్టా డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రాథమిక పాఠశాలలు దెబ్బతినకుండా వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏజిఎస్ గణపతిరావు, కె ప్రకాష్ రావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ వల్ల ప్రాథమిక పాఠశాలలో సిబ్బంది కొరత ఏర్పడుతోందని తెలిపారు. మెర్జింగ్ సందర్భంలో ఉన్నత పాఠశాలలకు తరలించిన సెకండరీ గ్రేడ్ టీచర్లను వెంటనే మండల స్థాయి ప్రాథమిక పాఠశాలలో సర్దుబాటు చేయాలని కోరారు. 1998 డిఎస్సి అభ్యర్థులకు వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అవసరమయిన చోట ప్రత్యేక డిఎస్సి ద్వారా సెకండరీ గ్రేడ్ టీచర్ల నియామకం చేపట్టాలని సూచించారు.

సర్వీస్ వెయిటేజ్ ఇవ్వాలి

స్టాఫ్ నర్సుల యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ గౌరవవేతనం, కోవిడ్‌లలో పనిచేసిన స్టాఫ్ నర్సులకు సర్వీస్ వెయిటేజ్‌ను ఇవ్వాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సుల యూనియన్ డిమాండ్ చేసింది. కాంట్రాక్టు స్టాఫ్‌నర్సుల నియమకాల్లో సర్వీస్ వెయిటేజ్ ఇస్తామని ఇవ్వకపోవడం సరైందికాదని పేర్కొంది. ఈ మేరకు ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సస్ యూనియన్ రాష్ట్ర గౌరవఅధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్షకార్యదర్శులు జి దయామణి, జి భవాని, కోశాధికారి డి వేణుగోపాలచారిలు రాష్ట్ర ఫ్యామిలి వెల్ఫేర్ కమిషనర్ జె నివాస్, డైరక్టర్ రామిరెడ్డిలకు వినతి పత్రాలను పంపారు. చాలా కాలంగా తక్కువ వేతనాలతో 15 ఏళ్ల పాటు పనిచేస్తున్న స్టాఫ్ నర్సులకు ఈ వెయిటేజ్ ఇవ్వాలని కోరారు.

ఐసిసి టి20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా

సూర్యకుమార్ యాదవ్

దుబాయ్: మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ ఐసిసి టి20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్-2022గా ఎంపికయ్యాడు. 30ఏళ్ల వయసులో జట్టులోకి వచ్చినా.. టి20ల్లో పరుగుల వరద పారిస్తున్న సూర్యకుమార్ గత ఏడాది 31టి 20ల్లో 45.56 సగటుతో 1164 పరుగులు చేసి ఈ ఫార్మాట్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ ఫార్మాట్లో మూడు శతకాలు చేస్తే.. అందులో రెండూ గత ఏడాది చేసినవే. మరో తొమ్మిది అర్ధ సెంచరీలు కూడా చేశాడు. ఏకంగా 68 సిక్సర్లు బాది అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఇక నెదర్లాండ్స్‌పై 25 బంతుల్లోనే అర్ధ సెంచరీ కొట్టాడు. టి20 బ్యాటర్స్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న సూర్యకుమార్.. దక్షిణాఫ్రికా ఆటగాడు డివిలియర్స్ తర్వాత 360 డిగ్రీస్ పేరును సార్థకం చేసుకున్నాడు. వినూత్నమైన షాట్లతో క్రికెట్ అభిమానులను అలరిస్తున్న సూర్యకుమార్ యాదవ్‌కు అవార్డు దక్కడం పట్ల బిసిసిఐ హర్షం వ్యక్తం చేసింది.

సైనా, లక్ష్యసేన్ ముందుకు..

శ్రీకాంత్, ప్రణయ్ ఓటమి.. ఇండోనేషియా ఓపెన్ సూపర్-750

జకార్తా: ఇండోనేషియా ఓపెన్ సూపర్-750 మహిళల సింగిల్స్‌లో సైనా నెహ్వాల్ శుభారంభం చేయగా.. పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్ రాయ్ ఓటమిపాలయ్యాడు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సైనా 21-15, 17-21, 21-15తో తైవాన్‌కు చెందిన యు-పొపై పోరాడి నెగ్గి ప్రి క్వార్టర్స్‌కు చేరింది. ఇక పురుషుల సింగిల్స్‌లో యువ షట్లర్ లక్ష్యసేన్ 21-12, 21-11తో 7వ ర్యాంకర్ కొడాయ్ నరోకాపై వరుససెట్లలో గెలిచాడు. ప్రి క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 28వ ర్యాంకర్ టి-యంగ్(నైజీరియా)తో తలపడనున్నాడు. మరో పోటీలో హెచ్ఎస్ ప్రణయ్ రాయ్ 19-21, 10-21తో వరుససెట్లలో ఓటమిపాలయ్యాడు. మరో సింగిల్స్‌లో మాల్విక బన్సోద్ 15-21, 13-21తో రచనోక్ ఇంటనాన్(థాయ్‌లాండ్)చేతిలో, ప్రియాన్షు రాజవత్ 21-18, 18-21, 18-21తో డ్వి-వర్దయో(ఇండోనేషియా) చేతిలో ఓడారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనిషా-ఇషాన్ జోడీ 16-21, 15-21తో డెల్ఫినే-డెల్ను(ఫ్రాన్స్) చేతిలో, ఆకర్షి, సిక్కికపూర్ జోడీ పరాజయం పాలయ్యారు.

క్రికెట్‌లోకి అదానీ గ్రూప్స్

- రూ.1,289కోట్ల అత్యధిక బిడ్‌తో అహ్మదాబాద్ జట్టు కొనుగోలు
- మహిళల ఐపిఎల్ ఐదు ఫ్రాంచైజీల ద్వారా బిసిసిఐకి రూ.4670కోట్ల రాబడి

ముంబయి: 'మహిళల ప్రీమియర్ లీగ్'(డబ్ల్యుపిఎల్) ద్వారా బిసిసిఐకి కాసుల వర్షం కురిసింది. ఈ లీగ్‌లో ఐదు జట్ల కోసం బుధవారం నిర్వహించిన వేలంలో బిసిసిఐకి సుమారు రూ.4,670కోట్లు రానుంది. ఈ విషయాన్ని బిసిసిఐ కార్యదర్శి జై షా ప్రకటించారు. అంటే 2008లో ప్రారంభమైన పురుషుల ఐపిఎల్ కంటే ఇది అధికం. పురుషుల ఐపిఎల్ బిడ్డింగ్ ద్వారా పొందిన దాని కంటే ఈ మొత్తం ఎక్కువ అని జై షా పేర్కొన్నారు. రూ.1,289కోట్ల అత్యధిక బిడ్‌తో ఆదానీ గ్రూప్ అహ్మదాబాద్ జట్టును కైవసం చేసుకుంది. ఆ తర్వాత రిలయన్స్ గ్రూప్స్ ముంబయిని, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును బిడ్‌లో దక్కించుకున్నట్లు ఆర్సీబీ ఛైర్మన్ ప్రత్మేశ్ మిశ్రా ఓ ప్రకటనలో తెలిపారు.

ఫ్రాంచైజీల వివరాలు..

1.	అహ్మదాబాద్	: అదానీ స్పోర్ట్స్‌లైన్స్	రూ.1,289కోట్లు
2.	ముంబయి	: ఇండియావిన్ స్పోర్ట్స్ ప్రై.లి.	రూ.913కోట్లు
3.	బెంగళూరు	: రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్	రూ.901కోట్లు
4.	ఢిల్లీ	: జెఎస్‌డబ్ల్యు జిఎంఆర్	రూ.810కోట్లు
5.	లక్నో	: కాప్రీ గ్లోబల్ హోల్డింగ్స్	రూ.757కోట్లు

జర్మనీ సంచలనం

చివరి రెండు నిమిషాల్లో రెండు గోల్స్ చేసి ఇంగ్లండ్‌పై గెలుపు

- కొరియాపై నెదర్లాండ్స్ గెలుపు • హాకీ ప్రపంచకప్

భువనేశ్వర్: ఎఫ్ఐహెచ్ హాకీ ప్రపంచకప్ సెమీఫైనల్లోకి నెదర్లాండ్స్, జర్మనీ జట్లు ప్రవేశించాయి. బుధవారం జరిగిన తొలి క్వార్టర్‌ఫైనల్లో జర్మనీ జట్టు పెనాల్టీలలో 4-3గోల్స్ తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించగా.. చివరి క్వార్టర్‌ఫైనల్లో నెదర్లాండ్స్ జట్టు 5-1గోల్స్ తేడాతో దక్షిణ కొరియాపై విజయం సాధించింది. జర్మనీ జట్టు మ్యాచ్ ముగియడానికి 2నిమిషాల ముందు వరకు 0-2గోల్స్‌తో వెనుకబడ్డా.. ఆ తర్వాత 58, 59వ ని.లో ఒక్కో గోల్స్ కొట్టడంతో ఇంగ్లండ్ జట్టు షాక్‌కు గురైంది. దీంతో నిర్ణీత సమయం పూర్తయ్యే సరికి ఇరుజట్లు 2-2గోల్స్‌తో సమంగా నిలిచాయి. ఇంగ్లండ్ జట్టు తరపున వల్లెస్(12వ ని.), అన్‌సెల్(33వ ని.) ఒక్కో గోల్ కొట్టగా.. జర్మనీ తరపున ఎం.గ్రాంబష్(58వ ని.), టి.గ్రాంబష్(59వ ని.) ఒక్కో గోల్ కొట్టారు. పెనాల్టీల్లో జర్మనీ వరుసగా నాలుగు గోల్స్ కొడితే.. ఇంగ్లండ్ తరపున ఇద్దరు గోల్స్ చేయడంలో విఫలమయ్యారు. దీంతో జర్మనీ ఆటగాళ్లు సంబరాల్లో మునిగారు.

27న జరిగే సెమీఫైనల్స్...
ఆస్ట్రేలియా × జర్మనీ
బెల్జియం × నెదర్లాండ్స్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కన్నావారితోట బ్రాంచి, 96-1-95, మెయిన్‌రోడ్డు, నగరంపాలెం, కన్నావారితోట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. ☎ +91 863 2216530

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ తెలియపరచిన వారు తమ ఆభరణములు/ బంగారం హామీపై తాకట్టు పెట్టి మా బ్యాంకు నుండి ఋణములు పొందినారు మరియు ఎన్ని నోటీసులు ఇచ్చినప్పటికీ నిర్ణీత గడువులోగా విడిపించుకొనుటలో విఫలమైనారు. ఒకవేళ మీరు **ది.10.02.2023, మధ్యాహ్నం 2-00 గంటలలోగా** తాకట్టు పెట్టిన ఆభరణాలను విడిపించుకొనుటలో విఫలమైతే, మీ యొక్క ఆభరణములను **ది.10.02.2023, సాయంత్రం 3-00 గంటలకు** బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు రూ.10,000/- **మ॥ 2-00 గంటలలోపు** చెల్లించవలెను.

వ.నెం.	ఋణగ్రహీత పేరు & చిరునామా	అకౌంట్ నెం.	గరిష్ట బరువు గ్రాములలో
1	చుండూరు పద్మావతి, తండ్రి: సుబ్బారావు, డి.నెం.26-20-92, శివరాం నగర్, 1వ లైను, చుట్టుగుంట, గుంటూరు-522004.	024230100194324	16.500
		024216530000213	56.400
		024216530000396	51.400

ముఖ్య నియమ నిబంధనలు : 1) రిజిస్టర్డ్ నోటీసులకు పార్టీలు స్పందించలేదు లేదా బట్వాడా కాకుండా తిరిగి వచ్చాయి. **2)** ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. **3)** ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం **2.00 గం॥ల** వరకు మాత్రమే స్వీకరించబడును. **4)** విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సాయంత్రం **4.00 లోగా** ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. **5)** నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరి చూసుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు. **6)** ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగనే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంక్‌కు కలదు. **7)** పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. **8)** ఆభరణాలు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే" షరతుల ప్రకారము మరియు బిడ్డర్ యొక్క పూర్తి రిస్క్ మరియు బాధ్యతతో వేలం వేయబడును. ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు పైన పేర్కొన్న మా బ్రాంచి చిరునామా నందు సంప్రదించగలరు.

తేది: 25.01.2023, ప్రదేశం: గుంటూరు — సం/- బ్రాంచి మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచి (e-AB) తాడిగడప, కృష్ణా జిల్లా.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

ఋణగ్రహీత (లు) /కో అప్లికెంట్ (లు) /తనఖాదారు (లు) : 1) శ్రీమతి తాళ్ళపనేని హిమలత, భర్త : జయంత్ బోడేపూడి, ఫ్లాట్ నెం. బి2, నిర్మల అపార్ట్‌మెంట్స్, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, 1వ క్రాస్ రోడ్డు, కరెన్సీ నగర్, రామవరప్పాడు, విజయవాడ, కృష్ణా జిల్లా. **శ్రీమతి తాళ్ళపనేని హిమలత,** భర్త: జయంత్ బోడేపూడి, ఫ్లాట్ నెం. 501, 4వ అంతస్తు, డి.నెం. 3-104 దగ్గర, గణేశ రెసిడెన్సీ, పోరంకి, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపాలిటీ, కృష్ణా జిల్లా - 521137. **2) శ్రీ జయంత్ బోడేపూడి,** తండ్రి : బి. వెంకటరావు, ఫ్లాట్ నెం. బి2, నిర్మల అపార్ట్‌మెంట్స్, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, 1వ క్రాస్ రోడ్డు, కరెన్సీ నగర్, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, **శ్రీ జయంత్ బోడేపూడి,** తండ్రి : బి. వెంకటరావు, ఫ్లాట్ నెం. 501, 4వ అంతస్తు, డి.నెం. 3-104 దగ్గర, గణేశ రెసిడెన్సీ, పోరంకి, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపాలిటీ, కృష్ణా జిల్లా - 521137.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) (ఇకనుండి SARFAESI చట్టం 8 (6) - హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచి యొక్క బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

SARFAESI చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 16-08-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు. మరియు ది. 25-08-2022వ తేదిన రెండు దినపత్రికలు అనగా ప్రజాశక్తి & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నందు ప్రచురించబడినవి.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 25-11-2022న** అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. దిగువ ఆస్తి అమ్మకంనకు నిర్ణయించిన రిజర్వు ధర **రూ. 43,20,000/- (అక్షరాల నలభై మూడు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే).** సదరు చెప్పిన ఆస్తిని కొనుగోలు చేయుటకు బిడ్డరు ఎవ్వరూ ముందుకురాని పక్షంలో, మా బ్యాంక్ వారి రికవరీ విధాన మార్గదర్శకముల ప్రకారం, ఇ-వేలం యొక్క ప్రతిసారి రిజర్వు ధర తగ్గించబడునని దయచేసి గమనించగలరు.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

(ఎ) ఇదేతరహా సెక్యూర్డ్ ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా కూడా ఆస్తి విక్రయించవచ్చును.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 16-08-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (**SARFAESI** చట్టం, 2002, 13(8) పరిధిలో విడిపించుకునే హక్కు లభిస్తుంది). అట్లుచేయనిచో, పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

షెడ్యూల్ ఆస్తి

శ్రీమతి తాళ్ళపనేని హిమలత గారి పేరిట కృష్ణా జిల్లా, విజయవాడ, పెనమలూరు మండలం, పోరంకి గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 409, దగ్గరి డి.నెం. 3-104 వద్ద అవిభక్త వాటా 49 చ॥గ॥ల విస్తీర్ణంతో కలిపి మొత్తం భూమి నందు నిర్మించిన గణేశ రెసిడెన్సీ నందు ప్లింత్ ఏరియా 908 చ॥అ॥, కామన్ ఏరియా 227 చ॥అ॥ మరియు పార్కింగ్ ఏరియా 140 చ॥అ॥ల విస్తీర్ణంతో 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 501. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 06-01-2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తాడిగడప — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-22-23-WC-32, తేదీ. 18.01.2023

పని పేరు: ఎలక్ట్రిక్ లోకోషెడ్, విశాఖపట్నం వద్ద 200 నుంచి 225 వరకు లోకోలు కొరకు ఎలక్ట్రిక్ లోకోషెడ్‌ను పెంపొందించుట

టెండరు విలువ: ₹41,20,822/-, బిడ్ సెక్యూరిటీ: ₹82,400/-, పని పూర్తి చేయు కాలం: 120 రోజులు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 16.02.2023న 1330 గంటలకు,

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 16.02.2023న 1600 గంటలకు,

పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

జారీ చేయబడిన ఏదైన సవరణ కొరకు వెబ్‌సైట్ గమనించవలసినదిగా టెండరుదారులకు సూచించటమైనది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్), వాల్తేరు

PR-933/N/22-23

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

ORIX

(గతంలో OAIS ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పిలువబడింది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ఒక అనుబంధ సంస్థ)
నమోదిత కార్యాలయం: ప్లాట్ నం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అందేరి కుర్ల రోడ్, అందేరి (ఈ), ముంబాయి-400 059
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ నుండి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సెక్యూర్డ్ లోన్‌లు పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు వారికి సంబంధించిన ఆస్తులను సెక్యూర్డ్‌గా తాకట్టుపెట్టి రుణాలు పొందినారు. సంబంధిత లోను ఒప్పందం ప్రకారం నియమాలు మరియు షరతుల అనుసారం విఫలం చెందినారు మరియు ఇవి సక్రమంగా లేవు, వారి రుణాలను అర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఎగా వర్గీకరించడమైనది. ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారి బకాయిలు మొత్తం, జారీ చేసిన సంబంధిత నోటీసులలో పేర్కొనడమైనది దిగువ పట్టికలో చాలా వివరించబడింది మరియు సదరు మొత్తానికి తదుపరి వడ్డీ వర్తించును మరియు సంబంధిత తేదీల నుండి ఒప్పందం రేటు ప్రకారం చార్జ్ చేయబడును.

క్ర.సం	లోను ఖాతా నం.	లోను రకం	రుణగ్రహీతల పేరు	13(2) నోటీసు తేది ప్రకారం బకాయిలు	నోటీసు తేది	సెక్యూర్డ్ ఆస్థి వివరాలు
1	LN0000000012900	ఎస్ఎంఇ సెక్యూర్డ్ లోను	1. వెంకటకృష్ణ కరక్కాయల 2. శ్రీ మూర్తి ఇంజనీరింగ్ వర్క్స్ 3. గీతా వాణి కరక్కాయల 4. వెంకటకృష్ణ కరక్కాయల.	INR 96,48,131.34/-	20.01.2023	**1వ ప్రతి:** కృష్ణాజిల్లా, విజయవాడ, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, పటమట సబ్ రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, లబ్బీపేట, డో.నం.39-15-7సి, కొత్త మూల్యాంకనం నం.1073104982, కొత్త మున్సిపల్ వార్డు నం.18, వార్డు నం.24, పాత మున్సిపల్ వార్డు నం.28/1, ఎన్‌టిఎస్ నం.446, బ్లాక్ నం.18, రెవెన్యూ వార్డు నం.10 వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ రెసిడెన్షియల్ సైట్ పరిధిలో 105-3.3/4 చ.గజాలు. లేదా 88.113 చ.మీటర్లు. తో కలిసి గ్రౌండ్, 1వ ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనం మరియు 2వ అంతస్తు ఎసిసి రేకుల షెడ్ తో అన్నీ సౌలభ్య హక్కులు మరియు దానిపై ఫిక్చర్లు ఉన్న హద్దులు: **ఉత్తరం: దేవరాజుగట్ట నాగయ్య యొక్క ఆస్తి-33.0 అడుగులు., దక్షిణం: ధనిశిర నాగభూషణం యొక్క ఆస్తి సరిహద్దు గోడ-33.0 అడుగులు., తూర్పు: తోరణం మహాలక్ష్మి ద్వారా ఇతరులకు అమ్మబడిన ఆస్తి సరిహద్దు ఉమ్మడి గోడ-30.0 అడుగులు., పడమర: 2వ ప్రతిలో ఉమ్మడి పాసేజ్ వే కొంత మేరకు మరియు జీతున్నిసా బేగం యొక్క ఆస్తి సరిహద్దు గోడ ఇంకొంత మేరకు-27.6 అడుగులు.** **2వ ప్రతి:** 1/2 పేర్కొనబడని ఉమ్మడి పాసేజ్‌వే పరిధిలో 9.6 చ.గజాలు. లేదా 8.02 చ.మీటర్లు. డో.నం.39-15-7సిలో బయట విస్తీర్ణం 19.0 చ.గజాలు. లేదా 15.89 చ.మీటర్లు. ఉన్న హద్దులు: **ఉత్తరం: జీతున్నిసా బేగం యొక్క ఆస్తి సరిహద్దు గోడ-54.0 అడుగులు., దక్షిణం: ధనిశిర నాగభూషణం మరియు ఇతరుల యొక్క ఆస్తి-56.6 అడుగులు., తూర్పు: 1వ ప్రతి లో ఆస్తి-3.0 అడుగులు., పడమర: మున్సిపల్ రోడ్డు-3.0 అడుగులు.** రెసిడెన్షియల్ సైట్ 1వ మరియు 2వ ప్రతి మొత్తం విస్తీర్ణం 114-9.3/4 చ.గజాలు. లేదా 95.603 చ.మీటర్లు. తో కలిసి గ్రౌండ్, 1వ ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనం మరియు 2వ అంతస్తు ఎసిసి రేకుల షెడ్‌తో అన్నీ సౌలభ్య హక్కులు మరియు ఫిక్చర్లు.
2	LN0000000015281	ఎస్ఎంఇ సెక్యూర్డ్ లోను	1. అన్నాబత్తుల గణేష్ 2. అన్నాబత్తుల సునీత 3. మెసెర్స్ ప్రియ ఫాన్సీ	INR 41,12,728.77/-	20.01.2023	**అంశం 1:** కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ ఉపజిల్లాలో పాయకాపురం, రాధా నగర్ కాలనీ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ప్లాట్ నం.2214, కొలిచే 72 చ.గజాలు. లేదా 60.19 చ.మీటర్లు. తో పాటు నిర్మాణం ఏరియా అందులో డో.నం.77-86-11 వద్ద, బ్లాక్ నం.86, ఆర్.ఎస్.నంబర్లు. 6పి, 8పి, 9, 10పి, 11పి1, 12పి1, 45పి, 46పి, 80పి, 81పి భాగం, మరియు హద్దులు: **ఉత్తరం: 2215, దక్షిణం: 2213, తూర్పు: 2205, పడమర: రోడ్డు.** **అంశం 2:** కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ ఉపజిల్లాలో పాయకాపురం, రాధా నగర్ కాలనీ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ప్లాట్ నం.2215 కొలిచే 72 చ.గజాలు. లేదా 60.19 చ.మీటర్లు. తో పాటు నిర్మాణం ఏరియా అందులో డో.నం.77-86-11, బ్లాక్ నం.86, ఆర్.ఎస్.నం.6పి, 8పి, 9, 10పి, 11పి1, 12పి1, 45పి, 46పి, 80పి, 81పి భాగం మరియు హద్దులు: **ఉత్తరం: 2216, దక్షిణం: 2214, తూర్పు: 2204, పడమర: రోడ్డు.**
3	LN0000000013942	ఎస్ఎమ్ఇ సెక్యూర్డ్ లోన్	1. జోసెఫ్‌బాబు గంద్రాల 2. వి. కవిదీపిక, 3. సరోజిని గంద్రాల 4. మెసెర్స్ జోసెఫ్ కోటెడ్ స్టాండ్స్ 5. మంజుశ్రీ గంద్రాల 6. జయశ్రీ గంద్రాల 7. రాజాశ్రీ గంద్రాల 8. వేసపోగు మునుశ్రీ.	INR 27,85,429.75/-	20.01.2023	కృష్ణాజిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కింద, విజయవాడ, పటమట, డొంకరోడ్డు వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ మూల్యాంకనం నం.1073132102, పాత మూల్యాంకనం నం.261899, రెవెన్యూ వార్డు నం.11, శుభదర్శి టవర్స్, 5వ అంతస్తు (పెంట్ హౌస్), బ్లాక్ నం.11, మున్సిపల్ వార్డు నం.32సి, ఎస్.నం.190/8, డో.నం.70-2-19 కొలిచే 785 చ.అడుగులు (765 చ.అడుగుల ప్లింత్+కామన్ ఏరియా+20 చ.అడుగులు పార్కింగ్) మరియు హద్దులు: **ఉత్తరం: పాలడుగు వీరభద్రరావు యొక్క ఆస్తి-89'0", దక్షిణం: కిలారు భాస్కరరావు యొక్క ఆస్తి-96'6", తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు (డొంక రోడ్డు)-89'0", పడమర: కోనేరు నాగభూషణం యొక్క ఆస్తి-87'0.**

ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా పై పట్టికలో వివరించిన వివరాల ప్రకారం సంబంధిత తేదిలు మరియు ఇతర ఖర్చులతో ఒప్పందం వడ్డీరేటుతో ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు చెల్లించవలసిందిగా ఇక్కడ మిమ్మల్ని పిలువడమైనది, మీరు విఫలమైన కారణంగా, ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారు బకాయిలు రాబట్టుకొనుటకు పైన పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులకు వ్యతిరకంగా దిగువ సంతకందారుడు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 నిర్భంధంగా నిబంధనలు అమలుపర్చారు. తదుపరిగా సదరు సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం/లీజు లేదా ఏవిధంగానైనా బదిలీ చేయుటకు సదరు చట్టం యు/ఎస్ 13(13) ప్రకారం నిషేదించడమైనది.

తేది: 20.01.2023, — సం/- అధీకృత అధికారి
స్థలం: విజయవాడ. — ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

సంపాదకీయం

పారదర్శకతకు పాతర

గుజరాత్ అల్లర్లపై బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి) రూపొందించిన డాక్యుమెంటరీని కేంద్ర ప్రభుత్వం సోషల్ మీడియాలో నిషేధించడం పారదర్శకతకు పాతర వేయడమే. ఈ మేరకు యు ట్యూబ్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా సంస్థలకు సమాచార సాంకేతిక చట్టంలోని ఎమర్జెన్సీ అధికారాలను ఉపయోగించి కేంద్రం ఆదేశాలను జారీ చేసింది. ఈ చర్య ద్వారా దాదాపు 20 ఏళ్ల క్రితం ఒక మతానికి చెందిన ప్రజలను లక్ష్యంగా చేసుకుని గుజరాత్‌లో జరిగిన ఊచకోతకు సంబంధించిన నిజాలను దేశ ప్రజలు చూడకుండా అడ్డుకోవడం బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ లక్ష్యం! ఈ దారుణం వెనుక నాటి గుజరాత్ ముఖ్యమంత్రి, ప్రస్తుత భారత ప్రధాని నరేంద్రమోడీ హస్తం ఉందని ఆ డాక్యుమెంటరీలో పేర్కొనడమే ఈ నిషేధానికి కారణం. అన్ని ఆధారాలతోనే ఆ కథనాన్ని రూపొందించామని చెబుతున్న బిబిసి బుధవారం రెండవ ఎపిసోడ్‌ను కూడా విడుదల చేసింది. ఆ విషయం అలా ఉంచితే సత్యాన్ని ఎల్లకాలం గుప్పిట్లో దాచిఉంచలేరన్న సంగతి తెలిసిందే. బిబిసి ఎపిసోడ్ విషయంలోనూ అదే జరుగుతోంది. వివిధ ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బిబిసి రూపొందించిన ఎపిసోడ్‌ను చూస్తున్న విద్యార్థులు, యువజనులపై కేంద్ర ప్రభుత్వం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దాని అనుబంధ సంస్థలు దాడులకు దిగుతుండటం దుర్మార్గం.

ఢిల్లీలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం జెఎన్‌యులో బిబిసి డాక్యుమెంట్‌ను తెరపై ప్రదర్శించి, సామూహికంగా చూడటానికి విద్యార్థులు చేసిన ప్రయత్నాన్ని విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ద్వారా యూనివర్శిటీ పాలకవర్గం అడ్డుకుంది. మొబైల్‌ఫోన్లలోనూ, లాప్‌టాప్‌లలోనూ చూస్తున్న విద్యార్థులపై ఎబివిపి మూకలు రాళ్ల దాడికి దిగాయి. దీంతో అర్ధరాత్రిపూటే విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించాల్సి వచ్చింది. కేరళలోని అనేక విశ్వవిద్యాలయాల్లోనూ విద్యార్థులు సామూహికంగా తిలకించారు. ఇక్కడ కూడా ఆర్‌ఎస్‌ఎస్ దాని అనుబంధ సంస్థలు దాడులతో అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఫలించలేదు. తిరువనంతపురంలో పూజాపూర మైదానంలో స్క్రీన్ మీద బిబిసి రూపొందించిన ఎపిసోడ్‌ను ప్రదర్శించారు. ఇక్కడ కూడా బిజెపి కార్యకర్తలు రాళ్ల దాడికి ప్రయత్నం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలోని బోధనా సిబ్బంది మద్దతుతో 21వ తేదినే దీనిని ప్రదర్శించగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు చూశారు. ఆలస్యంగా ఈ విషయం తెలుసుకున్న ఎబివిపి విద్యార్థులు నిషేధిత చిత్రాలను వీక్షిస్తున్నట్లు కేసుపెట్టారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ బిబిసి రూపొందించిన ఎపిసోడ్‌ను సాధారణ ప్రజలు చూడనీయకుండా ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు అడ్డుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఈ పరిణామాలను చూసే జెఎన్‌యు విద్యార్థి సంఘ అధ్యక్షురాలు అయిషీ ఘోష్ 'ఈ ప్రభుత్వాన్ని విమర్శించాలని కోరుకుంటున్నాను. ప్రజాస్వామ్యాన్ని విమర్శ మరింతగా బలోపేతం చేస్తుంది.' అంటూ 2018లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన ట్వీట్‌ను ప్రస్తావించాల్సి వచ్చింది. ఇదొక్కటే కాదు..ఇటువంటివే మరికొన్ని వ్యాఖ్యలను కూడా ఆయన చేశారు. 'ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రజాస్వామ్యం విజయవంతం కాదు. మా ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది' అని ఒక సందర్భంలో ఆయన చెప్పారు. 'ప్రతి ఒక్కరు తమ స్వప్నాలను, ఆశయాలను, లక్ష్యాలను తమదైన పద్ధతిలో సాధించుకోవడానికి సహకరించేదే ప్రజాస్వామ్యం' అని మరో సందర్భంలో ఆయన అన్నారు. ఇంత ఉదాత్తంగా మాటలు ఒకవైపు చెబుతూనే మరోవైపు నిరంకుశ పోకడలకు పోవడం ఆయనకే చెల్లింది. కాశ్మీర్ ఘర్షణలను అర్ధసత్యాలతో చిత్రీకరించి, ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిల ప్రచార చిత్రంగా రూపొందిన 'కాశ్మీర్ ఫైల్స్'ను ప్రదర్శించడానికి అన్ని విశ్వవిద్యాలయాలకు అనుమతించిన కేంద్ర ప్రభుత్వం గుజరాత్‌పై బిబిసి రూపొందించిన డాక్యుమెంటును తొక్కిపెట్టడంలో మతలబేంటి? మోడీ సర్కారుకు ప్రజాస్వామ్యం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బిబిసి డాక్యుమెంట్లపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలి. బిబిసి కథనంలో అవాస్తవాలు ఉంటే అసలు నిజాలేంటో ప్రజలకు తెలియచేయాలి. గుజరాత్ దారుణకాండకు సంబంధించి ఎన్నో అంశాలు ఇప్పటికే ప్రజల ముందుకు వచ్చాయి. ఇంకా రాని విషయాలు ఏమైనా ఉంటే వాటిని కూడా తెలుసుకోవడం దేశ ప్రజల హక్కు.

మహనీయుల మాట

జాతి వేరనీ, దేశం వేరనీ, నువ్వు వేరనీ విడిగా ఉండకు. నీకు జరిగితే దేశానికి జరిగినట్టే. దేశం అనుభవించే బానిసతనం నీవూ అనుభవించవలసినదే.

- సరోజినీ నాయుడు,
కవయిత్రి, స్వాతంత్ర్య సమరయోధురాలు.

Sarojini Naidu

సందర్భం

రాజ్యాంగమే సర్వోన్నతం

కె.ఎస్.లక్ష్మణరావు

భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి నేటితో 73 ఏళ్ళు పూర్తయి, 74వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నది. ఈ సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్నవారు, రాజ్యాంగ పదవులలో ఉన్న ఉపరాష్ట్రపతి, గవర్నర్లు వంటి వారు కూడా రాజ్యాంగ మౌలిక స్వరూపం, లక్ష్యాలపై నిరంతరం దాడులు చేస్తున్నారు. 2014లో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు చేపట్టిన పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి అమలు, మూడు వ్యవసాయ చట్టాలు, జాతీయ విద్యావిధానం-2020 మొదలైనవన్నీ రాజ్యాంగ విరుద్ధమే. రాష్ట్రాలతో సంప్రదించటంగానీ, చర్చించటంగాని చేయకుండానే ఈ విధానాలను అమలు చేయటం, చట్టాలు చేయటం వంటి వాటికి కేంద్రం పాల్పడింది. ఇది రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం. ప్రాథమిక హక్కులలో ప్రధానమైన స్వాతంత్ర్యపు హక్కును హరిస్తూ 'భావప్రకటనా స్వేచ్ఛ'ను అణచివేస్తున్నది. అనేకమందిని 'ఉపా' చట్టం కింద అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. ఢిల్లీలో గల జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ, ఢిల్లీ యూనివర్శిటీల్లో జరుగుతున్న సంఘటనలు రాజ్యాంగ హక్కుల హరణకు ప్రత్యక్ష సాక్ష్యాలు. ఈ నేపథ్యంలో సర్వోన్నతమైన రాజ్యాంగాన్ని సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రజాస్వామ్య శక్తులపై ఉన్నది.

పార్లమెంట్ ఆధిక్యత ఉండదు

ఇటీవల జైపూర్‌లో జరిగిన 83వ అఖిల భారత స్పీకర్ల సమావేశంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న పార్లమెంట్ ఆధిక్యత కలిగి ఉండాలని, పార్లమెంటరీ సార్వభౌమాధికారం ఉండాలని వాదన చేశారు. ఇది రాజ్యాంగ సూత్రాలకు పూర్తి విరుద్ధం. ఆధునిక ప్రజాస్వామ్యాలు ప్రారంభమైన తరువాత ఫ్రెంచ్ న్యాయ నిపుణుడు మాంటెస్క్యూ 'ది స్పిరిట్ ఆఫ్ లాస్' అనే గ్రంథాన్ని రాశారు. ప్రభుత్వ అంగాలైన శాసన వ్యవస్థ (లెజిస్లేచర్), కార్యనిర్వాహక వ్యవస్థ (ఎగ్జిక్యూటివ్), న్యాయ వ్యవస్థ (జ్యూడిషియరీ)-మూడు ఒకదానిపై ఒకటి ఆధిపత్యం చెలాయించరాదని, ఒకదానితో ఒకటి సమన్వయంతో పనిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయాలని దానిలో చెప్పారు. అమెరికా రాజ్యాంగంలో మాంటిస్క్యూ ప్రతిపాదించిన 'అధికార పృథక్కరణ' సిద్ధాంతాన్ని 'చెక్స్ అండ్ బాలెన్సెస్' పేరుతో అమలు చేస్తున్నారు. భారత రాజ్యాంగ నిర్మాతలు డా॥అంబేద్కర్ నాయకత్వాన రాజ్యాంగంలో ప్రభుత్వ అంగాలు మూడింటి మధ్య ఆధిపత్యం ఉండరాదని భావించారు. ఈ మూడు వ్యవస్థలు తాను విధించిన పరిధిలోనే పనిచేయాలని రాజ్యాంగం స్పష్టం చేసింది. కేంద్ర న్యాయశాఖా మంత్రితో సహా అనేకమంది అధికార పార్టీ ప్రముఖులు న్యాయ వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకోవాలనే వాదనలు చేస్తున్నారు.

న్యాయ సమీక్షాధికారం

అమెరికన్ సుప్రీంకోర్టు 1803లో తొలిసారిగా మాడిసన్ వర్సెస్ మార్బరీ కేసులో తొలిసారిగా న్యాయవ్యవస్థకు న్యాయ సమీక్షాధికారం ఉందని ప్రకటించింది. న్యాయ సమీక్షాధికారాన్ని 'జ్యుడిషియల్ రివ్యూ' అంటారు. న్యాయ సమీక్షాధికారం అనగా 'పార్లమెంట్ చేసిన చట్టాలు రాజ్యాంగ విరుద్ధంగా (అల్ట్రా వైర్స్) ఉంటే అవి చెల్లవు (నల్ అండ్ వాయిడ్) అని ప్రకటించటం. న్యాయ సమీక్షాధికారం రాజ్యాంగ పరిరక్షణకు, పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు తోడ్పడుతుంది. భారత రాజ్యాంగంలో 13వ నిబంధన భారత న్యాయ వ్యవస్థకుగల న్యాయ సమీక్షాధికారాన్ని వివరించింది. గత 73 ఏళ్లలో పార్లమెంట్ చేసిన అనేక రాజ్యాంగ వ్యతిరేక చట్టాలను భారత సుప్రీంకోర్టు న్యాయ సమీక్షాధికారాన్ని వినియోగించుకొని కొట్టివేసింది. 1952లో వి.జి.రావు వర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్ కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పతంజలి శాస్త్రి 'న్యాయ సమీక్ష అనేది రాజ్యాంగం తమపై పెట్టిన బాధ్యతను న్యాయస్థానాలు నెరవేర్చడమే తప్ప పార్లమెంట్‌పై తమదే పైచేయి అని నిరూపించుకోవడానికి కాదని స్పష్టం చేశారు. న్యాయ సమీక్షాధికారంలో భాగంగా జస్టిస్ వి.ఆర్.కృష్ణయ్యర్, జస్టిస్ పి.ఎన్.భగవతి, జస్టిస్ ఓ చిన్నపరెడ్డి, జస్టిస్ వై.వి.చంద్రచూడ్ మొదలైన న్యాయమూర్తులు అత్యున్నతమైన తీర్పులు ఇచ్చారు.

కేశవానంద భారతి కేసు-మౌలిక స్వరూపం

2023 జనవరి 7వ తేదీన రాజ్యసభ సమావేశాలలోను, ఇటీవల జైపూర్‌లో జరిగిన 83వ భారత శాసనసభల స్పీకర్ల సమావేశంలోను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్...భారత రాజ్యాంగ మౌలిక స్వరూపంపై కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు 1973లో ఇచ్చిన తీర్పుతో తాను ఏకీభవించడంలేదని విపరీత వాదన చేశారు. పార్లమెంట్ చేసిన చట్టాలను సుప్రీంకోర్టు, హైకోర్టులు సమీక్షించి ఆ చట్టాలను రద్దు చేస్తే ప్రజాభిప్రాయాన్ని, పార్లమెంటు సార్వభౌమాధికారాన్ని తిరస్కరించినట్లని ఆయన భాష్యం చెప్పారు.

పార్లమెంట్‌కు ప్రాథమిక హక్కులను సవరణ చేసే అధికారం లేదని 1967లో గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. దీనికి భిన్నంగా 1973లో కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు ...రాజ్యాంగ మౌలిక స్వరూపం మార్చకుండా సవరణ చేయవచ్చని తీర్పు చెప్పినది. ఈ తీర్పు 368వ నిబంధన కింద రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంట్‌కు గల అధికారాలపై పరిమితి విధించింది. పార్లమెంట్‌లో మెజారిటీ ఉందనే కారణంతో నిరంకుశంగా రాజ్యాంగాన్ని సవరించే ధోరణిని అరికట్టడానికి, కీలక రాజ్యాంగ విలువలను పరిరక్షించడానికి ఈ తీర్పు దోహద పడుతుందని ఆనాడు న్యాయ నిపుణులు, రాజకీయ పార్టీలు హర్షం వెలిబుచ్చాయి.



కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో (1973) సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమైనది. ఆ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ 'మౌలిక స్వరూపాన్ని' (బేసిక్ స్ట్రక్చర్) వివరించింది. కేసును విచారించటానికి 13 మంది న్యాయమూర్తులతో ధర్మాసనం ఏర్పడి విచారణ చేసింది. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే లేక సవరణ చేసే అధికారం పార్లమెంట్‌కు లేదని తీర్పు చెప్పారు.

కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో (1973) సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకమైనది. ఆ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ 'మౌలిక స్వరూపాన్ని' (బేసిక్ స్ట్రక్చర్) వివరించింది. కేసును విచారించటానికి 13 మంది న్యాయమూర్తులతో ధర్మాసనం ఏర్పడి విచారణ చేసింది. జస్టిస్ వై.వి.చంద్రచూడ్, జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా, జస్టిస్ ఎ.ఎన్.రే, జస్టిస్ సిక్రి, జస్టిస్ గ్రోవర్ వంటి ఉద్దండులు ధర్మాసనంలో ఉన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే, సవరణ చేసే అధికారం పార్లమెంట్‌కు లేదని తీర్పు చెప్పారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని నిర్వచించారు. రాజ్యాంగ మౌలిక స్వరూప లక్షణాలుగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సమాఖ్య విధానం, న్యాయ సమీక్షాధికారం, లౌకిక విధానం, ప్రాథమిక హక్కులు మొదలైనవాటిని పేర్కొన్నారు. పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరణ చేసే అధికారం ఉన్నది కాని రాజ్యాంగ మౌలిక స్వభావానికి భంగం కలగని విధంగా మాత్రమే పార్లమెంట్ తన అధికారాన్ని వినియోగించాలని ఈ కేసు ద్వారా నిర్ధారణ జరిగింది. 1980లో సుప్రీంకోర్టు మినర్వా మిల్స్ కేసులో ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య సమతౌల్యత ఉండాలని స్పష్టంగా పేర్కొన్నది. ఇటీవల ఉపరాష్ట్రపతితో సహా అనేక మంది బి.జె.పి నాయకులు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని నిరాకరించి, పార్లమెంట్ ఆధిక్యత ఉండాలని ప్రచారం చేయటం పూర్తి రాజ్యాంగ విరుద్ధం.

రాజ్యాంగ విరుద్ధంగా గవర్నర్లు

భారత రాజ్యాంగం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం కేంద్రంలో ప్రధానమంత్రి నాయకత్వానగల మంత్రిమండలి రాష్ట్రంలో ముఖ్యమంత్రి నాయకత్వానగల మంత్రిమండలి నిజమైన అధికారాలు కలిగి ఉంటాయి. కేంద్రంలో రాష్ట్రపతి, రాష్ట్రంలో గవర్నర్ నామమాత్ర అధిపతులుగా ఉంటారు. రాజ్యాంగంలో 163వ నిబంధన ప్రకారం మంత్రి మండలి సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలి. కాని కొన్ని సమయాల్లో గవర్నర్లు కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య సంధానకర్తలుగా వ్యవహరించకుండా, కేంద్రం ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో రామ్‌లాల్, కుముద్ బెన్‌జోషి వంటి గవర్నర్లు ఎన్నో వివాదాలు సృష్టించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు కల్పించారు. ఇప్పుడు నరేంద్ర మోడీ హయాంలో కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో గవర్నర్లు ఎన్నో ఇబ్బందులు సృష్టిస్తున్నారు. ఇటీవల తమిళనాడు గవర్నర్ రవి, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌లు ఆ రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతున్న తీరు ఎన్నో విమర్శలకు గురైంది. గతంలో కొన్ని కమిటీలు గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలని సిఫార్సులు చేయగా, కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై నియమించిన సర్కారియా కమిషన్...గవర్నర్ల పనితీరుపై కొన్ని పరిమితులు ఉండాలని కొన్ని సూచనలు చేసినది. పార్లమెంటరీ విధానం కొనసాగుతున్న భారత దేశంలో గవర్నర్లు రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలి.

రాజ్యాంగం ఉన్నతమైనది

పార్లమెంట్‌లో పాలక పార్టీలకు మెజారిటీ వస్తూ, పోతూ ఉంటుంది. రాజ్యాంగం, దాని స్ఫూర్తి, రాజ్యాంగ విలువలు శాశ్వతంగా ఉంటాయి. పార్లమెంటు, ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ వీటన్నిటి ఉనికికి రాజ్యాంగమే మూలాధారం. ఈ మూడు వ్యవస్థలు తమ, తమ పరిధిలో పనిచేయాలని రాజ్యాంగం స్పష్టం చేసినది.

నరేంద్ర మోడీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బతీసే విధంగా నిర్ణయాలు చేస్తున్నది. సమాఖ్య విధానంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు విభజించబడి ఉంటాయి. రాజ్యాంగ 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికార విభజన జరిగింది. వ్యవసాయం రాష్ట్ర జాబితాలో ఉండగా రాష్ట్రాలతో సంప్రదించకుండానే కేంద్రం మూడు వ్యవసాయ చట్టాలు చేయటంతో లక్షలాదిమంది రైతులు సుమారు 400 రోజులపాటు ఉద్యమం చేయడంతో ఆ చట్టాలు ఉపసంహరించుకోక తప్పలేదు. ఇది రైతాంగ ఉద్యమం ఉమ్మడిగా సాధించిన ఘన విజయం. అలాగే విద్య ఉమ్మడి జాబితాలో ఉండగా, రాష్ట్రాలతో చర్చించకుండానే కరోనా సమయంలో కేంద్రం జాతీయ విద్యావిధానం-2020 ఏకపక్షంగా ప్రకటించింది. అందువలన తమిళనాడు, కేరళ వంటి ప్రభుత్వాలు దీనిని అమలు చేయటానికి నిరాకరించాయి. న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా పని చేయకుండా ఉండటానికి కేంద్రం ఒక పథకం ప్రకారం వ్యవహరిస్తున్నది. రాజ్యాంగ మౌలిక స్వరూపంలో పేర్కొన్న లౌకికవాదాన్ని, భిన్నత్వాన్ని, బహుళత్వాన్ని దెబ్బతీసి ప్రజల మధ్య మతపరమైన విభజన తేవటానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ నేపథ్యంలో భారత రాజ్యాంగ లక్ష్యాలు, విలువలను కాపాడుకోవటానికి రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సంరక్షించుకోవటానికి ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, ప్రగతిశీల శక్తులు, ప్రజాసంఘాలు, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల సంఘాలు... అందరూ కృషి చేయవలసిన అవసరాన్ని గణతంత్ర దినోత్సవం గుర్తుచేస్తున్నది.

పార్లమెంట్‌లో పాలక పార్టీలకు మెజారిటీ వస్తూ, పోతూ ఉంటుంది. రాజ్యాంగం, దాని స్ఫూర్తి, రాజ్యాంగ విలువలు శాశ్వతంగా ఉంటాయి. పార్లమెంటు, ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ వీటన్నిటి ఉనికికి రాజ్యాంగమే మూలాధారం. ఈ మూడు వ్యవస్థలు తమ, తమ పరిధిలో పనిచేయాలని రాజ్యాంగం స్పష్టం చేసింది.

(వ్యాసకర్త : శాసనమండలి సభ్యులు, సెల్ : 9440262072)

సమస్య

ప్రైవేటుతో అభివృద్ధి, ఉద్యోగాలు సాధ్యమేనా?

ఎ. కోటిరెడ్డి

ప్రపంచంలోని పెట్టుబడులలో ఎక్కువ శాతాన్ని దేశంలోకి ఆకర్షిస్తామని, తద్వారా 2025 నాటికి ఐదు లక్షల డాలర్ల ఆర్థికాభివృద్ధిని సాధిస్తామని, దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళతామని, లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని (సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామనే మాటను ఎపుడో చాప కిందికి నెట్టేశారు) మోడీ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేస్తున్నది. ప్రభుత్వ రంగం అవసరం లేదని, ప్రైవేటు రంగంతోనే దేశాభివృద్ధిని సాధిస్తామని చెబుతున్నారు. అందుకోసం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయటం, జాతీయ ద్రవ్యీకరణ పథకం ద్వారా లీజుకివ్వటం తదితర విధానాల ద్వారా ఆర్థికవ్యవస్థ మొత్తాన్ని బహుళజాతి, కార్పొరేట్ సంస్థల చేతులలో పెడుతున్నారు. ప్రపంచంలోనూ, దేశంలోనూ బహుళజాతి, కార్పొరేట్ సంస్థలు వ్యవహరిస్తున్న తీరును గమనించకుండా లేదా గమనించినా తమ యజమానులైన ద్రవ్య పెట్టుబడిదారుల ప్రయోజనాలను నెరవేర్చటం, హిందుత్వ విధానాలను ముందుకు తీసుకుపోవటంలో భాగంగా ఈ విధానాలను అమలు జరుపుతున్నారు.

బహుళజాతి కంపెనీల్లో భారీ తొలగింపులు

కేవలం లాభాలను పెంచుకోవాలనే లక్ష్యంతో, ప్రస్తుతం ప్రపంచ దేశాలను చుట్టుముడుతున్న సంక్షోభాన్ని, ఉక్రెయిన్-రష్యా మధ్య జరుగుతున్న యుద్ధాన్ని సాకుగా చూపుతూ బహుళజాతి సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నాయి. కొన్ని బడా సంస్థలు ఏ విధంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయో చూద్దాం. బడా సంస్థలలో ఒకటైన అమెజాన్ 18,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది మొత్తం ఉద్యోగులలో 6 శాతం. సాఫ్ట్‌వేర్ సంస్థ సేల్స్‌ఫోర్స్ 8,000 (10 శాతం) మందిని తొలగించింది. గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ 1.86 లక్షల మంది ఉద్యోగులలో 5.35 శాతం మందిని తొలగించింది. ట్విట్టర్ 50 శాతం మందిని తొలగించింది. తన ఆస్థిలో 90 శాతం దానం చేసినట్లు గొప్పగా ప్రచారం చేసుకున్న మార్క్ జుకర్‌బర్గ్ పోటీ పెరిగి ఆదాయం తగ్గిందనే పేరుతో మెటా (ఫేస్‌బుక్) నుండి 11,000 మంది (13 శాతం) ఉద్యోగులను లే ఆఫ్ చేశాడు. ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన ఎలన్ మస్క్ ఆ సంస్థలోని 3,700 మందిని (మొత్తం ఉద్యోగులలో 50 శాతం), భారతదేశంలో పనిచేస్తున్న ఉద్యోగులలో 90 శాతం మందిని లే ఆఫ్ చేశాడు. ప్రపంచంలో పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఒకటైన మైక్రోసాఫ్ట్ 3000 మంది ఉద్యోగులను తొలగించింది. ఖర్చులను తగ్గించుకోవాలన్న పేరుతో అమెరికన్ కంపెనీ హెచ్‌పి 2025 నాటికి 6,000 మందిని (మొత్తం ఉద్యోగులలో 10 శాతం) తొలగించటానికి పథకం రూపొందించింది. అదే పేరుతో జొమాటో 2022లో 600 మందికి పైగా ఉద్యోగులను తొలగించింది. బెటర్ డాట్‌కాం సంస్థ 2021 డిసెంబరు నుండి 4,100 మందిని తొలగించింది. ప్రపంచంలో అతి పురాతనమైన కార్ల తయారీ సంస్థ ఫోర్డ్ 3,800 మందిని లే ఆఫ్ చేసింది. ఇదే దారిలో ... రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్, రాబిన్‌హుడ్, నెట్‌ఫ్లిక్స్, యూనిలివర్, టెస్లా...వంటి అనేక సంస్థలు లే ఆఫ్ చేశాయి. దేశంలో విద్యారంగంలోని అతి పెద్ద కంపెనీ అయిన బైజూస్ 2500 మంది ఉద్యోగులకు లే ఆఫ్ ఇచ్చింది. ఈ సంస్థలన్నీ శత కోటీశ్వరుల చేతులలోనే ఉన్నాయి. లాభాలు సంపాదిస్తున్నాయి. అయినప్పటికీ కేవలం లాభాలను మరింతగా పెంచుకోవటం కోసమే ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇంకా దేశంలోనూ, ప్రపంచ దేశాలలో ఉన్న వేలాది ప్రైవేటు సంస్థలు తమ ఉద్యోగులను భారీగా తొలగిస్తున్నాయి.

ఉన్నవారినే తొలగిస్తుంటే కొత్త ఉద్యోగాలు ఎలా?

ప్రస్తుతం నిరుద్యోగులకు ఉద్యోగాలిప్పిస్తామని మోడీ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. కాని నిరుద్యోగులకు ఉద్యోగాలిప్పించటానికి కాకుండా ఇప్పటికే ఉద్యోగులుగా ఉన్నవారి ఉద్యోగాలు ఊడిపోవటానికి మోడీ ప్రభుత్వ విధానాలు దారితీస్తున్నాయి. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రైవేటీకరిస్తామని మోడీ ప్రకటించారు. ప్రైవేటు సంస్థలు ఉద్యోగులను ఏ విధంగా తొలగిస్తున్నాయో పైన చూశాం. ప్రభుత్వ రంగంలోని సంస్థలను ప్రైవేటీకరిస్తే వాటిని స్వంతం చేసుకున్న పెట్టుబడిదారులు లాభాలను మరింతగా పెంచుకోవాలనే లక్ష్యంతో వాటిలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులను తొలగిస్తారు. ఫలితంగా ఉద్యోగాలు కోల్పోయిన వారు నిరుద్యోగుల జాబితాలో చేరటంతో నిరుద్యోగుల సంఖ్య పెరుగుతుంది. ప్రైవేటీకరణ వలన దేశంలోకి పెట్టుబడులు వస్తాయని, తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని చెబుతున్నారు. కాని బడా పెట్టుబడిదారులు దేశంలో ఏర్పాటు చేస్తున్న కొత్త పరిశ్రమలను వేళ్ళపై లెక్కపెట్టవచ్చు. విదేశీ పెట్టుబడిదారులు దేశంలో ఒక పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారంటే మా రాష్ట్రంలో పెట్టండి అంటే మా రాష్ట్రంలో పెట్టండి అని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెంటపడటం చూస్తున్నాం. ప్రైవేటీకరణ వలన పెట్టుబడులు వస్తాయనటం ఎంత బూటకమో ఇది స్పష్టం చేస్తున్నది. దేశంలోకి పెట్టుబడులు రావటం వలన కొత్త పరిశ్రమలు ఏర్పాటైతే అభివృద్ధి జరుగుతుంది. కొత్తగా ఉద్యోగాలు వస్తాయి. కాని ఉన్న పరిశ్రమలు ప్రభుత్వం నుండి ప్రైవేటు వారి చేతుల్లోకి పోతే ఎలా అభివృద్ధి జరుగుతుంది? ప్రైవేటు సంస్థలు ఉన్న ఉద్యోగులనే తొలగిస్తుంటే కొత్తవారికి ఉద్యోగాలెలా వస్తాయి?

నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ-ప్రైవేటు సంస్థల మధ్య వ్యత్యాసం ఏమిటనేది ఇపుడు స్పష్టంగా కనిపిస్తున్నది. సంక్షోభం పేరుతో ప్రైవేటు సంస్థలు ఉద్యోగులను తొలగిస్తున్నా ఒక్క ప్రభుత్వరంగ సంస్థ కూడా ఉద్యోగులను తొలగించలేదు. కారణం ప్రభుత్వరంగ సంస్థలు కేవలం లాభాల కోసం మాత్రమే కాక, సామాజిక బాధ్యతతో పనిచేస్తున్నాయి. అందువలన ప్రైవేటు సంస్థల వలె కార్మికులు, ఉద్యోగులను తొలగించటం లేదు. ఉద్యోగులను తొలగించకపోయినప్పటికీ ఆ సంస్థలు నష్టాలపాలు కావటం లేదు. కేవలం లాభాలు తగ్గటం మాత్రమే జరుగుతుంది. ప్రైవేటు సంస్థలకు ఏ సామాజిక బాధ్యత లేదు కాబట్టే లాభాలు వస్తున్నప్పటికీ ఇష్టం వచ్చినట్లు ఉద్యోగులు, కార్మికులను తొలగిస్తున్నాయి.

కార్పొరేట్ సంస్థలతో అభివృద్ధి, ఉద్యోగ కల్పన జరగదు. బహుళజాతి, కార్పొరేట్ సంస్థలకు మన దేశాభివృద్ధి పట్టదు. వారికి లాభాలే ప్రధానం. లాభాలు వస్తాయనుకుంటే అభివృద్ధిని అడ్డుకోవటానికి, దేశాభివృద్ధిని దెబ్బ తీయటానికి వారేమాత్రం వెనుకాడరు. ఉద్యోగాల కల్పన సంగతి అటుంచి తమకు లాభాలు వస్తున్నప్పటికీ వాటిని ఇంకా పెంచుకోవటం కోసం ఉన్న ఉద్యోగులను కూడా తొలగిస్తారు. లాభాల కోసం దేశానికి ద్రోహం చేయటానికి, ప్రజలను కష్టాలలో ముంచటానికి ఒక్క క్షణం కూడా ఆలోచించరు. అటువంటి వారిని నమ్ముకొని దేశాన్ని అభివృద్ధి చేస్తామని, ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పటం అంటే "కుక్క తోక పట్టుకొని గోదావరి ఈదిన" చందం అవుతుంది.

దేశంలో అభివృద్ధి జరగాలన్నా, నిరుద్యోగం తగ్గాలన్నా పెద్దసంఖ్యలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పడాలి. వాటికి ముడి సరుకులు, మార్కెట్, రుణాలు తదితరాలలో ప్రభుత్వం సహకారం అందించాలి. బడా సంస్థల నుండి ఎదురయ్యే పోటీ నుండి రక్షణ కల్పించాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఎంత ఎక్కువగా ఏర్పాటైతే అంత ఎక్కువ మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దేశాభివృద్ధి జరుగుతుంది.

ఆ విధంగా దేశాభివృద్ధి జరగటం, నిరుద్యోగం తగ్గటం జరుగుతుంది మినహా ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, విదేశీ పెట్టుబడులపై ఆశలు పెంచుకొన్నంత కాలం నిరుద్యోగం తగ్గదు. దేశాభివృద్ధి జరగదు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను మార్చటం ద్వారానే ఇది సాధ్యమౌతుంది.

★

బహుళజాతి, కార్పొరేట్ సంస్థలకు మన దేశాభివృద్ధి పట్టదు. వారికి లాభాలే ప్రధానం. లాభాలు వస్తాయనుకుంటే అభివృద్ధిని అడ్డుకోవటానికి, దేశాభివృద్ధిని దెబ్బ తీయటానికి వారేమాత్రం వెనుకాడరు. ఉద్యోగాల కల్పన సంగతి అటుంచి తమకు లాభాలు వస్తున్నప్పటికీ వాటిని ఇంకా పెంచుకోవటం కోసం ఉన్న ఉద్యోగులను కూడా తొలగిస్తారు. లాభాల కోసం దేశానికి ద్రోహం చేయటానికి, ప్రజలను కష్టాలలో ముంచటానికి ఒక్క క్షణం కూడా ఆలోచించరు.

కవిత్వం

తేల్చుకోవాల్సింది మీరే...

తెల్లదొరలను మెరుగనిపించేలా
భారతీయుల్లో చిచ్చు పెట్టే అవకాశవాదులను
చూసీ చూడనట్టు ఊరుకుందామా ?
నిలువెత్తు విగ్రహాలు పెట్టి ప్రపంచ మేధావిని
అవమానిస్తూ చేస్తున్న రాజ్యాంగంపై దాడిని
చూసీ చూడనట్టు ఊరుకుందామా ?
ఉగ్రవాదం బూచినిచూపి, విదేశీ కరెన్సీ
వస్తుందని
హితులను నోట్లరద్దుతో కుబేరులుగా
మార్చడాన్ని
చూసీ చూడనట్టు ఊరుకుందామా ?
మతవాదికి అధికార ధన వ్యామోహాలుండవని
నమ్మించి గద్దెనెక్కి
బంగారుబాతులు బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ లను
హితులకు కట్టబెట్టడాన్ని
చూసీ చూడనట్టు ఊరుకుందామా ?
సాధించిన ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కుకు
ఇనుప గనులివ్వకుండా హితులకివ్వడాన్ని
చూసీ చూడనట్టు ఊరుకుందామా ?
ఢిల్లీ రైతు పోరాటం స్ఫూర్తితో జరుగుతున్న
దక్షిణాది విశాఖ ఉద్యమాన్ని పట్టించుకోకున్నా
చూసీ చూడనట్టు ఊరుకుందామా ?
క్యూబా విమోచన విప్లవ సూరీడు గ్లోబల్
యువజన నాయకుడు స్ఫూర్తి
జాతీయ విప్లవ తేజాలు అల్లూరి, భగత్ సింగ్
పోరాట స్ఫూర్తి
మార్క్స్, అంబేద్కర్ ల బాటలో దేశాన్ని,
రాజ్యాంగాన్ని కాపాడుకుందామా?
సమయం ఆసన్నమైంది యువజనులారా
తేల్చుకోవాల్సింది మీరే.

- కె.వి.వి.సత్యనారాయణ,
కన్వీనర్, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, యానాం.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

పెరూలో కొనసాగుతున్న నిరసనలు

- **అనేక ప్రాంతాల్లో ఆందోళనకారులతో భద్రతా బలగాల ఘర్షణలు**

లిమా : అధ్యక్షురాలు రాజీనామా చేయాలని కోరుతూ దాదాపుగా రెండు మాసాలుగా కొనసాగుతున్న ఆందోళనలు తాజాగా మరింత తీవ్ర తరమయ్యాయి. నిరసనలను అణ నిలుపు చేయాలని పెరూ అధ్యక్షురాలు దినా బొలార్టె విజ్ఞప్తి చేసిన కొన్ని గంటల వ్యవధిలోనే నిరసనలు ఉద్ధృతమవడం విశేషం. బొలార్టె పిలుపిచ్చిన కొద్ది గంటల్లోనే వేలాదిమంది ఆందోళనకారులు రాజధాని లిమా వీధుల్లోకి వచ్చారు. పటిష్టమైన భద్రతా బలగాలు ఆందోళనలను అణిచివేయడానికి ప్రయత్నించాయి. ఆందోళనకారులపై బలగాలు బాష్పవాయు గోళాలు, పెల్లెట్లను ప్రయోగించాయి. ఆందోళనకారులు కూడా చెదిరిన పోలీసులు ఇంకా బాష్పవాయువును ప్రయోగిస్తునే వచ్చారు. గత వారం రోజులుగా ఉధృతంగా కొనసాగుతున్న ఆందోళనల్లో మంగళవారం నాటి ఈ ప్రభుత్వ వ్యతిరేక నిరసన అతి పెద్దది, అత్యంత హింసాత్మకమైనది. మారుమూల ఆండియన్ ప్రాంతాల నుండి వచ్చిన వారితో సహా పెద్ద సంఖ్యలో ప్రజలు బొలార్టె రాజీనామా కోరుతూ నిరసనలు చేపట్టారు. తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, కాంగ్రెస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

అధ్యక్షురాలు వాస్తవం చెప్పనపుడు తాము ఆందోళనలను నిలుపు చేయలేమని వారు పేర్కొంటున్నారు. గత వారం ముందు వరకు, ఈ ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు, ఆందోళనల్లో ఎక్కువ భాగం మారుమూల ప్రాంతాలకే పరిమితమయ్యాయి. దీంతో, దేశ రాజధానిలోని ప్రజలకు, దీర్ఘకాలంగా నిర్లక్ష్యానికి గురవుతున్న గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మధ్య గల విభజన ప్రస్ఫుటంగా వెల్లడైంది. కానీ ఆ తర్వాత నుండి గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో నిమిత్తం లేకుండా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రాంతీయ భాషల్లో 1,268 తీర్పులు విడుదల

- **సిజెఐ డివై చంద్రచూడ్**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టు రిజిస్ట్రీ వివిధ భారతీయ భాషల్లో 1,268 తీర్పుల అనువాదాన్ని విడుదల చేస్తోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం జస్టిస్ చంద్రచూడ్ ఓపెన్ కోర్టులో తెలిపారు. కొన్ని సుప్రీంకోర్టు తీర్పుల అనువాద సంస్కరణలు పదమూడు భారతీయ భాషల్లో అస్సామీ, గారో, హిందీ, కన్నడ, ఖాసీ, మలయాళం, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు ఉర్దూ భాషల్లో అందుబాటులో ఉన్నాయి. 1,268 తీర్పులు అనువాదంతో ప్రారంభించడానికి అంటే 1,091 హిందీ, 21 ఒడియా, 14 మరాఠీ, 4 అస్సామీ, 1 గారో, 17 కన్నడ, 1 ఖాసీ, 29 మలయాళం, 3 నేపాలీ, 4 పంజాబీ, 52 తమిళం, 28 తెలుగు, 3 ఉర్దూ సుప్రీంకోర్టు పోర్టల్‌లో అందుబాటులో ఉంచనున్నారు. "ఇ-ఎస్‌సిఆర్ అందుబాటులో ఉన్న 34,000 తీర్పులతో ఉన్నాయి. ఇప్పుడు మన దగ్గర సుప్రీంకోర్టు తీర్పులు కూడా మాతృభాషలో ఉన్నాయి. ఇది రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేయబడుతుంది" అని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. స్థానిక భాషల్లో మొత్తం 1,091 తీర్పులు అందుబాటులో ఉంటాయని సిజెఐ తెలిపారు. స్థానిక భాషల్లో తీర్పులను అందుబాటులోకి తీసుకురావాలనే తమ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిజెఐ చంద్రచూడ్ తెలిపారు. ఈ చొరవలో మొదటి దశగా తీర్పులు హిందీ, తమిళం, గుజరాతీ, ఒరియా నాలుగు భాషలలోకి అనువదించబడుతాయని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రాంతీయ భాషల్లోకి అనువదించడానికి జస్టిస్ ఎఎస్ ఓకా నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు సిజెఐ తెలియజేశారు.

జస్టిస్ ఓకాతో పాటు, కమిటీ సభ్యులుగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి సూరజ్ గోవిందరాజ్, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ నుండి శర్మిష్ఠ, ఐఐటి ఢిల్లీ నుంచి మితేష్ కప్రా, ఏక్ స్టెప్ ఫౌండేషన్ నుండి వివేక్ రాఘవన్, అగామి నుండి సుప్రియా శంకరన్ ఉన్నారు.

బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయికి ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి - సీతంపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

స్థానిక ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో శిక్షణ పొందిన విద్యార్థులు కె.రోహిత్ కుమార్, వి.గణేష్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ ఎంపికయ్యారు. శ్రీకాకుళం జిల్లాలో ఈనెల 24న సిఎం కప్ పోటీలకు గ్రీన్ ఫీల్డ్ స్టేడియం నుంచి ఎనిమిది మంది విద్యార్థులు వెళ్లగా వీరిలో బాస్కెట్‌బాల్‌లో రన్నర్‌గా జిల్లా స్థాయి ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. ఈ ఇద్దరు విద్యార్థులు మాత్రం రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయికి ఎంపికవ్వడంతో ఐటిడిఎ పిఒ బి.నవ్య, డిడి బి.నగేష్, ప్రిన్సిపల్ ఎస్.తిరుపతిరావు, ఎల్.విశ్వనాథం, ఐటిడిఎ స్పోర్ట్స్ ఇన్‌చార్జి ఎన్.జాకబ్ దయానంద్, కోచ్‌లు వంశీరెడ్డి, రాజేష్ అభినందించారు.

ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Edelweiss
Ideas create, values protect

నమోదిత కార్యాలయం: టవర్ 3, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (పశ్చిమం), ముంబై-400 070.
రీజినల్ కార్యాలయం చిరునామా: నం.7-1-24/బిడి/101 నుండి 104, 1వ అంతస్తు, లోక్సా టవర్స్ - బ్లాక్-బి, గ్రీన్‌ల్యాండ్స్ సర్కిల్, బేగంపేట్, హైదరాబాద్-500016

SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

[illegible]

LAN.NO.: LVIJ0HL0000045601 లోను అగ్రిమెంట్ తేదీ: 16-ఏప్రిల్-18
డిమాండ్ నోటీసు తేది: 19.01.2023 ఎన్‌పిఏ తేదీ: 04.1.2023
లోను మొత్తం: రూ.35,70,000/- [illegible]
మొత్తం బకాయిలు: రూ.38,43,550.07/- [illegible]

[illegible]

మీరు పై రుణగ్రహీత/లు ఈ నోటీసు 60 రోజులలోపట పైన పూర్తిగా పేర్కొన్న మిగిలిన బకాయిలు తిరిగిచెల్లించుటకు పిలువడమైనది విఫలమైనయెడల పైన పేర్కొన్న సెక్యూరిటీలు అమలుచేయుటకు SARFAESI చట్టం క్రింద దిగువసంతకందారుదు చర్యలు తీసుకొనబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించవలసింది ఏమనగా మమ్మల్ని సంప్రదించకుండా పైన సూచించిన సెక్యూరిటీలు వేలం, లీజు లేదా వేరే ఇతరత్రములుగా బదిలీచేయుట నుండి నిర్భంధించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ,
తేది: 26.01.2023.

సం/- ఆథీకృత అధికారి,
ఈడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు
నిందితుల ఆస్తులు ఈడి ఎటాచ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) దూకుడు పెంచింది. ఈ కేసులో నిందితుల ఆస్తులు అటాచ్ చేసింది. వ్యాపారవేత్త సమీర్ మహేంద్రు, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన విజయ్ నాయర్ ఆస్తులు అటాచ్ చేసింది. అలాగే దినేష్ అరోరా రెస్టారెంట్లను, అమిత్ అరోరా ఆస్తులను కూడా అటాచ్ చేసింది. సమీర్ మహేంద్రుకు చెందిన రూ.35 కోట్ల ఆస్తులను ఈడి అధికారులు అటాచ్ చేశారు. అలాగే అమిత్ అరోరాకు చెందిన రూ.7.68 కోట్లు, విజయ్ నాయర్‌కు చెందిన రూ.1.77 కోట్లు, దినేష్ అరోరాకు చెందిన రూ.3.18 కోట్లు, అరుణ్ పిళ్లైకి చెందిన రూ.2.25 కోట్లు, ఇండో స్పిరిట్‌కు చెందిన రూ.14.39 కోట్ల ఆస్తులను అటాచ్ చేశారు. కాగా ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో రూ.2,873 కోట్ల కుంభకోణం జరిగిందని, ఇప్పటి వరకు రూ. 76.54 కోట్ల నగదును పట్టుకున్నామని ఈడి అధికారులు వెల్లడించారు.

నిందితుల బెయిల్ పిటిషన్ల విచారణ

ఢిల్లీ మద్యం కుంభకోణంలో నిందితులు సమీర్ మహేంద్రుడు, విజయ్ నాయర్, అభిషేక్ బోయిన్ పల్లి, బినాయ్ బాబు, శరత్ చంద్రారెడ్డిలను బెయిల్ పిటిషన్లను సిబిఐ ప్రత్యేక కోర్టు విచారించింది. బుధవారం వాదనలు ముగిశాయి. నిందితుల బెయిల్ పై ఫిబ్రవరి 9న తీర్పు ఇవ్వనుంది.

తీస్తా సెతల్వాద్‌ను ఎందుకు జైల్లో పెట్టాలనుకుంటున్నారు..?

- **గుజరాత్ ప్రభుత్వం, సిబిఐలను ప్రశ్నించిన సుప్రీంకోర్టు**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్‌ను ఎందుకు జైల్లోకి పెట్టాలనుకుంటున్నారని గుజరాత్ ప్రభుత్వం, సిబిఐలను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. తమపై నమోదు చేసిన మూడు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా సెతల్వాద్, ఆనంద్, గుజరాత్ పోలీసులు, సిబిఐ దాఖలు చేసిన ఒక బ్యాచ్ పిటిషన్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ బివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది. సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్, ఆమె భర్త జావేద్ ఆనంద్‌లు ఏడేళ్లకు పైగా ముందస్తు బెయిల్‌పై బయటకు వచ్చిన తరువాత మళ్లీ ఎందుకు జైలుకు పంపాలనుకుంటున్నారని సిబిఐని, గుజరాత్ ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. "ఒకరిని ఎంతకాలం కస్టడీలో ఉంచగలరన్నది ప్రశ్న. ముందస్తు బెయిల్ మంజూరు చేసి ఏడేళ్లు గడిచాయి. మీరు ఆమెను తిరిగి కస్టడీకి పంపాలనుకుంటున్నారు" అని ధర్మాసనం పేర్కొంది. సిబిఐ, గుజరాత్ ప్రభుత్వం తరపు న్యాయవాది రజత్ నాయర్ వాదనలు వినిపిస్తూ కేసులకు సంబంధించి కొన్ని అదనపు అంశాలను కోర్టు ముందు ఉంచాల్సి ఉందని, అందువల్ల నాలుగు వారాల సమయం ఇవ్వాలని కోరారు. తీస్తా సెతల్వాద్, ఆమె భర్త జావేద్ ఆనంద్ తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్, న్యాయవాది అపర్ణా భట్ వాదనలు వినిపిస్తూ సిబిఐ అప్పీల్‌లో వచ్చిన ఒక ప్రక్రియలో ముందస్తు బెయిల్ మంజూరు అయిందని, ఆ తరువాత ఛార్జ్ షీట్ దాఖలు చేశారని తెలిపారు. ఆ తరువాత సాధారణ బెయిల్ మంజూరు అయిందని వివరించారు. సాధారణ బెయిల్ మంజూరు కావడం వల్ల, ముందస్తు బెయిల్‌పై దర్యాప్తు సంస్థ చేసిన అప్పీల్ మనుగడలో లేదని ఆయన అన్నారు.

రాణా అయ్యూబ్‌పై కేసు విచారణను 31కి వాయిదా వేయండి

- **యుపి కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశం**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జర్నలిస్టు రాణా అయ్యూబ్‌పై మనీలాండరింగ్ కేసులో విచారణను జనవరి 31 తరువాత ఏ రోజుకు అయినా వాయిదా వేయాలని ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ ప్రత్యేక కోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఘజియాబాద్ కోర్టు జారీ చేసిన సమన్లకు వ్యతిరేకంగా అయ్యూబ్ దాఖలు చేసిన పిటిషన్‌ను జనవరి 31న విచారించనున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ వి. రామసుబ్రమణియన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. "మేము ఈ కేసును జనవరి 31న విచారిస్తాం. ఈలోగా ఘజియాబాద్ ప్రత్యేక కోర్టు అవినీతి నిరోధక అంశంపై జనవరి 27న నిర్ణయించిన విచారణను జనవరి 31 తరువాత తేదీకి వాయిదా వేయాలని తెలిపింది. విచారణను ముగించలేనందున ఈ ఉత్తర్వు జారీ చేస్తున్నాం. సమయాభావం వల్ల తప్ప మెరిట్‌ల ఆధారంగా కాదు" అని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ ఫిర్యాదుకు సంబంధించి ఘజియాబాద్‌లోని ట్రయల్ కోర్టు అయ్యూబ్‌కు సమన్లు జారీ చేసింది. ఈ ఫిర్యాదు ముంబైలో తలెత్తినందున ఈడి ఢిల్లీ జోనల్ ఆఫీస్ ఈ విషయాన్ని విచారిస్తున్నందున ఈ అంశాన్ని విచారించే అధికారం యుపి కోర్టుకు లేదని వాదిస్తూ అయ్యూబ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

లక్ష్యాల పేరుతో వేధింపులు

- **ఎన్ఎఫ్‌పిఇ జిల్లా అధ్యక్షులు జ్యోతీశ్వరరావు**
- **పోస్టాఫీసు ఎదుట ఉద్యోగుల నిరసన**

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

దేశవ్యాప్తంగా కోటి కొత్త పోస్టల్ ఖాతాలను తెరవాలని, ఫిబ్రవరి 9, 10 తేదీల్లో 7.5 లక్షల కొత్త సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరవాలని లక్ష్యాలను నిర్దేశిస్తూ తపాలా శాఖ విడుదల చేసిన ఉత్తర్వులతో కిందిస్థాయి ఉద్యోగులు మానసిక వేదనకు గురవుతున్నారని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు జ్యోతీశ్వరరావు అన్నారు. దీన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు ప్రధాన కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్‌లో ఆన్‌లైన్ సేవలు ప్రారంభించి పదేళ్లు కావస్తున్నా, సరైన నెట్‌వర్క్ సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. దీంతో ఉద్యోగులు ప్రజానీకానికి మెరుగైన సేవలు అందించలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. దీనికితోడు అశాస్త్రీయమైన, ఆచరణ సాధ్యం కాని లక్ష్యాల పేరుతో ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. లక్ష్యాలు పూర్తి చేయని వారికి పనిష్మెంట్లను విధిస్తూ మానసికంగా వేధిస్తున్నారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి, రోజువారీ పోస్టాఫీసు కార్యకలాపాలకు సంబంధించిన నిధులు కొన్ని నెలలుగా మంజూరు చేయకుండా పోస్టల్ డైరెక్టరేట్ ఉన్నతాధికారులు తాత్సారం చేస్తున్నారని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులతో సంఘ నాయకులు చర్చించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆందోళన చేయాల్సి వస్తోందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బాబూరావు, రమేష్, రాంబాబు, గౌరీ, నారాయణరావు, పాత్రో, చంద్రకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు దోనుబాయి విద్యార్థి

ప్రజాశక్తి - సీతంపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

మండలంలోని దోనుబాయి బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థి సింహాద్రి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ అండర్-17 పోటీలు కర్నూలులో ఈనెల 24, 25 తేదీల్లో జరిగాయి. ఈ పోటీలకు శ్రీకాకుళం జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ టీము తరపున దోనుబాయి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో సింహాద్రి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీంతో ఐటిడిఎ పిఒ బి.నవ్య, డిడి బి.నగేష్, ఒఎస్‌డి ఎం.యుగంధర్, ఐటిడిఎ స్పోర్ట్స్ ఇంచార్జ్ ఎన్.జాకబ్ దయానంద్, ప్రధానోపాధ్యాయులు కొండగురు సుబ్బారావు, డిప్యూటీ వార్డెన్ వి.ఉత్తరరావును అభినందించారు.

ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుంటే ఉధృత పోరాటం

- **కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా వరద బాధితులకు న్యాయం చేయాలి**
- **సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్**

ప్రజాశక్తి- కూనవరం (అల్లూరి సీతారామరాజు జిల్లా)

పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తక్షణమే ఇవ్వాలని, లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ హెచ్చరించారు. కూనవరంలోని మార్త శ్రీరామ్మూర్తి భవన్‌లో కొమరం పెంటయ్య అధ్యక్షతన బుధవారం జరిగిన సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశంలో కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్వసితుల పట్ల నిర్లక్ష్య ధోరణితో, మోస పూరితంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపు, కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా గతేడాది జులైలో వచ్చిన వరదలను అంచనా వేసి, వాటికి అనుగుణంగా రాబోయే బడ్జెట్‌లో ప్రతి నిర్వసితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ప్యాకేజీ ఇచ్చిన భూములకు రూ.5లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ ఎవరికీ ఇవ్వక పోవడం ప్రభుత్వ మోసపూరిత మాటలకు నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, మండల కమిటీ సభ్యులు కుంజా రాధ, జ్యోతి, బొర్రయ్య, సుబ్బయ్య, శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, సర్పంచ్ సోదే శంకర్, ఎంపీటీసీ అమ్మాజీ పాల్గొన్నారు.

సీలేరు కాంప్లెక్స్ అభివృద్ధికి నిధులు సాధిస్తాం

- **చీఫ్ ఇంజినీర్ బొడ్డు శ్రీధర్**

ప్రజాశక్తి- సీలేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)


మెయిన్ కంట్రోల్ రూమ్‌లో ప్యానల్ బోర్డులను పరిశీలిస్తున్న శ్రీధర్

సీలేరు కాంప్లెక్స్‌లో అభివృద్ధి పనులకు జెన్కో యాజమాన్యంతో పోరాడి నిధులు సాధించుకుంటామని ఎపి జెన్కో సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ బొడ్డు శ్రీధర్ తెలిపారు. కార్మికులు సంక్షేమ గురించి కషి చేస్తానని చెప్పారు. సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్‌గా ఈనెల 23న బాధ్యతలు చేపట్టిన శ్రీధర్ బుధవారం స్థానిక జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకున్న పరిజ్ఞానం, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సీలేరులో 9 యూనిట్లతో 1350 మెగావాట్ల సామర్థ్యం గల పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నెలకొల్పడానికి ఉన్నత అధికారులు సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్‌గా నియమించినట్లు వెల్లడించారు. ఏపీ జెన్కో శ్రీశైలం హైడల్ ప్రాజెక్ట్ లెఫ్ట్ రైట్ బ్యాంకులో 12 సంవత్సరాలపైనే ఏడిఈగా, డిఈగా విధులు నిర్వర్తించినట్లు చెప్పారు. విజయవాడ విద్యుత్ సౌద హెడ్ క్వార్టర్‌లో చీఫ్ జనరల్ మేనేజర్ ఏడీఎంగా పని చేసినట్లు తెలిపారు. సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో 5, 6 యూనిట్లు నూతనంగా నెలకొల్పబోయే పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ఎప్పుడో పూర్తయిందని పేర్కొన్నారు. యూనిట్లు నెలకొల్పే ప్రదేశంలో క్లీనింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, యూనిట్ నిర్మాణం పనులు కంపెనీకి అప్పగించారని చెప్పారు.

జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన చీఫ్ ఇంజనీరు

స్థానిక జల విద్యుత్ కేంద్రాన్ని బుధవారం చీఫ్ ఇంజనీరు శ్రీధర్ సందర్శించారు. ఎస్ఇ సివిల్ కెకెవి.ప్రశాంత్ కుమార్, ఈఈలు జాకీర్ హుస్సేన్ లక్ష్మీనారాయణ, కార్మిక సంఘ నాయకులు వై.దారరాజు, ఇవివి సత్యనారాయణ, నాగరాజు తదితరులు చీఫ్ ఇంజనీర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెన్కో ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, కార్మికులతో జల విద్యుత్ కేంద్రంలో సమావేశమయ్యారు. ఈఈ లక్ష్మీనారాయణ జల విద్యుత్ కేంద్రంలో ఇటీవల జరిగిన పలు అభివృద్ధి పనుల గురించి చీఫ్ ఇంజనీర్‌కు వివరించారు. ఇంజనీర్లు, కార్మికుల సమస్యలను చీఫ్ ఇంజనీర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులకు హాజరవుతూ హెల్మెట్, ఐడి కార్డ్, యూనిఫారం తూచా తప్పక పాటించాలని ఆదేశించారు. అనంతరం జల విద్యుత్ కేంద్రంలో ఉన్న నాలుగు యూనిట్లు పనితీరును పరిశీలించారు. రెగ్యులేటరీ డ్యాం, మెయిన్ డ్యాం, ఇంటేక్ డ్యాంలో నీటి నిల్వలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్యాం అండ్ పవర్ హౌస్ ఏడిఈ అప్పలనాయుడు, ఏఈ క్యాంపు సురేష్, మోతుగూడెం ఈఈ బాబురావు, ఎలక్ట్రికల్ ఏడిఈలు జె.సత్యనారాయణ వి.సూర్య కుమార్, మెకానికల్ ఏడిఈ బి.క్రాంతి, ఏఈలు రమేష్, సీతారాం, నాగబాబు, ఇంజనీర్లు, కార్మికులు పాల్గొన్నారు.

Piramal
Capital & Housing Finance

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN : L65910MH1984PLC032639

రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి బిల్డింగ్, పిరమల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070-టి+91 22 3802 4000.
బ్రాంచ్ కార్యాలయం: 7-1-615, 616 & 617/ఎ, ఇమేజ్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ.
సంప్రదించు వ్యక్తి: 1. దుర్గ విజయ ప్రసాద్ వానచర్లల్ల-9493330003, 2. ఎల్.రమణ రావు: 9849271633, 3. విశాల్ కెటెలె-9584966653,

ఇ- వేలం అమ్మకపు ప్రకటన- తాజా అమ్మకం

రుణగ్రహీత/ల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002** క్రింద **పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో డిహెచ్ఎఫ్ఎల్‌గా తెలిసినది)** యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్ యొక్క స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా భౌతిక స్వాధీనంలోని దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి యొక్క కొనుగోలు కొరకు సీల్డు కవర్లలో **"ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ప్రతిపాదికన"** క్రింది సంతకందారుడు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

లోన్ కోడ్/ బ్రాంచ్/ రుణగ్రహీత(ల)/ సహరుణగ్రహీత(ల)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది& మొత్తం	ఆస్తి వివరణ ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు (ఈఎండి) (అర్‌పిలో 10%)	బాకీపడిన మొత్తం (01-12-2022)
లోన్ కోడ్ నం.00006524, విజయవాడ (బ్రాంచి), దుర్గా చింతలచెరువు (రుణగ్రహీత), సునిల్ చింతలచెరువు (సహ-రుణగ్రహీత-1)	తేది: 26.07.2019, రూ.25,68,572/- (రూపాయలు ఇరువై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వంద డెబ్బై రెండు మాత్రమే)	రామాలయం వీధి, తాడిగడప (గ్రా), పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, విజయవాడ, కృష్ణ, ఆం.ప్ర. 520008 వద్ద సద్గురు టవర్స్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-203 విస్తీర్ణం కలిగియున్న ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.203 & ఫ్లాట్ నం.204 మధ్య ఉమ్మడి గోడ, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్& మెట్లు	రూ-21,30,000/- (రూ. ఇరువై ఒక లక్షల ముప్పై వేలు మాత్రమే)	రూ-2,13,000/-0 (రూ. రెండు లక్షల పదమూడు వేలు మాత్రమే)	రూ-41,94,480.40పై.లు (రూ. నలభై ఒక్క లక్షల తొంభై నాలుగు వేల నాలుగు వందల ఎనభై మరియు నలభై పైసలు మాత్రమే)
లోన్ కోడ్ నం.00001471, గుంటూరు (బ్రాంచి), అబ్దుల్ రహమాన్ షేక్ (రుణగ్రహీత), జరీనా షేక్ (సహరుణగ్రహీతా1)	తేది: 19.12.2019, రూ.27,68,043/-, (రూపాయలు ఇరువై ఏడు లక్షల అరవై ఎనిమిది వేల నలభై మూడు మాత్రమే)	శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ, అమరావతి రోడ్, ల్యాం సెంటర్ దగ్గర, ల్యాం పంచాయత్, తాడికొండ మం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522034 వద్ద డోర్ నం.125, రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం316, విస్తీర్ణంపు ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఒపెను టు స్కై, దక్షిణం: లిఫ్టు& ఒపెను టు స్కై, తూర్పు: ఉమ్మడి కారిడారు, పడమర: ఒపెను టు స్కై.	రూ-.22,40,000/- (రూ. ఇరువై రెండు లక్షల నలభై వేలు మాత్రమే)	రూ-2,24,000/- (రూ. రెండు లక్షల ఇరువై నాలుగు వేలు మాత్రమే)	రూ-42,13,661.86పై.లు (రూ. నలభై రెండు లక్షల పదమూడు వేల ఆరు వందల అరవై ఒకటి మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)
లోన్ కోడ్ నం.00001469, గుంటూరు (బ్రాంచి), ఖలీల్ షేక్ (రుణగ్రహీత), ఆసియా షేక్ (సహరుణగ్రహీతా1)	తేది: 19.12.2019, రూ.27,89,571/-, (రూపాయలు ఇరువై ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై ఒకటి మాత్రమే)	శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ, అమరావతి రోడ్, ల్యామ్ సెంటర్ దగ్గర, ల్యాం పంచాయతు, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆం.ప్ర.-522034 వద్ద డోరు నం.125, నాల్గవ అంతస్తు, ఫ్లాటు నం.508, విస్తీర్ణం కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఒపెను టు స్కై, దక్షిణం: ఒపెను టు స్కై, తూర్పు: ఒపెను టు స్కై. పడమర: ఉమ్మడి కారిడారు.	రూ-.22,00,000/- (రూ. ఇరువై రెండు లక్షలు మాత్రమే)	రూ-2,20,000/- (రూ. రెండు లక్షల ఇరువై వేలు మాత్రమే)	రూ-42,50,098.20పైలు (రూ. నలభై రెండు లక్షల యాభై వేల తొంభై ఎనిమిది మరియు ఇరువై పైసలు మాత్రమే)
లోన్ కోడ్ నం.00005624, విజయవాడ (బ్రాంచి), ఉషా కిరణ్ కోక (రుణగ్రహీత), వెంకట నాగ మహేశ్ కోక (సహరుణగ్రహీత-1)	తేది:22.05.2021, రూ.24,69,453/-, (రూపాయలు ఇరువై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల యాభై మూడు మాత్రమే)	కొక్కువారి స్ట్రీటు, షాదిఖానా రోడ్డు ఏరియా, అప్పర లాడ్జి వెనుకవైపు ఏరియా, ఇంగ్లీష్/-పల్లెం, మచిలీపట్నం, క్రిష్ణ, ఆం.ప్ర.-521001 వద్ద వారు నం.18, డోరు నం.18/299, విస్తీర్ణం కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం, సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల డోరు నం.18/278 & ఇతరుల ఇల్లు, దక్షిణం: ఇతరుల ఇల్లు & డోరు నం.18/299పార్టు, తూర్పు: ధాతల ల్యాండు లాక్డు ఆస్తి, పడమర: రోడ్డు& కె.ఎను.ఎసు.ఎసు.రావు ఇల్లు.	రూ-33,60,000/- (రూ. ముప్పై మూడు లక్షల అరవై వేలు మాత్రమే)	రూ-3,36,000/- (రూ. మూడు లక్షల ముప్పై ఆరు వేలు మాత్రమే)	రూ-32,49,250.26పైలు (రూ. ముప్పై రెండు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల యాభై మరియు ఇరువై ఆరు పైసలు మాత్రమే)
లోన్ కోడ్ నం.00000750, గుంటూరు (బ్రాంచి), బాలాజీ వంగరు (రుణగ్రహీత), మావూరి లెనిన్ బాబు (సహ-రుణగ్రహీత-1)	తేది: 26.07.2019, రూ.46,57,924/- (రూపాయలు నలభై ఆరు లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల ఇరువై నాలుగు మాత్రమే)	ఎనుసిసి ఆఫీసు దగ్గర, 8వ లేను, శ్యామల నగరు, గుంటూరు సిటీ, గుంటూరు, ఆం.ప్ర.-522006 వద్ద డోరు నం.223, లక్ష్మినివాసం, గ్రౌండు ఫ్లోరు, ఫ్లాటు నం.106, విస్తీర్ణం కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఒపెను టు స్కై, దక్షిణం: లిఫ్టు& ఒపెన్ టు స్కై, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్	రూ-42,60,000/- (రూ. నలభై రెండు లక్షల అరవై వేలు మాత్రమే)	రూ-4,26,000/- (రూ. నాలుగు లక్షల ఇరువై ఆరు వేలు మాత్రమే)	రూ-70,45,465.42పైలు (రూ.డెబ్బై లక్షల నలభై ఐదు వేల నాలుగు వందల అరవై ఐదు మరియు నలభై రెండు పైసలు మాత్రమే)

ఇ-వేలంతేది: 27-02-2023, ఉ॥11.00గం.ల నుండి మ.2.00గం.ల వరకు (ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 25.02.2023, సా.4.00గం.లకు ముందు.

వేలం యొక్క నియమ నిబంధనలు:

దిగువ వివరించినట్లుగా నియమాలు& నిబంధనల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది.

1. ఆస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.
2. సింగిల్ బిడ్డరు విషయంలో, బిడ్డరు/కొనుగోలుదారు తమ బిడ్‌ను 3 కోట్ల ఆర్‌పి కొరకు రూ.10,000/-లు మరియు 3 కోట్లకు మించిన (ఆస్తి రిజర్వుధర ఆర్‌పి) కొరకు కనీస పెంపుదల రూ.1,00,000/-తో నిర్వహించవలెను.
3. వేలం/బిడ్డింగ్ సర్వీస్ ప్రొవైడర్ అనగా., కంపెనీ పేరు: మెసర్స్ 4క్లోజర్, ప్రతినిధి పేరు: శ్రీమతి రేఖా కిరణ్, సంప్రదించాల్సిన నంబరు: 8142000030, సైటు: https://bankauctions.in ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా ను సంప్రదించవలెను.
4. ఇందు పై షెడ్యూలులో సెక్యూర్డ్ అసెట్స్ యొక్క సరైన వివరాలతోసహా జాగ్రత్తలు తీసుకోవలెను. ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పుఒప్పులకు అధీకృత అధికారి జవాబుదారు కారు.
5. ఇ-వేలం అమ్మకం ప్రక్రియల్లో పాల్గొనుటలో మరియు వారి బిడ్స్‌ను సమర్పించుటకు ముందు ఇ-వేలం అమ్మకం కొరకు నియమాలు& నిబంధనల వివరాల కొరకు పోర్టల్ https://bankauctions.in ద్వారా ముందుకుసాగవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు ఇందు పేర్కొన్నట్లుగా పై ఆస్తిగా సంబంధిత ఆస్తి కొరకు సదరు అధీకృత అధికారిని సంప్రదించగలరు.
6. వేలం అనునది రిజర్వు ధరకు పై బడి ఒక ఇంక్రిమెంట్‌గా ప్రారంభమగును మరియు బిడ్డరుదారులు ఇందు పై చూపినట్లుగా కనీస పెంపుదల వారి ఆఫర్‌ను మెరుగుపరుచుకోవటం ద్వారా తమంతట తాముగా బిడ్‌ను మెరుగుపరుచుకోవచ్చును.
7. కెవైసి అనగా., ఎ) ఆసక్తిగల బిడ్డరుదారుల ఫోటోగ్రాఫ్ మరియు నివాస చిరునామా మరియు పాన్ కార్డు కలిగియున్న గుర్తింపు కార్డు యొక్క స్వంత ధృవీకరణ నిజప్రతిని, భారత ప్రభుత్వంచే జారీచేయబడిన పత్రం ఒరిజినల్ కాపీని సంబంధిత అధీకృత అధికారి ద్వారా వెరిఫికేషన్ కొరకు అందుబాటులో ఉంచుకోవలెను. బి) ఆసక్తిగల బిడ్డరుదారుల మొబైల్ నంబరు మరియు ఇ-మెయిల్ చిరునామాతోపాటు నిర్ణీత టెండరు ఫారాలలో పూర్తిగా పూరించిన టెండరు/ సీల్డ్ బిడ్/ఆఫర్ బిడ్‌తోపాటు **"పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున సంబంధిత బ్రాంచికి 25.02.2023న లేదా ముందుగా, సా.4:00గం.లకు ముందు ధరావత్తులో 10% (ఇఎండి) యొక్క డి.డి.ని డిపాజిట్‌చేయవలెను.
8. లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను నెలకొల్పుట, అప్‌లోడింగ్ డేటా, బిడ్ దాఖలు, ఇ-బిడ్డింగ్ ప్రక్రియలో శిక్షణ మొ॥వాటిలో కావలసిన సహాయ సహకారాల కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు, సంప్రదించండి: **శ్రీ రేఖా కిరణ్; సంప్రదించాల్సిన నంబరు: 8142000030.** హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: https://bankauctions.in మరియు ఏవేని ఆస్తికి సంబంధించిన విచారణల కొరకు : పిసిహెచ్ఎఫ్ఎల్, అధీకృత అధికారి-**దుర్గ విజయ ప్రసాద్ వానచర్ల-9493330003** ని ఏదేని పనిదినముల్లో పనివేళల్లో సంప్రదించవచ్చును.
9. సంబంధిత ఏదేని ఉన్నత న్యాయస్థానం ద్వారా అమ్మకం లేదా రికవరీ ప్రొసిడింగ్ ఉన్న విషయంలో, ఏదేని తదుపరి నోటీసు ఇవ్వకుండానే అట్టి ఉత్తర్వు అనుసరించి వేలం వాయిదావేయుట/రద్దుచేయుట జరుగుతుంది మరియు అమ్మకంకు సంబంధించి వ్యక్తులు అట్టి వాయిదాలు/రద్దు మొ॥వాటిపై ఏదేని క్లెయింలు, నష్టపరిహారం లేదా ఖర్చులుకు హక్కులు కలిగియుండరు.
10. వాలిడ్ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ మరియు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా ధరావత్తు చెల్లించిన ఆమోదం కలిగియున్న అట్టి బిడ్డరుదారులు మాత్రమే ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు అనుమతించబడుదురు. అధీకృత అధికారి ఏదేని లేదా అన్ని బిడ్లను ఆమోదించు లేదా తిరస్కరించు అధికారాలను కలిగియుంటారు. తదుపరి, అధీకృత అధికారి ఏదేని కారణం చూపకుండానే వేలం ముగింపుకు ముందు ఏసమయమునైనా వేలంను వాయిదావేయు లేదా రద్దుచేయు లేదా నిలిపివేయు లేదా కొనసాగించపోవు లేదా వేలం నియమాలను మార్చు హక్కులను కలిగియుంటారు మరియు ఈ విషయంలో అతని నిర్ణయమే తుది నిర్ణయం.
11. గెలుపొందిన బిడ్డరుదారు పై క్లాజ్ 7లో సూచించిన విధానంలో అతని /ఆమె పేరున బిడ్ నాకింగ్ డౌన్ నుండి వెంటనే 24గంటల్లోగా (ఇప్పటికే చెల్లించిన ధరావత్తుతో కలిపి) కొనుగోలుచేసిన మొత్తాలలో 25%ను చెల్లించవలసి ఉంటుంది. కొనుగోలుచేసిన ధరలో మిగతా మొత్తాలను వారికి అమ్మకం ఆమోదించిన సమాచారం ఇచ్చిన 15 రోజుల్లోగా పై క్లాజ్ 7లో నిర్దేశించినట్లు దానిని చెల్లించవలెను. డిఫాల్టి విషయంలో, అప్పటి వరకు చెల్లించబడిన ధరావత్తుతో సహా అన్ని మొత్తాలు జప్తుచేయుట జరుగుతుంది.
12. అమ్మకం ధరలో కేవలం 25% మిగ్రే డిపాజిట్ చెల్లించినట్లైతే, గెలుపొందిన బిడ్డరుదారుగా అతని పేరున అమ్మకం ఆమోదం పొందుటకు అర్హత కలిగియుండరు. అమ్మకం అనునది ఇ-వేలంకు వర్తించబడు నియమాలు& నిబంధనల ప్రాతిపదికన ఉంటుంది మరియు ఈ విషయంలో సెక్యూర్డ్ క్రెడిటర్‌చే ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది.
13. గెలుపొందని బిడ్డరుదారులకు ఇ-వేలం అమ్మకం ప్రక్రియ ముగింపు నుండి 3వ రోజున ధరావత్తు (వడ్డీలేకుండా) తిరిగి ఇచ్చివేయబడుతుంది.
14. ఇవేలం సమయంన, వేలం ముగింపు సమయంకు చివరి 5 నిమిషాల్లో వేలం వేయబడినచో, ముగింపు సమయం ఆటోమేటిక్‌గా మరో 5 నిమిషాలు పొడిగించబడుతుంది.
15. అమ్మకం అనునది పిసిహెచ్ఎఫ్ఎల్ వారి తుది నిర్ణయిం ప్రాతిపదికన ఉంటుంది. ఒకవేళ రుణగ్రహీత/హామీదారులు పూర్తి బకాయిని వేలం తేదీకి ముందు పిసిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించినట్లైతే, అప్పుడు వేలం అమ్మకం అనునది, పిసిహెచ్ఎఫ్ఎల్ నిర్ణయంపై రదుద్దచేయబడుతుంది.
16. రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీ, పన్నులు మొ॥వంటితోసహా అన్ని చట్టబద్ద బకాయిలు / అటెండెన్స్ చార్జీలు/ఇతర బకాయిలును కొనుగోలుదారుడు మాత్రమే భరించవలసి ఉంటుంది.
17. దాఖలుచేసిన బిడ్‌లో ఏదైతే పేరు ఉంటుందో అదే పేరున గరిష్ట గెలుపొందిన బిడ్డరుదారుగా అమ్మకం సర్టిఫికేట్ జారీచేయబడుతుంది.
18. ఆస్తి "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికిన ఇవేలం వేయబడు ఆస్తులకు సంబంధించి ఏవేని చార్జీలు, భారాలు, రుణభారాలు, లేదా ప్రభుత్వంకు లేదా ఏదేని ఇతర సంస్థకు ఏవేని ఇతర బాకీలుకు అధీకృత అధికారి లేదా పిసిహెచ్ఎఫ్ఎల్ బాధ్యులుకారు. ఆసక్తిగల బిడ్డరుదారు బిడ్ దాఖలుచేయుటకు ముందు ఆస్తి పన్ను, విద్యుత్ బకాయిలు మొ॥వాటి చట్టబద్ద బకాయిలుతోసహా ఆస్తికి సంబంధించి ఇతర రెవెన్యూ రికార్డులు మరియు సెర్చ్ ఫలితాలు, రుణభారాలు కు సంబంధించి వారు స్వంతంగా స్వతంత్ర విచారణ జరుపుకోవలెను మరియు తమంతట తాముగా సంతృప్తిచెందవలెను.
19. పై పేర్కొన్నట్లు ఆస్తులను 25.02.2023కు ముందు ఏదేని పనిదినమున ఉ.11గం.ల నుండి సా.3గం.ల వరకు, సంబంధిత బ్రాంచి మేనేజర్ లేదా అధీకృత అధికారి లేదా ఈ నిమిత్తం ఎంపికచేసిన ఏదేని ఇతర అధికారిని ముందస్తు అనుమతితో ఆసక్తిగల బిడ్డరుదారులు పరిశీలించుకోవచ్చును.
20. పిసిహెచ్ఎఫ్ఎల్ ఏ కారణం చూపకనే ఏదేని లేదా అన్ని బిడ్డను లేదా ఆఫర్లను ఆమోదించు/తిరస్కరించు లేదా అమ్మకంను రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు.
21. ప్రచురించబడుతున్న ఈ తెలుగు అనువాద ప్రకటనలో ఏవేని తప్పులు దొర్లినట్లైతే, ఆంగ్ల వర్షన్ ప్రతిని లెక్కలోకి తీసుకోబడతుంది. తుది నిమిషాలు మరియు క్షనాల్లో బిడ్డింగ్‌చేయుట వెండర్ భాధ్యత పైననే ఏవేని లోపాలు/ల్యాప్స్ (పవర్ ఫేయిలూర్, ఇంటర్నెట్ ఫేయిలూర్ మొ॥వాటికి) సర్వీస్ ప్రొవైడర్ కాని పిసిహెచ్ఎఫ్ఎల్ కాని బాధ్యులు కారు. అట్టి పరిస్తితులను నివారించుట కొరకు బిడ్డరుదారులు బ్యాక్‌అప్ పవర్ సప్లై మొ॥వంటి అవసరమైన ఏర్పాట్లన్నింటిని చేసుకోవలసిందిగా మరియు విజయవంతంగా వేలంలో పాల్గొనవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది.
22. రూ.50 లక్షలు లేదా ఎక్కువగా అట్టి పరిణించిన మొత్తాలు క్రెడిట్‌చేసిన లేదా చెల్లించిన అట్టి సరాసరి మొత్తాలు ఉన్నట్లైతే, సెక్షన్ 194-1-ఎ క్రింద వర్తించునట్లుగా 1% టిడిఎస్‌ను గెలుపొందిన బిడ్డరుదారు చెల్లించవలసి ఉంటుంది. టిడిఎస్‌ను తప్పనిసరిగా ఫారం 16బిలో జారీచేయబడిన టిడిఎస్ సర్టిఫికేట్ & ఫారం 26క్యూబి నింపుట ద్వారా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించవలెను. కొనుగోలుదారు ఇ-వేలం యొక్క 15 రోజుల్లోగా ప్రభుత్వ ఖాతాలోకి ఆదాయపన్ను డిపాజిట్‌చేసిన రుజువును సమర్పించవలెను.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారులకు షార్ఫసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన

వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతోసహా పూర్తి గా సెక్షన్ 13(2) నోటీసులో పేర్కొన్నట్లుగా పూర్తి బకాయిని చెల్లించవలసిందిగా పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఆస్తి వేలంచేయబడుతుంది మరియు మిగతా బకాయిల కొరకు రుణగ్రహీత / హామీదారు నుండి వడ్డీ& ఖర్చులు ఏవేని ఉన్నట్లైతే వారి నుండే వసూలుచేయబడుతుంది.

తేది: 26.01. 2023
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/-అధీకృత అధికారి
పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

యువ కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - యడ్లపాడు (పల్నాడు జిల్లా)

అప్పులబాధతో యువ కౌలురైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కారుచోలలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అంబడపూడి వెంకటరత్నం (33) గత కొన్నేళ్లుగా ఆరు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. పత్తి, మిర్చి పంటలు సాగుచేసేవారు. ఈ ఏడాది రెండు ఎకరాల్లో మిర్చి, నాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేశారు. వర్షాలకు పత్తి దెబ్బతినడంతో దాన్ని పీకేసి శనగా సాగు చేశారు. అయినా దిగుబడులు సరిగా రాకపోవడంతో పంట పెట్టుబడి ఖర్చులైనా రాని పరిస్థితి నెలకొంది. దీనికితోడు మూడేళ్లుగా వరుస నష్టాలతో రూ.20 లక్షల వరకూ అప్పులయ్యాయి. ఈనేపథ్యంలో తన పొలంలోనే గడ్డి మందు తాగారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయనను స్థానికులు గమనించి జిజిహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. వెంకటరత్నంకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

అమ్మో పెద్దపులి..

ప్రజాశక్తి-అర్ధవీడు (ప్రకాశం జిల్లా)

ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలంలోని మాగుటూరు, కాకర్ల, వెలగలపాయ గ్రామాల సమీపంలో పెద్దపులి సంచరిస్తుండడంతో ఆయా గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇప్పటికే ఒక ఆవును చంపి తిన్న పులి వెలగలపాయ గ్రామంలో మంగళవారం మరో ఎద్దుపై దాడి చేసి గాయపరిచింది. రైతులు కేకలు వేయడంతో పెద్దపులి అటవీ ప్రాంతంలోకి పారిపోయింది. దీంతో మూడు గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా జీవిస్తున్నారు.

'జై బాబు' అనడమే పవన్ రాజకీయం : మంత్రి మేరుగ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'జై బాబు' అంటూ టిడిపికి జైకొట్టడమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు తెలిసిన రాజకీయమని, రాష్ట్రంలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం ఆయన చేయడం లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్‌సిఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులను చంద్రబాబునాయుడు పక్కదారి పట్టించినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్‌కమిషన్‌ను రద్దు చేశాక బడ్జెట్‌లలో కేటాయింపుల పద్ధతే మారిందనే అంశాన్ని పవన్ విస్మరిస్తున్నారని తెలిపారు.

గోదావరిలో డ్రెడ్జింగ్ ఎప్పుడు?

- నదిలో పేరుకుపోయిన ఇసుక మేటలు
- నీటి నిల్వ సామర్థ్యంపై ప్రభావం
- ఆందోళనలో డెల్టా రైతులు

గోదావరి నదిలో ఇసుక మేటలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరిలో డ్రెడ్జింగ్ పనులు ప్రశ్నార్థకంగా మారాయి. 2015 తర్వాత నుంచి ఈ పనులను నిర్వహించలేదు. గతేడాది అగ్రిమెంట్ జరిగినా పనులు ప్రారంభంలో తాత్సారం జరుగుతోంది. ఉమ్మడి గోదావరి జిల్లాలో గోదావరి డెల్టా కింద పది లక్షలు ఎకరాల ఆయకట్టు ఉంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి ఈ భూములకు సాగునీరు అందుతుంది. బ్యారేజీ ఎగువన నీటి నిల్వల ఆధారంగా సాగునీటి సరఫరా ఉంటుంది. ఎగువన నీటి నిల్వలు పెరగాలంటే నదిలో పేరుకుపోయిన ఇసుక మేటలను ఏటా తొలగించాల్సి ఉంటుంది. ఈ పని సరిగా జరగట్లేదు. ఫలితంగా నీటి నిల్వలు తగ్గుతున్నాయి. బ్యారేజీ ఎగువ భాగంలో ఇసుక మేటలు తొలగిస్తే అఖండ గోదావరి పాండ్ లెవల్ పెరుగుతుందని రైతులు, రైతు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. కొన్నేళ్లుగా డ్రెడ్జింగ్ పనులు నిర్వహించకపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం క్రమంగా తగ్గిపోతోంది. కాటన్ బ్యారేజీ పాండ్ లెవల్ సాధారణ సామర్థ్యం మూడు టిఎంసిలు. ప్రస్తుతం 1.5 టిఎంసిలకే పరిమితమవుతోందని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. వేసవి రాకముందే నదిలో ఇసుక మేటలు ఇప్పటికే దర్శనమిస్తున్నాయి. ఏటా ఖరీఫ్‌కు ఇబ్బంది లేకుండా సాగునీరు లభిస్తున్నప్పటికీ రబీకి నీటి ఎద్దడి తప్పడం లేదు. రబీ చివరి దశలో సీలేరు జలాలే దిక్కవుతున్నాయి. కొన్నిసార్లు సీలేరులోనూ నీటి నిల్వలు అడుగంటడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

డ్రెడ్జింగ్ పనులకు ముహూర్తమెప్పుడు?

గోదావరి నీటి ప్రవాహానికి అంతరాయం కలిగిస్తున్న ఇసుక మేటలు, దిబ్బలను గుర్తించి డ్రెడ్జింగ్ కోసం అధికారులు నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. అనంతరం టెండర్ల దశ పూర్తి చేసి డ్రెడ్జింగ్ పనులు నిర్వహించేందుకు సుమారు రూ.272 కోట్లతో 2022 సెప్టెంబరులో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీతో ఒప్పందం జరిగింది. కాటన్ బ్యారేజీ ముందు భాగం నుంచి ఎడమ గట్టు వైపు రూ.144.23 కోట్లు, నదిలో బ్యారేజీ ఫోర్ షోర్ నుంచి రూ.128.13 కోట్లతో డీ సిల్టింగ్ చేపట్టాల్సి ఉంది. సుమారు రెండు కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వాల్సి ఉంటుంది. ఏటా ఆగస్టు నుంచి అక్టోబరు వరకూ దశల వారీగా గోదావరికి వరదలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పూడికతీత పనులు జులై నాటికి పూర్తి చేయాల్సి ఉంది. అగ్రిమెంట్ జరిగి నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు.

చివరిసారిగా 2015లో పూడిక తీత

కాటన్ బ్యారేజీ ఎగువన 2015లో చివరిసారిగా పూడికతీత పనులు జరిగాయి. దాదాపు 20 మేటలు, ఇసుక దిబ్బలు తొలగించారు. రూ.16.52 కోట్ల అంచనా వ్యయంతో ఈ డ్రెడ్జింగ్ పనులను అప్పట్లో నిర్వహించారు. డ్రెడ్జింగ్ ద్వారా సేకరించిన ఇసుకను పర్యాటక ప్రాజెక్టు అవసరాల నిమిత్తం పిచ్చుకలంక ప్రాంతాన్ని ఎత్తు చేసేందుకు ఉపయోగించారు. దాదాపు ఏడేళ్లు గడుస్తున్నా మళ్లీ డ్రెడ్జింగ్ పనులు చేపట్టలేదు. గడిచిన ఏడేళ్లలో గోదావరికి భారీ వరదలు వచ్చాయి. 2022 అక్టోబరులో గరిష్ట స్థాయిలో 22 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. దీంతో, బ్యారేజీ ఎగువన ఇసుక మేటలు, మట్టి దిబ్బలు ఏర్పడ్డాయి.

ఫిబ్రవరిలో పనులు ప్రారంభం

గోదావరిలో పూడికతీత పనులు ఫిబ్రవరిలో ప్రారంభం కానున్నాయి. రూ.272 కోట్ల వ్యయంతో సెప్టెంబరులో అగ్రిమెంట్ జరిగింది. జనవరి 15 తర్వాత పనులు ప్రారంభం కావాల్సి ఉంది. త్వరితగతిన ప్రారంభించి నిర్దేశిత కాలంలోపు పూర్తి చేయాలని ఆదేశించాం. పూడిక తీత పనుల వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగే అవకాశం ఉంది.

- జి. శ్రీనివాసరావు, ఎస్ఇ, జలవనరుల శాఖ, తూర్పు గోదావరి జిల్లా

బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడికి ఉరి శిక్ష

- ఘటన జరిగిన 18 నెలల్లో తీర్పు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఏడేళ్ల చిన్నారిపై అత్యాచారం, అనంతరం హత్య కేసులో నిందితుడికి ఉరి శిక్ష విధిస్తూ.. ప్రకాశం జిల్లా ప్రత్యేక కోర్టు బుధవారం తీర్పునిచ్చింది. కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే.. 2021 జులై 8న గిద్దలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబవరం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ కుమార్తె (7) తోటి ఆడపిల్లలతో కలిసి ఆడుకోవడానికి వెళ్లి.. రాత్రయినా తిరిగి రాలేదు. తల్లిదండ్రులు పరిసరాల్లో వెతికినా కనిపించలేదు. దీంతో చిన్నారి తల్లిదండ్రులు గిద్దలూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గిద్దలూరు సిఐ ఫిరోజ్ తన సిబ్బందితో చిన్నారి వివరాలు సేకరించి గాలించగా గ్రామ శివారులోని డ్రయినేజీ కాల్వలో ప్లాస్టిక్ సంచిలో చిన్నారి మతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై గిద్దలూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. పోలీసుల విచారణలో బాలికకు దగ్గరి బంధువైన అదే గ్రామానికి చెందిన 30 ఏళ్ల సిద్ధయ్యను నిందితుడిగా గుర్తించారు. చిన్నారి కనిపించకుండా పోయిన రోజు నుంచే ఇతనూ గ్రామం విడిచి వెళ్లిపోవడంతో ఈ నేరంలో సిద్ధయ్య పాత్రపై అనుమానం వచ్చి సిఐ ఒంగోలు నుంచి క్లూస్ టీమ్‌ను పిలిపించి.. విచారించగా.. అతడే నిందితుడిగా తేలింది. దిశ డిఎస్‌పి ధనుంజయుడు కేసు తదుపరి దర్యాప్తును చేపట్టి 48 గంటల్లో సిద్ధయ్యను అరెస్టు చేశారు. చిన్నారికి డబ్బు ఆశ చూపి.. ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డానని సిద్ధయ్య ఒప్పుకున్నాడు. బయటకు పొక్కితే అరెస్టు అవుతానని భావించి.. చిన్నారిని హత్య చేశానని చెప్పాడు. చిన్నారి మతదేహాన్ని ప్లాస్టిక్ సంచిలో చుట్టి సైకిల్‌పై తీసుకెళ్లి గ్రామ శివారులోని డ్రయినేజీ కాల్వ పొదల్లో పడేసి పారిపోయినట్లు తెలిపాడు. అతనిపై పోలీసులు పోక్సో చట్టం-2012 కింద కేసు నమోదు చేసి.. ప్రకాశం జిల్లా ప్రత్యేక కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. 18 నెలల వ్యవధిలో కేసు పూర్వాపరాలను పరిశీలించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సోమశేఖర్ నిందితుడికి ఉరి శిక్ష విధించారు.

ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న డిఆర్ఎం అనుప్ సత్పతి

పేదల పక్షాన నిలిచిన నేత కెపి రెడ్డయ్య

- సంస్మరణ సభలో మంత్రి కారుమూరి

ప్రజాశక్తి -మొవ్వ (కృష్ణా జిల్లా)

నిరంతరం పేదల పక్షాన నిలవటంతోపాటుగా బిసిలు కూడా రాజకీయాల్లో రాణించగలరని ఆచరణాత్మకంగా నిరూపించిన నేత కెపి రెడ్డయ్య అని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. కృష్ణా జిల్లా మొవ్వ మండల పరిధిలోని కారకంపాడులో మాజీ ఎంపి కెపి రెడ్డయ్య సంస్మరణ సభ పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ బిసిల కోసం పార్లమెంటులో గళమెత్తిన రెడ్డయ్యను ఎవరూ మరువబోరన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారానికి రెడ్డయ్య కృషి చేసేవారని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపి పి.మధు మాట్లాడుతూ దివిసీమ ఉప్పెన సమయంలో వేలాది మంది చనిపోయి దేశంయావత్తు దిగ్భ్రాంతికి గురైన నేపథ్యంలో ప్రజల పక్షాన నిలిచి రైతులు, ప్రజానీకానికి రెడ్డయ్య సేవలందించారని కొనియాడారు. కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాష, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, కొక్కిలిగడ్డ రక్షణనిధి, సింహాద్రి రమేష్‌బాబు, వసంత కృష్ణప్రసాద్, కె.పి.సారధి, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు, టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ కెపి రెడ్డయ్య సేవలను కొనియాడారు. నిడుమోలు మాజీ శాసనసభ్యులు, సిపిఎం సీనియర్ నేత పాటూరు రామయ్య, కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక రాము, సిపిఎం నాయకులు శీలం నారాయణరావు, మద్దుల బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ దంపతుల ఆత్మహత్య

ప్రజాశక్తి - రొంపిచర్ల (పల్నాడు జిల్లా)

కుటుంబ కలహాల నేపథ్యంలో వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. గోగులపాడు గ్రామానికి చెందిన ఏలూరు వెంకటేశ్వరరావు (60), వీరమ్మ (55) భార్యాభర్తలు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు ఆర్మీలో ఉద్యోగం చేస్తుండగా, కుమార్తె వలంటీర్‌గా పని చేస్తున్నారు. తల్లిదండ్రుల బాధ్యత విషయంలో కుటుంబంలో కలహాలు ఏర్పడ్డాయి. ఇటీవల సంక్రాంతి సెలవులకు వెంకటేశ్వరరావు కుమారుడు హనుమంతరావు గ్రామానికి వచ్చారు. ఈ క్రమంలోనూ కలహాలు రావడంతో మనస్తాపానికి గురైన వృద్ధ దంపతులు బుధవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

విశాఖ రైల్వే స్టేషన్‌కు హరిత ముద్ర

- ప్లాటినం రేటింగ్‌తో గ్రీన్ సర్టిఫికేషన్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ, విశాఖ

విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాటినం రేటింగ్‌తో పర్యావరణహిత స్టేషన్‌గా గుర్తింపు సాధించింది. భారత పర్యావరణహిత నిర్మాణాల మండలి (ఐజిబిసి), భారత రైల్వే పర్యావరణ సంచాలకుల కార్యాలయం సంయుక్తంగా జారీ చేసే గ్రీన్ సర్టిఫికేట్‌ను విశాఖ రైల్వే కైవసం చేసుకుంది. విశాఖ రైల్వే న్యూకాలనీలోని ఒక హోటల్ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఐజిబిసి విశాఖ ఛాప్టర్ డాక్టర్ ఎస్ విజయ్‌కుమార్ నుంచి గ్రీన్ సర్టిఫికేషన్ ధ్రువపత్రాన్ని వాల్తేరు డిఆర్ఎం అనుప్ సత్పతి అందుకున్నారు. నూటికి 82 పాయింట్లతో ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఈ గ్రీన్ సర్టిఫికేట్ సాధించిందని ఈ సందర్భంగా సంబంధిత అధికారులు తెలిపారు. సుస్థిర సౌకర్యాలు, ఆరోగ్య, పరిశుభ్రత, ఇంధనం, నీటి సామర్థ్యం, స్మార్ట్ గ్రీన్ కార్యక్రమాలు, ఆవిష్కరణ, అభివృద్ధి వంటి విభాగాల్లో విశాఖ రైల్వే స్టేషన్ మెరుగైన పనితీరు కనబర్చిందని తెలిపారు. పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించేందుకు చేపట్టిన పర్యావరణ హిత కార్యక్రమాలను అమల్జేయడంలోనూ విశాఖ రైల్వే ముందు నిలిచిందన్నారు. పర్యావరణానికి సంబంధించిన ఆరు ప్రామాణిక అంశాల్లో విశాఖ రైల్వే స్టేషన్ నూటికి 82 పాయింట్లు సాధించినట్లు తెలిపారు.

హిమామ్ స్ఫూర్తితో పాలకుల విధానాలపై ఉద్యమాలు

- సంస్మరణ సభలో సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు

సంస్మరణ సభలో మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు

ప్రజాశక్తి - పెదపారుపూడి

భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా పేద ప్రజల తరుపున అనేక ఉద్యమాలు చేసిన రాజులపాటి హిమామ్ స్ఫూర్తిగా తీసుకుని పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపి పి.మధు పిలుపునిచ్చారు. కృష్ణా జిల్లా పామర్రు మండలం కురుమద్దాలి గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్, సిపిఎం నాయకులు రాజులపాటి హిమామ్ సంస్మరణ సభ బుధవారం జరిగింది. కురుమద్దాలిలోని కొసరాజు పూర్ణచంద్రరావు ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సభలో ముందుగా నేతలు హిమామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పామర్రు మండల నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో మధు మాట్లాడుతూ.. పిఎసిఎస్‌లో ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను దోపిడీ చేసేందుకు యత్నించిన వారిని హిమామ్ అడ్డుకున్నారని, దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించి రైతులకు సక్రమమైన ధరలకు అందేలా కృషి చేశారని కొనియాడారు. గ్రామస్తులతో సొసైటీని ఏర్పాటు చేసి పుల్లేరులో చేపల పెంపకం ద్వారా ఆదాయం రాబట్టేందుకు కృషి చేశారన్నారు. గ్రామాభివృద్ధికి, పార్టీ విస్తరణకు శ్రమించారని తెలిపారు. పాలకుల విధానాల కారణంగా నేడు సమాజంలో ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. హిమామ్‌ను ఆదర్శంగా తీసుకుని పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు, యువకులు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.మురళీకష్ణ మాట్లాడుతూ హిమామ్, పుట్టగుంట సుబ్బారావు, ధూళిపాళ్ల సుబ్బారావు స్ఫూర్తితో తాను ఆనాడు ఉద్యమాల్లోకి వచ్చారని గుర్తుచేసుకున్నారు. అలాంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకొని నేటి యువత పోరాటాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సభలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదల వెంకటేశ్వరరావు, నాయకులు యార్లగడ్డ జగదీశ్వర్‌రావు, హిమామ్ పెద్ద కుమారుడు రాజులపాటి పోతరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఐడిఎఫ్‌సి ఎఎంసి హెడ్ ఈక్విటీస్‌గా మనీష్ గున్వానీ

ముంబయి : ఐడిఎఫ్‌సి ఎస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఐడిఎఫ్‌సి ఎఎంసి) తమ హెడ్ ఈక్విటీస్‌గా మనీష్ గున్వానీని నియమించుకున్నట్లు ప్రకటించింది. ఈ నూతన బాధ్యతలలో మనీష్ ఫండ్ హౌస్ యొక్క ఈక్విటీ ఫండ్ మేనేజ్‌మెంట్ బాధ్యతలను చూడనున్నారని ఆ సంస్థ పేర్కొంది. ఈక్విటీ పరిశోధన, ఫండ్ మేనేజ్‌మెంట్ రంగాలలో దాదాపు 25 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగి ఉన్నారు. పలు టాప్ ఎంఎఫ్ కంపెనీల్లో కీలక హోదాల్లో పని చేశారు.

మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం

శాన్‌ఫ్రాన్సిస్కో : ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు చెందిన పలు సేవల్లో అంతరాయం చోటు చేసుకుంది. బుధవారం ప్రపంచ వ్యాప్తంగా ఆ సంస్థ అవుట్‌లుక్, ఎంఎస్ టీమ్స్, అజ్యూర్, మైక్రోసాఫ్ట్ 365 వంటి సేవలు పని చేయలేదు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ఆ కంపెనీకి ఫిర్యాదులు చేశారు. మైక్రోసాఫ్ట్ టీమ్స్ పనిచేయడం లేదని భారత్‌లో వేలాది మంది పిర్యాదులు చేసినట్లు రిపోర్టులు వచ్చాయి. కాగా.. సేవల అంతరాయంపై విచారణ చేపట్టినట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది.

ఆదాయపు పన్ను పరిమితి పెరగాలి

- ప్రజల్లో ద్రవ్యోల్బణ భయాలు
- మూడొంతుల మందిలో ఆందోళన
- ఉద్యోగ కోతలపై పరేషాన్
- కాంతర్ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలో వేగంగా పెరుగుతోన్న ద్రవ్యోల్బణం పట్ల ప్రతీ నలుగురిలో ముగ్గురు తీవ్ర భయాలను వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ప్రతీ నలుగురిలో ఒక్కరు తమ ఉద్యోగం ఎప్పుడు ఊడుతోందోనని ఆందోళన వ్యక్తం చేశారని మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ కాంతర్ సర్వేలో వెల్లడయ్యింది. 2023లో దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందొచ్చని సగం మంది విశ్వాసం వ్యక్తం చేశారని పేర్కొంది. దేశంలోని 12 కీలక నగరాల్లోని 21-55 ఏళ్ల మధ్య వయస్సు గల 1,892 మంది వినియోగదారుల అభిప్రాయాలను సేకరించి ఈ రిపోర్టును రూపొందించింది. ఈ సర్వే ప్రకారం.. వచ్చే బడ్జెట్‌లో ఆదాయపు పన్నుకు సంబంధించిన పాలసీ మార్పులలో ప్రస్తుత రూ.2.5 లక్షల ప్రాథమిక ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచాలని ప్రజలు కోరుకుంటున్నారు. "2023లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి పెరుగొచ్చని 50 శాతం మంది నమ్ముతున్నారు. మందగమనం చోటు చేసుకోవచ్చని 31 శాతం మంది అభిప్రాయపడ్డారు. మెట్రోయేతర నగరాలు ఆశాజనకంగా ఉన్నాయని 54 శాతం మంది పేర్కొన్నారు. కరోనా తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనం భారతీయులను తిరిగి ఆందోళనకు గురి చేస్తుంది." అని కాంతర్ రిపోర్టు పేర్కొంది.

"పెరుగుతున్న ద్రవ్యోల్బణం గురించి ప్రతీ నలుగురిలో ముగ్గురు ఆందోళన చెందుతున్నారు. ధరల కట్టడి పరిష్కారానికి ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదే విధంగా ప్రతీ నలుగురిలో ఒక్కరు ఉద్యోగాల తొలగింపు ముప్పు గురించి ఆందోళన చెందుతున్నారు. వచ్చే బడ్జెట్‌లో ఆదాయపు పన్ను పరిమితిని పెంచాలని ఆశిస్తున్నారు. ప్రాథమిక ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం అనేది ప్రజల్లో అత్యంత సాధారణమైన నిరీక్షణ." అని ఈ రిపోర్టు పేర్కొంది. "బడ్జెట్‌లో ఆరోగ్య సంరక్షణపై నిరంతరం దష్టి పెట్టాలని 55 శాతం మంది కోరుకున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారిపోకుండా నిరోధించడానికి ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని చాలా మంది ఆశిస్తున్నారు. ఇది వారి కుటుంబ బడ్జెట్‌తో పాటు వారి ఉద్యోగ అవకాశాలను నేరుగా ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు." అని కాంతర్ సౌత్ ఏసియా ఎగ్జిక్యూటివ్ మేనేజింగ్ డైరెక్టర్ దీపేందర్ రానా పేర్కొన్నారు.

పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న నిపుణులు

పోలవరాన్ని పరిశీలించిన ఎన్‌హెచ్‌పిసి బృందం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టును నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పిసి) బృందం బుధవారం పరిశీలించింది. ఎన్‌హెచ్‌పిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ఎల్ కపిల్ నేతృత్వంలో జియోఫిజిక్స్ శాస్త్రవేత్తలు విపుల్, ఎంకె.పాండే, ఎంపి.సింగ్ బృందం ప్రాజెక్టును పరిశీలించి డయాఫ్రమ్ వాల్ స్థితిగతుల అంచనా పరీక్షలను ప్రారంభించారు. ప్రాజెక్టు వివరాలను ఎస్ఇ నరసింహమూర్తి, ఇఇలు మల్లికార్జునరావు, శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు.

వరదలకు డయాఫ్రం వాల్ ఎంత మేరకు దెబ్బతిందో నిర్ధారించేందుకు లేజర్ కిరణాల టెక్నాలజీతో పరీక్షలు నిర్వహించాల్సి ఉండడంతో డయాఫ్రం వాల్‌కు ఎలక్ట్రోడ్ల సాయంతో పలుచోట్ల లోతైన రంధ్రాలు ఏర్పాటు చేయాల్సి ఉందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. దీంతోపాటు ఆ ప్రాంతంలో నిలిచి ఉన్న నీటిని తోడించాల్సిన అవసరం ఉందని చెప్పారు. దీనికి అవసరమైన యంత్ర సామగ్రిని ఇప్పటికే దిగుమతి చేసినట్లు తెలిపారు. సంబంధిత పరీక్షలు పూర్తి చేశాక ఫలితాలు రావడానికి 45 నుంచి 60 రోజులు వ్యవధి పడుతుందని చెప్పారు.

ప్రాజెక్టు కార్యాలయంలో పిపిఎ బృందం సమీక్ష

పోలవరం ప్రాజెక్టు అథారిటీ బృందం బుధవారం పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ సిఇఒ శివానందన్ కుమార్ నేతృత్వంలో ప్రాజెక్టు అథారిటీ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం, చీఫ్ ఇంజినీర్ రాజేష్ కుమార్, ప్రాజెక్ట్ పనుల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తోన్న వ్యాప్కో సంస్థ అధికారులు, జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ బృందం గురువారం నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ అధికారులతో పోలవరం ప్రాజెక్టు డయాఫ్రంవాల్‌ను పరిశీలించే అవకాశం ఉంది.

భారత్‌కు ఫోన్‌పే ప్రధాన కార్యాలయం

రూ.8వేల కోట్ల పన్ను చెల్లింపు

బెంగళూరు : ప్రముఖ డిజిటల్ చెల్లింపులు, ఫిన్‌టెక్ వేదిక ఫోన్ పే తన ప్రధాన కార్యాలయాన్ని సింగపూర్ నుంచి భారత్‌కు మార్చికోవాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం తమ ఇన్వెస్టర్లు రూ.8,000 కోట్ల పన్ను చెల్లింపులు చేశారని ఫోన్ పే కో పౌండర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సమీర్ నిగమ్ తమ సంస్థ మరో సహ వ్యవస్థాపకుడు రాహుల్ చారితో కలిసి తెలిపారు. ఏదైనా దేశం నుంచి ఓ కంపెనీ భారత్‌కు పూర్తిగా మారాలంటే ఇన్వెస్టర్లు మూలధన రాబడులపై పన్నులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇదే క్రమంలో తమ సంస్థ తాజా మార్కెట్ వాల్యుయేషన్ ప్రకారం పన్ను చెల్లించాల్సి వస్తుందన్నారు. ఫోన్‌పే ఇటీవల రూ.2,850 కోట్ల (350 మిలియన్ డాలర్లు) సమీకరించింది. దీంతో ఆ కంపెనీ విలువ సుమారు రూ.97,800 కోట్ల (12 బిలియన్ డాలర్లు)కు చేరినట్లయ్యింది. దాదాపు 100 కోట్ల డాలర్ల మేర నిధులను సంస్థ సమీకరించనుండగా, జనరల్ అట్లాంటిక్‌తో పాటు మార్క్ గ్లోబల్ వంటి అంతర్జాతీయ, దేశీయంగా పేరున్న పెట్టుబడి సంస్థలు కూడా తాజా నిధుల సమీకరణ ప్రక్రియలో సహకరించాయి. ఈ సంస్థకు 40 కోట్ల మంది ఖాతాదారులున్నారు.

ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు మెరుగైన ఆదాయం

హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ మొబిలిటీ కంపెనీ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ మెరుగైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రూ.248.6 కోట్ల అన్ ఆడిట్ రాబడిని నమోదు చేసినట్లు ఆ కంపెనీ ప్రకటించింది. డిసెంబర్-22తో ముగిసిన ప్రస్తుత తొమ్మిది నెలల కాలంలో ఒలెక్ట్రా ఆదాయం రూ.766.0 కోట్లుగా నమోదయినట్లు పేర్కొంది. ఇంతక్రితం ఏడాది ఇదే తొమ్మిది నెలల కాలంలో నమోదైన ఆదాయం రూ. 317.3 కోట్లతో పోలిస్తే ఈ ఏడాది 141 శాతం పెరిగినట్లు వెల్లడించింది. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 142 విద్యుత్ బస్సుల సరఫరా వల్ల మెరుగైన వృద్ధిని సాధించినట్లు ఆ కంపెనీ తెలిపింది. ఇంతక్రితం 2021 డిసెంబర్ త్రైమాసికంలో 103 బస్సులను పంపిణీ చేసినట్లు పేర్కొంది. 2021 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో తమ సంస్థ రూ.18.2 కోట్ల నికర లాభాలు ఆర్జించగా.. 2022 డిసెంబర్‌తో ముగిసిన మూడు త్రైమాసికాల్లో రూ.42.9 కోట్ల లాభాన్ని సాధించినట్లు తెలిపింది. క్రితం క్యూ3లో 136 శాతం వృద్ధితో రూ.24.7 కోట్ల లాభాలను గడించినట్లు వెల్లడించింది. "గత కొన్ని త్రైమాసికాలుగా ప్రపంచవ్యాప్తంగా ఇవి మార్కెట్‌లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ, ఒలెక్ట్రా స్థిరమైన రాబడితో పాటు మార్జిన్ వద్ధి సాధించింది. బలమైన వ్యాపార పనితీరును ప్రదర్శించడం వల్లే ఇది సాధ్యమైంది. రాబోయే రోజుల్లోనూ ఇదే పరపతిని కొనసాగిస్తామనే విశ్వాసం ఉంది. మిగిలిన ఆర్డర్‌లను సకాలంలో సరఫరా చేయడంపైనే దష్టి పెట్టాలని భావిస్తున్నాము." అని ఒలెక్ట్రా సిఎండి కెవి ప్రదీప్ పేర్కొన్నారు.

మైలో నుంచి వస్త్రాల డైపర్లు

హైదరాబాద్ : దేశంలో తొలిసారి మైలో వస్త్రాల (క్లాత్) డైపర్లను విడుదల చేసినట్లు ప్రకటించింది. వీటిలో శిశువు శరీరానికి హాని కలిగించే ఎటువంటి హానికర రసాయనాలు ఉండవని ఆ సంస్థ పేర్కొంది. వీటిని చాలా సులభంగా ఉతికి శుభ్రం చేసుకోవడం ద్వారా 300 కంటే ఎక్కువ సార్లు వాడుకోవచ్చని పేర్కొంది. 3 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు సరిగ్గా సరిపోతాయని, 17 కిలోల బరువున్న పిల్లలకు వరకు ఉపయోగించవచ్చని తెలిపింది. వీటి ధరను రూ.599గా నిర్ణయించింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

డాక్టర్ రెడ్డీస్‌కు రూ.1,247 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రముఖ ఔషద ఉత్పత్తుల కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 77 శాతం వృద్ధితో రూ.1,247 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ 27 శాతం పెరిగి రూ.6,770 కోట్లుగా నమోదయ్యింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.706.5 కోట్ల లాభాలు, రూ.5319.7 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. కంపెనీ వృద్ధికి అమెరికా, రష్యా మార్కెట్ల నుంచి బలమైన మద్దతు లభించిందని ఆ కంపెనీ కో ఛైర్మన్, ఎండి జివి ప్రసాద్ పేర్కొన్నారు. గ్లోబల్‌గా తమ మరిన్ని పేటెంట్లను తీసుకురావడం ద్వారా మరింత బలోపేతాన్ని కొనసాగిస్తామన్నారు.

భారత్ ప్రజాస్వామ్యానికే మాతృమూర్తి

రిపబ్లిక్ డే ప్రసంగంలో రాష్ట్రపతి

న్యూఢిల్లీ : భారత్ ప్రజాస్వామ్యానికే మాతృమూర్తి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభివర్ణించారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం సాయంత్రం ప్రసంగించారు. తన ప్రసంగంలో భారతదేశాన్ని "ప్రజాస్వామ్యానికే మాతృమూర్తి" అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడగా,, ఫెడరల్, లౌకిక వ్యవస్థలు ముప్పును ఎదుర్కొంటున్న సమయంలో రాష్ట్రపతి మన దేశాన్ని ప్రజాస్వామ్యానికే మాతృమూర్తిగా వర్ణించడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఇది తొలి రిపబ్లిక్ డే ప్రసంగం. తన ప్రసంగంలో ప్రజాస్వామ్య ఇండియా, కోవిడ్, భారత ఆర్థిక వ్యవస్థ, జి-20, మహిళాసాధికారత వంటి అంశాలను ప్రస్తావించారు.

'74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ, విదేశాల్లో వున్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటి నుండి ఈనాటి వరకు మన ప్రయాణం అద్భుతంగా సాగింది. ఇది అనేక ఇతర దేశాలకు స్ఫూర్తినీ ఇచ్చింది. భారత గౌరవ గాథపై గర్వపడేందుకు ప్రతీ పౌరుడికి ఒక అనుభవం వుంటుంది. మనం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నపుడు ఒక దేశంగా మనం కలిసిమెలిసి సాధించిన వాటిని ఉత్సవంగా జరుపుకుంటాం' అని అన్నారు.

భారత నాగరికత ప్రపంచంలోనే అతి పురాతన నాగరికతల్లో ఒకటి. భారతదేశాన్ని "ప్రజాస్వామ్యానికే మాతృమూర్తి" అంటారు. అయితే మన ఆధునిక గణతంత్రం యువదశలోనే వుంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో మనం అసంఖ్యాకమైన సవాళ్ళను, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చింది. సుదీర్ఘ విదేశీ పాలనలోని ఎన్నో దుష్పరిణామాలలో పేదరికం, నిరక్షరాస్యత ప్రధానమైనా, అయినప్పటికీ భారతదేశం అచంచలంగా నిలిచింది. ఇంత భారీ సంఖ్యలో, విభిన్నతతో కూడిన జనసముదాయం ప్రజాస్వామ్యం రూపంలో ఒక జాతిగా కలిసి రావడం అపూర్వం. మనమంతా ఒకటేననీ, మనమందరం భారతీయులమనే నమ్మకంతో అలా చేసాం. అనేక మతాలు, అనేక భాషలు మనల్ని విడదీయలేదు. అవి మనల్ని ఏకం చేశాయి. కాబట్టి ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మనం విజయం సాధించాం. ఇదే భారతదేశం ప్రత్యేకత అని అన్నారు.

శాంతి సౌభ్రాతత్వం, సమానత్వం గురించిన మన పురాతన విలువల గురించి తెలుసుకోవడానికి విప్లవకారులు, సంస్కర్తలు దార్శనికులను, ఆదర్శవాదులనూ కలుపుకుపోయారు. ఆధునిక భారతీయ ఆలోచనలకు రూపునిచ్చిన వారు, ప్రపంచవ్యాప్తంగా ప్రగతిశీల ఆలోచనలను కూడా ఆహ్వానించారు

రాజ్యాంగంలో పొందుపరచబడిన వారి దార్శనికత మన గణతంత్రానికి నిరంతరం మార్గనిర్దేశం చేస్తోంది. ఆ సమయంలో భారత్ అతిపేద, నిరక్షరాస్యత దేశం నుంచి ప్రస్తుతం ప్రపంచ వేదికపై విశ్వాసం నిండి వున్న దేశంగా రూపాంతరం చెంది ముందుకు వెళుతోంది. గాంధీజీ గారి ఆదర్శమైన "సర్వోదయ" అందరి అభ్యున్నతి సాకారమయ్యేందుకు ఇంకా చాలా చెయ్యాల్సి వుంది. గత ఏడాది భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న తీవ్ర ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో ఈ విజయం సాధించినట్టు చెప్పాల్సిన అవసరం ఎంతైనా వుంది. అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారతదేశం ఒకటి. ప్రభుత్వం సరైన సమయంలో సరైన చర్యలు చేపట్టడం వల్ల ఇది సాధ్యమైంది. ముఖ్యంగా "ఆత్మనిర్భర్ భారత్" కార్యక్రమం ప్రజలలో పెద్ద ఎత్తున స్పందన తీసుకు వచ్చింది. వీటిలో నిర్దిష్ట ప్రోత్సాహక పథకాలు కూడా వున్నాయి.

పటిష్టమైన పునాదులపై ఆర్థిక వ్యవస్థ నిలబడటంతో మనం పలు ప్రశంసనీయమైన కార్యక్రమాలను ప్రారంభించి, పురోగమించ గలుగుతున్నాము. ప్రజలంతా వ్యక్తిగతంగానూ, సమిష్టిగానూ, తమ వాస్తవ సామర్థ్యాన్ని తెలుసుకుని, అభివద్ధి చెందగలిగే వాతావరణాన్ని కల్పించడమే అంతిమ లక్ష్యంగా వుండాలి. ఈ ప్రయోజనాల కోసం విద్య సరైన పునాదులు నిర్మిస్తుంది. ఇందుకుగాను నూతన జాతీయ విద్యా విధానం ప్రతిష్టాత్మక మార్పులు తీసుకువచ్చింది. జాతీయ విద్యా విధానం రెట్టింపు విద్యా లక్ష్యాలను ఖచ్చితంగా సూచిస్తుంది.

అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో భారతదేశం అగ్రగామిగా వుంది. ఈ రంగంలో దీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న సంస్కరణలు అమల్లో వున్నందువల్ల ఇపుడు అందులో ప్రైవేటు సంస్థలను భాగస్వామ్యానికి ఆహ్వానించారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకువెళ్ళే "గగన్యాన్" కార్యక్రమం పురోగతిలో వుంది. ఇది భారతదేశపు మొట్ట మొదటి మానవ అంతరిక్ష నౌక.

భారతదేశ మార్స్ మిషన్ అసాధారణ మహిళల బందంతో కూడి వుంది. మన సోదరీమణులు, కుమార్తెలు ఇతర రంగాల్లో సైతం వెనుకబడిలేరు. మహిళా సాధికారత, లింగ సమానత్వం - ఇక ముందు కేవలం నినాదాలుగా వుండవు.

ప్రపంచ వేదికపై భారతదేశం సంపాదించిన గౌరవం కొత్త అవకాశాలు పొందడంతో పాటుగా, బాధ్యతలను కూడా కలిగి వుంది. ఈ ఏడాది మీకు తెలిసినట్లుగానే, భారతదేశం గ్రూప్ ఆఫ్ 20 దేశాల అధ్యక్ష పదవి కలిగి వుంది. సార్వత్రిక సోదర భావం అనే నినాదంతో మనం అందరి శాంతి, శ్రేయస్సు కోసం నిలబడదాం. జి-20 అధ్యక్ష పదవి ప్రజాస్వామ్యాన్నీ, బహు పాక్షికతను ప్రోత్సహించడానికి ఒక అవకాశం. అలాగే మెరుగైన ప్రపంచాన్నీ, మంచి భవిష్యత్తును రూపొందించడానికి సరైన వేదిక కూడా. భారత్ నాయకత్వంలో జి-20 మరింత సమానమైన, స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించేందుకు తన ప్రయత్నాలను మరింత మెరుగు పరచగలదని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను.

జి-20 ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులు, ప్రపంచ స్థూల దేశీయోత్పత్తి లో 85 శాతం ప్రాతినిధ్యం వహిస్తున్నందున ప్రపంచ సవాళ్ళను చర్చించడానికీ, పరిష్కారాలు కనుగొనడానికీ ఇదొక చక్కని వేదిక. నా అభిప్రాయం ప్రకారం గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు, వాటిలో అత్యంత ముఖ్యమైనవి. ప్రపంచంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో మనం సమస్యను ఎదుర్కొంటున్నాము. ఎక్కువ మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడానికి మనకు ఆర్థిక వద్ధి అవసరం. ఆ వద్ధి శిలాజ ఇంధనం నుంచి కూడా వస్తుంది. దురదష్టవశాత్తు, గ్లోబల్ వార్మింగ్ భారాన్ని పేదలు ఎక్కువుగా భరిస్తున్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివద్ధి చేయడం, ప్రాచుర్యం కల్పించడం అనేవి పరిష్కార మార్గాల్లో ఒకటి.

విచక్షణారహితమైన పారిశ్రామికీకరణ వల్ల కలిగే అనర్థాలను ముందుగానే ఊహించి, ప్రపంచాన్ని దాని మార్గాలను సరి చేసుకోవాలని హెచ్చరించిన మహాత్మాగాంధీ ప్రస్తుత కాలానికి "నిజమైన ప్రవక్త" అని తెలియజేస్తున్నాను.

ఈ భూ గ్రహంపై మన పిల్లలు సంతోషంగా జీవించాలంటే మనం మన జీవనశైలిని సవరించుకోవాలి. సూచించిన మార్పుల్లో ఒకటి ఆహారానికి సంబంధించినది. ఐక్యరాజ్యసమితి భారత్ నుంచి వచ్చిన సూచనను అంగీకరించి, 2023ను "అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా" ప్రకటించినందుకు నేను సంతోషిస్తున్నాను. చిరుధాన్యాలు గతంలో మన ఆహారంలో ముఖ్య పదార్థాలుగా వుండేవి. ఎక్కువ మంది ప్రజలు చిరుధాన్యాల వైపు మొగ్గ చూపితే, అది జీవావరణ శాస్త్రాన్ని పరిరక్షించడానికి, ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి దోహదపడుతుంది.

మన నాయకత్వం, మన శాస్త్రవేత్తలు, వైద్యులు, నిర్వాహకులు, కరోనా వారియర్స్ ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేస్తారని మనం తెలుసుకున్నాం. అదే సమయంలో మనలో ప్రతి ఒక్కరూ మన రక్షణ పట్ల అప్రమత్తంగా వుండటం కూడా నేర్చుకున్నాం. మన దేశం మనుగడ సాగించడానికి వీలు కల్పించిన రైతులు, కార్మికులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను నేను అభినందిస్తున్నాను. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశ సరిహద్దులను కాపాడుతున్న, దేశం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా వున్న మన జవాన్లకు నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. జైహింద్, జై భారత్ అని రాష్ట్రపతి తన ప్రసంగాన్ని ముగించారు.

ఆశిష్ మిశ్రాకు షరతులతో బెయిల్

- సాక్ష్యులను బెదిరిస్తే బెయిల్ ను రద్దు చేస్తాం
- యుపి, ఢిల్లీలో ఆశిష్ మిశ్రా ఉండకూడదు
- ఎనిమిది వారాలకు బెయిల్ మంజూరు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లఖింపూర్ ఖేరీ ఘటనలో ప్రధాన నిందితుడైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు అయింది. బుధవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్ మిశ్రా, జస్టిస్ జెకె మహేశ్వరిలతో కూడిన ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో ఆశిష్ మిశ్రాకు సర్వోన్నత న్యాయస్థానం ఎనిమిది వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో పాటు కొన్ని షరతులు కూడా విధించింది. బెయిల్ సమయంలో ఆశిష్.. ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఉండకూడదని ధర్మాసనం వెల్లడించింది. విడుదలైన ఒక వారంలోపు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం విడిచి వెళ్లాలి. కేవలం ట్రయల్ కోర్టు విచారణ సమయంలో మాత్రమే యుపిలో అడుగుపెట్టేందుకు కోర్టు అనుమతినిచ్చింది. బెయిల్ తరువాత ఆశిష్ తన కొత్త అడ్రసును కోర్టుకు తెలియజేయాలని, పాస్ పోర్టును కూడా సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఆశిష్ గానీ, అతడి కుటుంబం గానీ సాక్ష్యులను బెదిరించే ప్రయత్నం చేసినట్లు తెలిస్తే అతడి బెయిల్ ను రద్దు చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణను ఆలస్యం చేసేందుకు మిశ్రా ప్రయత్నిస్తున్నట్లు తేలితే బెయిల్‌ను రద్దు చేయడానికి అది సరైన కారణం అవుతుంది. మిశ్రా తన లొకేషన్ అధికార పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో తన హాజరు కావాలి. విచారణలో ఉన్న సాక్షుల పరిస్థితి మొదలైన వాటిపై ట్రయల్ కోర్టు నివేదిక పంపిన తరువాత ఆదేశాల కోసం ఈ విషయాన్ని రిజిస్ట్రీ జాబితా చేస్తుంది. ప్రతి విచారణ తరువాత ట్రయల్ కోర్టు ఆ వివరాలను సుప్రీంకోర్టుకు అందజేయాలని సూచిస్తూ.. ఈ కేసులో తదుపరి విచారణను మార్చి 14కి వాయిదా వేసింది.

గుజరాత్ 2002 మత ఘర్షణలు

14 మంది నిందితులు విడుదల!

న్యూఢిల్లీ : గుజరాత్ 2002 మత ఘర్షణల్లో కేసుల విచారణ అత్యంత పేలవంగా సాగుతోంది. బహిరంగంగా.. పట్టపగలు వేలాది మంది ముస్లిం మైనార్టీలపై ఆనాడు హత్యాకాండ కొనసాగింది. ఈ ఘటనల్లో అరెస్టయిన నిందితులు..మెల్ల మెల్లగా నిర్దోషులుగా విడుదలవుతున్నారు. తాజాగా 14మంది నిందితులను నిర్దోషులుగా తేల్చుతూ పంచమహల్‌లోని హాలోల్ కోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారు సరైన ఆధారాలు సమర్పించలేదని కేసును కొట్టేసింది. మత ఘర్షణలు 2002లో జరగగా, కోర్టు విచారణ 18ఏండ్ల తర్వాత మొదలైంది. కోర్టు విచారణ జరుగుతుండగా...నిందితుల్లో ఐదుగురు చనిపోయారు. మిగతా నిందితులకు వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్ సరైన సాక్ష్యాధారాలు చూపలేదు. నేరం జరిగిన చోట నిందితుల పాత్ర ఉందని నిరూపణ కాలేదు. ఆయుధాలు, పెట్రోల్, కిరసనాయల్ వంటి పదార్థాలు నేరం జరిగిన చోట వాడినట్టు ఆధారాలు లభ్యం కాలేదని కోర్టు తెలిపింది. ఆనాడు మత ఘర్షణల కారణంగా పలు గ్రామాల్లోని ముస్లింలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లి తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో డెలోల్ గ్రామానికి చెందిన కొంతమంది ముస్లింలు 'కాలోల్ రిలీఫ్ కేంద్రా'నికి చేరుకున్నారు. రిలీఫ్ క్యాంప్‌కు వచ్చే క్రమంలో తమ కుటుంబ సభ్యులెంతో మంది గల్లంతయ్యారని కొంతమంది ముస్లింలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుటుంబంపై 150 నుంచి 200మంది దాడికి తెగబడ్డారని మరొక వ్యక్తి ఫిర్యాదు చేశాడు. తానున్న గ్రామంలో దాదాపు 18 మంది ముస్లింలు కనిపించకుండా పోయారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తమపై దాడి చేసినవారిని గుర్తిస్తూ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, 20మందిని నిందితులుగా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదుచేశారు.

పతంజలికి రూ.4కోట్ల ప్రాజెక్ట్

- పుష్ప వైవిధ్యంపై శాస్త్రీయ అన్వేషణ

న్యూఢిల్లీ : గంగా నదీ పరివాహక ప్రాంతంలో పుష్ప వైవిధ్యంపై శాస్త్రీయ అన్వేషణ చేయటం కోసం 'పతంజలి' సంస్థకు రూ.4.32 కోట్ల ప్రాజెక్టు దక్కింది. కేంద్ర జలశక్తి పరిధిలోకి వచ్చే 'నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా' (ఎన్ఎంసీజీ) నమామి గంగే కార్యక్రమాన్ని అమలుజేస్తోంది. హరిద్వార్‌లోని పతంజలి రీసెర్చ్, పతంజలి ఆర్గానిక్ రీసెర్చ్ సంస్థలకు పుష్ప వైవిధ్యంపై శాస్త్రీయ శోధన ప్రాజెక్టును 'ఎన్ఎంసీజీ' అప్పగించింది. 18 నెలల కాలవ్యవధిలో ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలని ఎన్ఎంసీజీ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆదేశించింది. ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం మినిట్స్ వివరాలు తాజాగా మీడియాకు విడుదల చేశారు. పుష్ప వైవిధ్యంపై బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న సమాచారాన్ని ఉపయోగించుకోవాలని, పాత విషయాలు పునరావృతం కాకుండా సంబంధిత ఏజెన్సీల సహకారం తీసుకోవాలని సమావేశంలో 'ఎన్ఎంసీజీ' నిర్దేశించింది. అంతేగాక డెహ్రాడూన్ వద్ద ఉన్న ఫారెస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వద్ద ఉన్న సమాచారాన్ని వినియోగించుకోవాలని పతంజలికి సూచించింది. ప్రాజెక్టుకు సంబంధించి సంయుక్త అవగాహనా ఒప్పందంపై పతంజలి సంస్థల చైర్మెన్ ఆచార్య బాలకృష్ణ, ఎన్ఎంసీజీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సంతకాలు చేశారు.

డాక్యుమెంటరీ ప్రదర్శనతో విద్యార్థులపై రాళ్ల దాడి

- జామియా మిలియాలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు అరెస్టు
- జెఎన్‌యులో ప్రదర్శన అడ్డుకునేందుకు రాత్రంగా కరెంట్ కట్..

న్యూఢిల్లీ : గుజరాత్ 2002 అల్లర్లపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించకుండా మోడీ సర్కార్ అణచివేత చర్యలకు దిగుతోంది. వివిధ వర్సిటీల్లో ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనలను జీర్ణించుకోలేకపోతోంది. మంగళవారం రాత్రి ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో డాక్యుమెంటరీ చూస్తున్న వందలాది మంది విద్యార్థులపైకి రాళ్ళు, గాజు ముక్కలతో దాడి జరిగింది. ఏబీవీపీ కార్యకర్తలు ఈదాడికి తెగబడ్డారు. బుధవారం ఢిల్లీ జామియా మిలియా వర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన డాక్యుమెంటరీ ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో డాక్యుమెంటరీ ప్రదర్శన చేపట్టగా, డాక్యుమెంటరీ ప్రసారమవుతుండగా...మధ్యలో పోలీసులు రంగంలోకి దిగి కార్యక్రమాన్ని నిలిపివేశారు

మంగళవారం రాత్రి డాక్యుమెంటరీ ప్రదర్శనకు జేఎన్‌యూ విద్యార్థి సంఘం పిలుపునివ్వగా, ఈ కార్యక్రమాన్ని రద్దు చేసుకోవాలని వర్సిటీ యాజమాన్యం, పోలీసులు బెదిరింపులకు దిగారు. ప్రదర్శన ముగిసిన తర్వాత రాత్రి 10.40 గంటల సమయంలో కమ్యూనిటీ సెంటర్ వద్ద గుమికూడిన విద్యార్థులపై రాళ్లదాడి జరిగింది. హాజరైనవారి పైకి పగిలిన అద్దాల్ని విసిరేశారని మీడియాలో వార్తా కథనాలు ప్రసారమయ్యాయి. వర్సిటీ యాజమాన్యం మంగళవారం రాత్రంతా విద్యుత్ సరఫరాను నిలిపివేసింది. ప్రధాన గేట్లతో సహా అనేక చోట్ల దారుల్ని పోలీసులు మూసేశారు. అయినప్పటికీ వర్సిటీలో క్యాంపస్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన డాక్యుమెంటరీ ప్రదర్శనకు వందలాది మంది విద్యార్థులు హాజరుకావటం విశేషం. తమ మొబైల్ ఫోన్లలో, ల్యాప్‌ట్యాప్స్‌లో డాక్యుమెంటరీని విద్యార్థులంతా చూశారు. డాక్యుమెంటరీ ప్రదర్శనకు ముందు జేఎన్‌యూఎస్‌యూ అధ్యక్షురాలు ఆయిషీ ఘోష్ ప్రసంగించారు. "డాక్యుమెంటరీ ప్రదర్శనను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. వైఫై, విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు. అయినా మన కార్యక్రమం ఆగిపోదు" అని చెప్పారు. "కార్యక్రమం జరగకుండా వర్సిటీ యాజమాన్యం అడ్డంకులు సృష్టించింది. విద్యుత్ సరఫరా నిలిపివేయటం పిరికిచర్య. అన్ని రకాల భావాలపై చర్చించే వేదికగా ఈ వర్సిటీకి పేరుంది. అయితే ఇప్పుడు వర్సిటీ యాజమాన్యం వ్యవహరించిన తీరు విద్యాసంస్థ ప్రతిష్టను దెబ్బతీసింది"అని ఒక విద్యార్థి అన్నారు.

చూడొద్దు..అంటూ నోటీసు

డాక్యుమెంటరీ చూడొద్దు, ప్రదర్శనలో పాల్గొనద్దు..అంటూ జేఎన్‌యూ యాజమాన్యం విద్యార్థులను బెదిరించింది. జేఎన్‌యూఎస్‌యూ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అనుమతులు లేవని పేర్కొంది. ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి కమ్యూనిటీ సెంటర్ వద్ద జరిగిన రాళ్లదాడి, గాజుపెంకల దాడి..ఏబీవీపీ కార్యకర్తల పనేనని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆరోపించింది. దాడి ఘటనను తీవ్రంగా ఖండించింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు రాజకీయాలకు వ్యతిరేకంగా విద్యార్థులంతా గళమెత్తుతారని, ప్రజాస్వామిక గొంతు వినిపిస్తారని ఒక ప్రకటనలో ఏఐఎస్ఏ తెలిపింది.

బుధవారం ఢిల్లీ జామియా మిలియా వర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన డాక్యుమెంటరీ ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. పదుల సంఖ్యలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం సాయంత్రం వర్సిటీ ప్రధాన గేటును మూసేసిన పోలీసులు, విద్యార్థులను లోపలికి అనుమతించలేదు. దీంతో గేటు వద్ద విద్యార్థులు పెద్ద సంఖ్యలో గుమికూడారు. ఫతేపూర్ బేరిలోని క్యాంపస్‌కు 20 కి.మీ దూరంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థుల్ని పోలీసులు అరెస్టు చేయటం ఏంటని 'ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్' (ఏఐఎస్ఏ) ప్రశ్నించింది. అరెస్టయిన కార్యకర్తల మొబైల్ ఫోన్లను పోలీసులు లాక్కున్నారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐఎస్ఏ ఒక ప్రకటన జారీచేసింది. అరెస్టు చేసిన విద్యార్థుల్ని పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో బుధవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో డాక్యుమెంటరీ ప్రదర్శన చేపట్టగా, డాక్యుమెంటరీ ప్రసారమవుతుండగా...మధ్యలో పోలీసులు రంగంలోకి దిగి కార్యక్రమాన్ని నిలిపివేశారు.

రాజ్‌భవనా..? పరేడ్ మైదానంలోనా..?

- తెలంగాణలో గణతంత్ర వేడుకలపై సందిగ్ధం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎక్కడ నిర్వహించాలనే విషయంలో సందిగ్ధం నెలకొంది. రాష్ట్రంలో కొవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో రాజ్‌భవన్‌లోనే రిపబ్లిక్ డే కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కార్యాలయానికి లేఖ రాసింది. రాజ్‌భవన్‌లోనే జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తామని బుధవారం గవర్నర్ కార్యాలయం ప్రకటించింది.

ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలి : హైకోర్టు

రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి ఘనంగా నిర్వహించాలని హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ బుధవారం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ పి మాధవీ దేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు.. గణతంత్ర స్ఫూర్తిని చాటేలా ఘనంగా గణతంత్ర వేడుకలు జరపాలని, పరేడ్ నిర్వహించాలని న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. రాష్ట్రంలో కరోనా ప్రభావం ఉన్నందున గణతంత్ర దినోత్సవ వేడుకలు జరపడం లేదన్న ప్రభుత్వ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. కాగా, హైకోర్టు ఆదేశాలమేరకు పరేడ్ మైదానంలో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తారా..? లేదా రాజ్‌భవన్‌లోనా..? అనే విషయంపై బుధవారం రాత్రి వరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారమూ అందలేదు.

మత కల్లోలాలకు కారకుడు మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఇతరులకు వారి న్యాయ ఫీజుల్లో సాయం చేశారు. పైగా వారిని పూలదండలు వేసి స్వాగతించారు.

"వారు ఈ దేశ పాలకులు, ఆ పాలకులే ఈ వ్యక్తులకు మద్దతిచ్చినపుడు మాలాంటి పేదవారం ఏమీ చేయలేం." అని అన్సారీ భార్య వాపోవడం ఆ డాక్యుమెంటరీలో కనిపిస్తోంది. నాలుగేళ్ళ తర్వాత, వారందరూ స్వేచ్ఛా జీవులయ్యారు అంటూ ఆ డాక్యుమెంటరీ ముగుస్తుంది.

2015 మే నుండి 2018 డిసెంబరు మధ్య దాదాపు మూడున్నరేళ్ళ కాలంలో గో సంరక్షకులు 44మందిని హత్య చేశారని, గో హింసకు సంబంధించిన ఘటనల్లో దాదాపు 280మందిని గాయపరిచారని హ్యూమన్ రైట్స్ వాచ్ డాక్యుమెంటరీలో పేర్కొంది. ఈ బాధితుల్లో చాలామంది ముస్లింలేనని తెలిపింది.

ఇలా ముస్లింలను వేధింపులకు గురి చేసి హతమార్చడమనే ధోరణి బాగా పెరుగుతూ వచ్చి దేశంలో ఒక పద్ధతిగా మారిపోవడాన్ని గురించి స్వపన్ దాస్‌గుప్తాని ప్రశ్నించగా, ఇది 'అనవసరమైన ఊహ' అని వ్యాఖ్యానించారు. మోడీ తరహా హిందూ జాతీయవాదానికి రికార్డు సంఖ్యలో భారత ఓటర్లు మద్దతిస్తున్నారంటూ దాస్‌గుప్తా ప్రధానిని వెనకేసుకువచ్చారు.

"భారతదేశం పనిచేసే తీరును హిందూ మత విధానంగా మార్చడం, భారతదేశ రాజకీయ, సామాజిక, సాంస్కృతిక స్వభావాన్ని కోలుకోలేని రీతిలో మార్చడమనేది ఇక్కడ ప్రాథమిక లక్ష్యంగా వుంది. ముఖ్యంగా, ముసుగులు తొలిగాయి." అని భారత రాజకీయాలపై నిపుణుడు, సెయింట్ ఆండ్రూస్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ క్రిస్ ఓగ్డెన్ వ్యాఖ్యానించినట్లు ఆ డాక్యుమెంటరీలో వినవచ్చు.

370వ అధికరణ

2019 ఆగస్టులో 370వ అధికరణను రద్దు చేస్తూ వివాదాస్పదమైన చర్య తీసుకోవడం, తర్వాత జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని విభజించి, కేంద్ర పాలిత ప్రాంతంగా అనూహ్యమైన రీతిలో మార్చడంపై డాక్యుమెంటరీ వ్యాఖ్యానిస్తూ, ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేసిన 9వారాల తర్వాత కాశ్మీర్‌కు సైనిక బలగాలు పంపబడ్డాయని పేర్కొంది. ఫలితంగా కేంద్రం ప్రత్యక్ష నియంత్రణలోకి ఆ ప్రాంతం వెళ్లిపోవడంతో 'సమాచార స్తంభన' నెలకొందని డాక్యుమెంటరీ పేర్కొంది.

అయితే, తాము అనుసరిస్తున్న విధానాల వల్ల ఆ ప్రాంతంలో శాంతి, అభివృద్ధి నెలకొంటున్నాయని ప్రభుత్వం చెప్పుకుంటున్నట్లు డాక్యుమెంటరీ పేర్కొంది.

ఈ పరిణామాలతో "భారతీయకరణ" అనే కొత్త విధానం చోటు చేసుకుంటోందని ప్రముఖ మేధావి, రచయిత, సుదీర్ఘకాలంగా భారతదేశ పరిణామాలను పరిశీలిస్తున్న క్రిస్టోఫ్ జాఫర్‌లెట్ వ్యాఖ్యానించారు. 370వ అధికరణను రద్దు చేసిన తర్వాత (జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పడిన తర్వాత) మొదటి మాసంలోనే దాదాపు 4వేల మందిని నిర్బంధంలోకి తీసుకున్నారని బిబిసి డాక్యుమెంటరీ తెలిపింది.

సిఎఎ, ఈశాన్య ఢిల్లీ హింస

మతాన్ని భారతదేశ పౌరసత్వంతో ముడిపెట్టడానికి ఉద్దేశించిన సిఎఎకి వ్యతిరేకంగా ప్రజల్లో పెద్ద ఎత్తున నిరసనలు చెలరేగడం, అటుపై 2020 ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీలో మతోన్మాద హింస చోటు చేసుకోవడంపై మాట్లాడుతూ, "ముస్లిం ఆందోళనకారులపై కరడుగట్టిన హిందూ మత పెద్దలు బెదిరింపులకు దిగారు." అని డాక్యుమెంటరీ పేర్కొంది.

23ఏళ్ళ ముస్లిం ఫైజాన్‌ను చనిపోయేదాకా పోలీసులు చితకబాదారని వైరల్ అయిన వీడియోను ఉటంకిస్తూ డాక్యుమెంటరీ పేర్కొంది. "నా కొడుకు న్యాయం జరగాలి. అతడు అమాయకుడు, ఏ కారణం లేకుండానే చంపేశారు." అని ఫైజాన్ తల్లి బాధపడడం ఆ డాక్యుమెంటరీలో వినవచ్చు.

2020 ఢిల్లీ అల్లర్లలో మరణించిన వారిలో మూడింట రెండు వంతుల మంది ముస్లింలేనని తెలుస్తోందని ఆ చిత్రం పేర్కొంది.

వేధింపులకు దిగడం, అనుచితంగా వ్యవహరించడంతో సహా పోలీసులు తీవ్రంగా మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆందోళనకారులపై మితిమీరి, ఏకపక్షంగా బల ప్రయోగానికి దిగారని, హింస, అల్లర్లలో చురుకుగా పాల్గొన్నారని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ తన దర్యాప్తును ముగిస్తూ చేసిన వ్యాఖ్యలను బిబిసి డాక్యుమెంటరీ పేర్కొంది.

పోలీసులు వ్యవహరించాల్సిన రీతిలో వ్యవహరించలేదని ఒకవేళ వ్యవహరించినా, ప్రతిసారీ తప్పుడు వ్యక్తులనే నిందిస్తూ వచ్చారని, బాధితులనే హింసకు పాల్పడిన వ్యక్తులుగా పేర్కొంటూ వచ్చారని, ఈ చర్యలపై సక్రమంగా దర్యాప్తు జరగాలని తాము కోరామని, కానీ అది ఇంతవరకు జరగలేదంటూ ఢిల్లీలో జరిగిన అల్లర్లపై అమ్నెస్టీ నివేదిక పేర్కొందంటూ అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా అధ్యక్షుడు అకార్ పటేల్ వ్యాఖ్యానించడం ఆ చిత్రంలో వినిపిస్తుంది.

"పోలీసులను తక్కువగా చేస్తూ, పక్షపాతంగా వ్యవహరించారని, మానవ హక్కుల ఉల్లంఘనలంటూ దురుద్దేశ్యపూర్వకంగా కేసు పెట్టారంటూ" అమ్నెస్టీ నివేదికపై ఢిల్లీ పోలీసులు చేసిన వ్యాఖ్యలు కూడా ఈ చిత్రంలో వున్నాయి.

అల్లర్ల సమయంలో పోలీసులు 2వేల మందికి పైగా అరెస్టు చేశారు, వీరిలో హిందువులు, ముస్లింలు కూడా వున్నారు.

ప్రభుత్వం తమని కాపాడుతుందనే భావనతో వుండవద్దంటూ ముస్లింలకు సందేశాన్ని పంపారని చిత్రంలో జర్నలిస్టు అలిసాన్ జాఫ్రి వ్యాఖ్యానించినట్లు వినిపిస్తుంది.

"ఇది జరుగుతుందని నువ్వు అనుకున్నావా? ర్వాండాలా నిజంగా తయారవుతుందనుకుంటున్నావా?" అని మేం ఒకరితో ఒకరు మాట్లాడుకున్నాం. ఈ చిత్రంలో నేనెందుకు మాట్లాడాలి? దీంతో మేమెవరం ఏకీభవించలేదని రికార్డవడానికి ఇది చేయాలి, అంతేకానీ సాయం కోసం పిలుపు కాదు ఇది, ఎందుకంటే ఏ సాయమూ రాదు కనుక" అని అరుంధతి రాయ్ వ్యాఖ్యానించారు.

ముగింపు

ఈనాడు భారతదేశంలో జర్నలిస్టులు తమ విధులను నిర్వర్తిస్తున్నందుకు గానూ హింసను, బెదిరింపులను, అరెస్టులను ఎదుర్కొంటున్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పత్రికా స్వేచ్ఛ క్షీణించిందని, ఇప్పుడు సంక్షోభంలో వుందని మానవ హక్కుల పచారకర్తలు పేర్కొంటున్నారు. తాము కూడా దాడికి గురవుతున్నామని వారు పేర్కొన్నారు.

భారత్‌లో ప్రభుత్వం తమ కార్యకలాపాలను నిలుపుచేసిందని అమ్నెస్టీ పేర్కొంది. విదేశీ విరాళాల విషయంలో నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా అమ్నెస్టీ చట్టాన్ని అతిక్రమించిందని ప్రభుత్వం తెలిపింది.

2015 తర్వాత భారత్‌లో వేలాది ఎన్‌జిఓలు మూతపడ్డాయని బిబిసి చిత్రం పేర్కొంది. "మన ప్రజాస్వామ్యం పరిపూర్ణంగా వుండకపోవచ్చు, కానీ మెరుగుపడుతునే వస్తోంది." అంటూ చిత్రం ముగింపు సమయంలో దాస్‌గుప్తా వ్యాఖ్యానించడం వినిపిస్తుంది.

2014లో మోడీ అధికారంలోకి వచ్చినపుడు భారత్ స్వేచ్ఛా దేశంగా వుంటుందని అమెరికా మేథో సంస్థ ఫ్రీడమ్ హౌస్ భావించింది. కానీ పాక్షికంగానే స్వేచ్ఛ లభించిందని ఆ చిత్రం పేర్కొంది.

అంతర్జాతీయంగా ఆందోళనలు ఎందుకు తలెత్తడం లేదు ? "చైనాను కట్టడి చేయడానికి అత్యుత్తమ మార్గంగా

భారత్‌ను పశ్చిమ దేశాలు చూస్తున్నాయి. అందువల్లే వారు భారత్‌ను విమర్శించడానికి ముందుకు రావడం లేదు. భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో చాలా వాటిని వారు ఖండించడం లేదు. మానవ హక్కులనేవి వారి జాబితాలో పై స్థాయిలో లేవు, ఎందుకంటే అంతకంటే పెద్ద ముప్పు చైనా వుంది కాబట్టి" అని జాఫర్‌లెట్ వ్యాఖ్యానించారు.

తమ విధానాలు ముస్లింల పట్ల పక్షపాతం చూపించేలా వున్నాయన్న వ్యాఖ్యలను మోడీ, ఆయన ప్రభుత్వం ఖండిస్తాయని ఆ డాక్యుమెంటరీ పేర్కొంది. "కానీ ఈ విధానాలను అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి మానవహక్కుల సంఘాలు పదేపదే విమర్శిస్తూ వుంటాయి. ఆ సంస్థల కార్యాలయాలు ఇప్పుడు భారత్‌లో మూతపడ్డాయి. ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడ్డారంటూ వాటిపై దర్యాప్తుతో ఆ సంస్థల బ్యాంక్ ఖాతాలను స్తంభింప చేశామని భారత ప్రభుత్వం పేర్కొంటోందని, కానీ ఆ ఆరోపణలను అమ్నెస్టీ తిరస్కరిస్తోందని బిబిసి డాక్యుమెంటరీ పేర్కొంది.

బిబిసి డాక్యుమెంటరీ సిరీస్‌లో మొదటి భాగం ఆన్‌లైన్ పోర్టల్స్‌లో, సామాజిక మాధ్యమాల వేదికలపై లేకుండా చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నరేంద్ర మోడీ ప్రతిష్టను కాపాడేందుకు గానూ ఇందుకోసం భారత ప్రభుత్వం 'అత్యవసర' అధికారాలను ఉపయోగించింది. ఈ ఆరోపణలను తిరస్కరిస్తూ, మోడీ బిబిసికి ఇచ్చిన ఇంటర్వ్యూల్లో తన అభిప్రాయాలను ముందుంచినప్పటికీ సెన్సార్‌షిప్ అవసరమని ప్రభుత్వం అభిప్రాయపడింది.

గత వారం బ్రిటన్‌లో ఈ డాక్యుమెంటరీ సిరీస్‌లోని మొదటి ఎపిసోడ్ ప్రసారమైంది. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్నపుడు 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లు, హింసపై ఇంతవరకు బయటకు రాని బ్రిటన్ ప్రభుత్వ నివేదిక నుండి వెల్లడైన వివరాలు ఈ డాక్యుమెంటరీలో వున్నాయి. ఈ అల్లర్లు, హింసకు మోడీ ప్రత్యక్షంగా బాధ్యుడని బ్రిటన్ ప్రభుత్వ నివేదిక పేర్కొంది.

నేడు కిసాన్ ట్రాక్టర్స్ మార్చ్

- 20 రాష్ట్రాల్లో నిర్వహణకు ఏర్పాట్లు
- హర్యానాలోని జిందాలో భారీ కిసాన్ మహాపంచాయత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ట్రాక్టర్స్ మార్చ్ నిర్వహించనుంది. రైతులు జాతీయ జెండాను ఎగురవేసిన తరువాత ట్రాక్టర్ ర్యాలీలు, పాదయాత్రలు, సమావేశాలను నిర్వహించనున్నట్లు ఎస్‌కెఎం తెలిపింది. దేశవ్యాప్తంగా 300 జిల్లాలను కవర్ చేస్తూ 20 కంటే ఎక్కువ రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. చారిత్రాత్మక రైతు పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులందరికీ నివాళులు అర్పిస్తామని తెలిపింది. జిల్లా కలెక్టర్లకు మెమోరాండం అందజేస్తామని పేర్కొంది. గురువారం హర్యానాలోని జింద్‌లో రైతుల భారీ కిసాన్ మహాపంచాయత్ కూడా ఏర్పాట్లు చేశారు. ఎస్‌కెఎం ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు 2021 జనవరి 26న బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఎస్‌కెఎం బట్టబయలు చేస్తుంది. కిసాన్ ఐక్యత బలమైన ప్రదర్శనలో మహాపంచాయత్ సమావేశమై భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొంది. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్న ఫాసిస్ట్, మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా మహాపంచాయత్ ఒక దృఢమైన సందేశాన్ని పంపుతుందని, అదే సమయంలో రైతుల సమస్యలను కూడా లేవనెత్తుతుందని ఎస్‌కెఎం తెలిపింది.

ఆశిష్ మిశ్రాకు బెయిల్ ఇవ్వడం పట్ల ఎస్‌కెఎం దిగ్భ్రాంతి

లఖింపూర్ ఖేరీ వద్ద పట్టపగలు తన వాహనంతో నలుగురిని హతమార్చిన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రాకు ఎనిమిది వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం పట్ల సంయుక్త కిసాన్ మోర్చా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. అయితే ఆశిష్ మిశ్రా విడుదలైన వారంలోపు యుపి వదిలి వెళ్లాలని, ఢిల్లీ, యుపిల్లో ఉండకూడదని ఉత్తర్వు నిర్దేశించడం కొంత ఓదార్పునిస్తుందని పేర్కొంది. ఈ మేరకు బుధవారం ఎస్‌కెఎం ప్రకటన విడుదల చేసింది. బిజెపి ప్రభుత్వాన్ని ఎదిరించే రైతులను చంపేస్తానని మంత్రి బెదిరించడంతోపాటు రైతులను హత్య చేయడం హింసాత్మక చర్య అని పేర్కొంది. మిశ్రా అధికార బిజెపికి అనుబంధంగా ఉన్న శక్తివంతమైన రాజకీయ నాయకుడు, ఆయన విడుదల సాక్షులను బాగా భయపెడుతుందని, విచారణను ప్రమాదంలో పడేస్తుందని ఎస్ కెఎం ఆందోళన వ్యక్తం చేసింది. యుపిలో బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఆశిష్ మిశ్రాను అరెస్టు చేయడం, అభియోగాలు మోపడం పట్ల మృదువుగా వ్యవహరిస్తోందని, చివరికి సుప్రీంకోర్టు స్వతంత్ర దర్యాప్తు, చర్యకు ఆదేశించవలసి వచ్చిందని గుర్తుంచుకోవాలని సూచించింది. మిశ్రా న్యాయాన్ని ఎలా దారి మళ్లిస్తాడో, తప్పుదోవ పట్టిస్తాడో ఊహించవచ్చని పేర్కొంది.

లఖింపూర్ ఖేరీ దోషులను త్వరగా శిక్షించాలని, అజయ్ మిశ్రా టెనిని మంత్రివర్గం నుండి తొలగించాలని ఎస్‌కెఎం డిమాండ్ చేస్తునే ఉందని, కాని ఈ రెండూ ఇప్పటి వరకూ నెరవేరలేదని పేర్కొంది. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ దానిని మరింత పొడిగించకూడదని కోరింది. ఆశిష్ మిశ్రా, ఆయన తండ్రి అజయ్ మిశ్రా సమాజానికి ముప్పు అని పేర్కొంది. లఖింపూర్ ఖేరీ ఘటనలో జైల్లో మగ్గుతున్న అమాయక రైతులకు శాశ్వత బెయిల్ మంజూరు చేయాలని, వారిపై పెట్టిన నకిలీ కేసులను ఉపసంహరించుకోవాలని ఎస్‌కెఎం డిమాండ్ చేసింది.

మీకోసం

మినప్పప్పులో రెండు చుక్కల నూనె వేసి బాగా కలిపి నానబెడితే పొట్టు త్వరగా ఊడుతుంది.

జీవన సౌరభం

పడిపోతానని భయపడితే నడక రాదు. ఓడిపోతానని భయపడితే విజయం రాదు. ప్రయత్నిస్తూ పోతే ఫలితం అదే వస్తుంది.

మన రాజ్యాంగం అమల్లోకొచ్చిన రోజు!

నేస్తాలూ, జనవరి 26 అంటే దేశ గణతంత్ర దినోత్సవం అని అందరికీ తెలిసిందే. మరి ఆ రోజు ఎలా వచ్చిందో తెలుసుకుందామా!



200 ఏళ్ల పాటు బ్రిటీష్ వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్య్రం వచ్చింది. అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తర్వాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది.

దీనికి ఎంతోమంది మేధావులు, ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. ఎన్నో రకాల అంశాలతో చాలా కాలం పాటు రాజ్యాంగ ఏర్పాటుకు కృషిచేశారు. రాజ్యాంగం రచనకు డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయింది. అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలంలో పూర్తి చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది.

ఈ రాజ్యాంగాన్ని 1950 జనవరి 26వ తేదీ నుంచి అమలు జరిపారు. ఆరోజు మనదేశాన్ని 'సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర' రాజ్యంగా ప్రకటించుకున్నాం. అందుకే ఏటా జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాం. డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీ నగరంలో రాష్ట్రపతి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి.

దేశంలోనిప్రతి ఒక్క పాఠశాలలోనూ జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తారు. ఈ సందర్భంగా భారతదేశ స్వాతంత్య్రానికి కృషి చేసిన అమరవీరుల త్యాగఫలాలను కొనియాడుతూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేస్తారు. ఈ రిపబ్లిక్ డే వేడుకల్లో సాహసబాలలకు అవార్డులు అందజేస్తారు. ఆపదలో చిక్కుకున్న ఇతరులను రక్షించేందుకు, ధైర్యసాహసాలు ప్రదర్శించిన బాలబాలికలను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వము 'జాతీయ సాహస బాలల పురస్కారాల'ను ప్రదానం చేస్తారు.

నేను గీసిన బొమ్మ

హాయ్ ఫ్రెండ్స్! నాకు రాక్ పెయింటింగ్ అంటే ఇష్టం. రాళ్లపై దేశ నాయకుల చిత్రాలను వేశాను. ఎలా ఉన్నాయి?

- ఎం. సాయికళ్యాణ్, 8వ తరగతి, నిర్మలా హైస్కూలు, మంగళగిరి, గుంటూరు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అడవి మీద ప్రేమతో ...

మాండవి .. బాల్యమంతా అడవి ప్రాంతంలో గడిపింది. తన తల్లి, అమ్మమ్మ, చుట్టూ ఉన్న మహిళలు కాలినడకన అడవికెళ్లేవారు. అటవీ ఉత్పత్తులను తెచ్చి, అమ్ముకునేవారు. అందుకు వారు చాలా కష్టపడేవారు. ఇటువంటి వాతావరణంలో పుట్టి, పెరిగిన మాండవికి అడవి గురించిన ఆనుపానులన్నీ తెలుసు. అడవి, అడవిలోని పక్షులు, జంతువులూ ఆమెకు ఇష్టం. వాటిని సంరక్షించాలనుకున్న ఆమె చిన్ననాటి సంకల్పం ... ఆమెను ఐఎఫ్ఎస్ అధికారి అయ్యేలా చేసింది. ఇప్పుడు ఉద్యోగ బాధ్యతల్లో ఎదురయ్యే సవాళ్లను నిత్యం ఎదుర్కొంటూ తనలాంటి ఎంతోమంది గిరిజన పిల్లలకు స్ఫూర్తిగా నిలుస్తుందామె. మాండవి జీవన ప్రయాణం ఆమె మాటల్లో...

'మాది ఛత్తీస్‌గఢ్‌లోని కంకేర్ జిల్లాలోని భానుప్రతాప్‌పూర్. అడవికి దగ్గర్లో ఉంటుంది. పేద గిరిజన కుటుంబంలో పుట్టా. బాల్యంలో అమ్మమ్మ దగ్గర పెరిగా. ఆమె తెల్లవారుజామున నిద్రలేచి ఓ బుట్ట చేతపట్టుకుని అడవి దారిపట్టేది. తనతో పాటు నన్నూ వెంట తీసుకుని వెళ్లేది. మహువా చెట్టు దగ్గరకు వెళ్లే కొద్దీ ... కింద పడ్డ పూల నుంచి వచ్చే సువాసన మాకు ఆహ్వానం పలుకుతున్నట్లు ఉండేది. చెట్టు దగ్గరకు వెళ్లే సరికి ఆ గుబాళింపు మరింత హెచ్చుగా ఉండేది. వాటిని ఒక్కొక్కటి ఏరుకుంటూ తెచ్చిన బుట్టలో వేసుకునేవాళ్లం. బుట్టనిండిన తర్వాత ఇంటికి వచ్చేవాళ్లం. ఆ పూలను అమ్మమ్మ ఎండబెట్టేది. ఓ బస్తా అయిన తర్వాత మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్మేది. వాటిని సుంగదద్రవ్యాల్లో వేస్తారు. తనతో పాటు చుట్టూ ఉన్న మహిళలు బీడీ ఆకులు, రకరకాల పండ్లు, ఉసిరికాయలు ఏరుకొని వచ్చేవారు. మా జీవనస్థితి గతులు చూస్తూ పెరిగిన నాకు నిత్యం 'ఈ అడవే మా అందరినీ బతికిస్తోంది. ఈ అడవిని కాపాడుకోవాలి. అందుకు అటవీ శాఖ అధికారిని కావాలి' అనిపించేది. స్కూలు దశలోనే అధికారిని కావాలని నిర్ణయించుకున్నా. పట్టుదలతో చదవేదాన్ని. క్లాసులో మొదటి విద్యార్థిగా మంచి మార్కులు వచ్చేవి. ఒక్కోసారి ఇంట్లో తినేందుకు ఏమీ ఉండవు. దాంతో అడవిలో దొరికే చప్రా (ఎరుపు చీమల) చట్నీతో మడియా పేజ్ (గంజి) పోసుకుని తిన్నరోజులు చాలానే ఉన్నాయి. స్నేహితులతో ఆడుకుంటూ అడవిలో తిరిగేవాళ్లం. అప్పుడప్పుడు ఏనుగుల, అడవి మృగాల అరుపులు, పక్షుల కిచకిచలు బాగా వినిపించేవి. పదో తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. పై చదువులు చదవమని టీచర్లు బాగా ప్రోత్సహించారు. దాంతో ఇంటర్ చదువుతూనే యుపిఎస్‌సీ పరీక్షలకూ తయారయ్యా. డెహ్రాడూన్‌లో ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడెమీలో శిక్షణ పొందా. కఠినమైన కసరత్తులు ఉన్నా వెనకాడలేదు. అడవి మీద ఉన్న మమకారంతో ముందుకెళ్లా.

నిత్యం సవాళ్లే

ప్రస్తుతం రాయ్‌గఢ్‌లో డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా నియమితమయ్యా. నిత్యం సవాళ్లు ఎదురౌతూనే ఉన్నాయి. కొంతమంది దుండగులు ఏనుగులను వేటాడుతున్నారు. ఏనుగులను రక్షించేందుకు నిత్యం అప్రమత్తంగా ఉంటున్నాం. దుండగులు చెట్లను రాత్రి వేళలో నరుకుతారు. నివారించటానికి ఆ వేళల్లో అటవీ ప్రాంతాల్లో నిఘాకు వెళ్లటానికి వెనకాడను. అడవి జంతువుల బారి నుంచి తమను తాము రక్షించుకునేలా స్థానికులకు సూచనలు, సలహాలూ ఇస్తున్నా. సమావేశాలు ఏర్పాటుచేసి వారిలో ధైర్యం నింపుతున్నా. ప్రమాదంలో ఉన్నప్పుడు సమాచారం అందించేలా స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఫోన్ సందేశ బృందాలనూ ఏర్పాటు చేశా. ఓర్చా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో చీపుర్ల తయారీకి మహిళలు కొండ గడ్డిని కొనుగోలు చేస్తారు. వారిని సమూహాలుగా నిర్వహించి, వారి ఉత్పత్తులను విక్రయించడంలో సహాయపడుతున్నా. ఇక్కడ మహిళలంటే నాకెంతో గౌరవం. వారంతా కష్టజీవులు. వారిని చూసే కష్టపడేతత్వం నాకూ వచ్చింది.'

మాండవి అటవీ జిల్లా నారాయణపూర్‌లో మగ ఫారెస్ట్‌గార్డులతో సమానంగా మోటర్‌బైక్‌పై ప్రయాణిస్తూ బాధ్యతలు నిర్వర్తిస్తుంది. కత్తి మీద సాము లాంటి ఉద్యోగంలో ఎందుకు చేరావ్? అని అడిగిన వారికి నవ్వుతూ 'అడవి మీద ప్రేమతో' అంటుంది.

జొన్నలతో మధుమేహం దూరం

ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా చాలామందిలో మధుమేహం కనిపిస్తోంది. దాన్ని దూరం చేయడానికి నడకతోపాటు ఆరోగ్యకరమైన ఆహారం చాలా ముఖ్యం. మధుమేహం, బిపీ లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు చిరుధాన్యాలకు మించిన ప్రత్యామ్నాయం లేదు. వీటిలో జొన్నలు ముఖ్యమైనవి. ప్రయోజనకరమైనవి. తక్కువ ధరకు దొరకుతాయి. సుమారు ఎనిమిది గంటలు నానబెట్టి జొన్నలను తీసుకోవడం వల్ల వాటిలో ఉండే పోషకాలు మరింత పెరగడంతో పాటు త్వరగా జీర్ణమవుతాయి.

❖ 100 గ్రాముల జొన్నల్లో 72. 6 గ్రాముల పిండి పదార్థాలు, 10. 4 గ్రాముల మాంసకత్తులు, 1.6 గ్రాముల పీచు పదార్థాలు, 4. 1 మిల్లీ గ్రాముల ఐరన్, 25 మిల్లీ గ్రాముల కాల్షియం, 20 మిల్లీ గ్రాముల ఫోలిక్ ఆమ్లం ఉంటుంది. జీర్ణ శక్తిని మెరుగుపరచడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. జబ్బు పడిన వారికి జొన్నలతో చేసిన ఆహార పదార్థాలను ఇవ్వడం వల్ల వారు త్వరగా కోలుకుంటారు.

❖ జొన్నలతో చేసే ఏ పదార్థమైనా బలవర్ధకమైనదే. బియ్యం, గోధుమలతో పోల్చితే జొన్నల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. రోజూ జొన్నపిండితో చేసిన రొట్టెలు తినడంవల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. జొన్న గటక, జొన్న జావ, జొన్న అన్నం ఇలా ఏ రకంగా తీసుకున్నా జొన్నలతో మేలే జరుగుతుంది.

❖ జొన్నల్లో ఇనుము, ప్రోటీన్లు, పీచు పదార్థాల్లాంటి పోషకాలు ఎక్కువ. కాబట్టి గుండె జబ్బులు రాకుండా అడ్డుకునే గుణం ఉంది. ఆరోగ్యానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరంలో ఉండే చెడు కొవ్వును తగ్గించే శక్తి వీటిలో ఉంది.

❖ ఎముకలు బలిష్టంగా ఉంచేందుకు కావాల్సిన ఫాస్పరస్ జొన్నల్లో లభిస్తుంది. నరాల బలహీనతను తగ్గి ఆరోగ్యంగా ఉంచుతుంది. జొన్నల్లో పిండి పదార్థం ఎక్కువగా ఉండటంవల్ల జీర్ణశక్తి పెంపొందుతుంది.

'నాటు నాటు..' నా బాల్యం, నా గ్రామం, నా కుటుంబం

'నాటు నాటు' పాట ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్‌కు నామినేట్ అయినందుకు చాలా సంతోషంగా ఉంది. కీరవాణి, రాజమౌళికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. చిన్న పల్లెటూరి నుంచి వచ్చి, సామాన్య నేపథ్యం ఉన్న నాలాంటి రచయితకు ఇది గొప్ప విజయం. 'నాటు నాటు' రాయడానికి చాలా సమయం పట్టింది. పాటలో రాసిన ప్రతి పదమూ.. నా బాల్యం, నా గ్రామం, నా కుటుంబానికి సంబంధించినదే. నా మనసులోని భావాలకు, జ్ఞాపకాలకు అక్షర రూపం ఇచ్చాను' అని నాటు నాటు పాట రచయిత చంద్రబోస్ అన్నారు. ఆస్కార్ నామినేషన్లలో 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలోని 'నాటు నాటు' పాటకు చోటుదక్కడంపై సినీ ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబోస్ పైవిధంగా స్పందించారు.

చాలా కష్టంగా ఉంది..

రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్ బాబు, చిరంజీవి, బాలకృష్ణ వంటి అగ్ర హీరోల సినిమాలకు కెమెరామాన్‌గా పనిచేసి, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఇలా పలు భాషల్లో పనిచేసిన సినిమాటోగ్రాఫర్ పి.దేవరాజ్ ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో చాలా దీన స్థితిలో ఉన్నారు. మూడు వందలకు పైగా సినిమాలకు పనిచేసిన దేవరాజ్ ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో సినిమాలకు పనిచేసిన తనకు ఇప్పుడు ఇలా దీన స్థితిలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇంటి ఖర్చుల కోసం రజనీకాంత్, మందుల ఖర్చుల నిమిత్తం మురళీమోహన్ కొంత మొత్తం పంపుతున్నారని, అయితే ప్రస్తుతం ఇంటి అద్దె కూడా చెల్లించలేక బాధపడుతున్నానని, చాలా కష్టంగా ఉందని చెబుతూ కన్నీంటిపర్యంతమయ్యారు.

'అమిగోస్' టైటిల్ క్లాస్, సినిమా మాస్

కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం 'అమిగోస్' ఫిబ్రవరి 10న విడుదలకానుంది. ఈ మూవీపై కళ్యాణ్ రామ్ అభిమానులకు కొన్ని డౌట్స్ ఉన్నాయి. ఆ డౌట్స్‌ని క్లియర్ చెయ్యడానికి మేకర్స్ తాజాగా ఒక ప్రమోషనల్ వీడియో చేశారు. 'అమిగోస్' చిత్రం క్లాస్ సినిమానా? మాస్ సినిమానా? అనే అనుమానాన్ని క్లియర్ చేస్తూ 'పేరుకే ఇది క్లాస్ సినిమా, నందమూరి అభిమానులకి నచ్చే మాస్ ఎలిమెంట్స్ అన్ని ఈ సినిమాలో ఉన్నాయి. ఇందులో ఒకేలా ఉన్న ముగ్గురు వ్యక్తులు ఎలా కలిసారు? వాళ్లు స్నేహితులు ఎలా అయ్యారు? ఈ ముగ్గురి కథ ఏంటి?' అనే అంశాలు స్పెషల్‌గా ఉంటాయని ఈ వీడియోలో కళ్యాణ్‌రామ్‌తో చెప్పించారు. అలాగే బాలకృష్ణ సూపర్ హిట్ పాటని ఈ చిత్రంలో రీమిక్స్ చేస్తున్నట్లు కూడా చెప్పారు..

'సైంధవ్' గా వెంకటేష్

టాలీవుడ్ హీరో వెంకటేష్ నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌లో కొత్త చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. శైలేష్ కొలను దర్శకత్వంలో చేస్తున్న తన 75వ చిత్రానికి 'సైంధవ్' టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. వెంకీ చాలా కాలం తర్వాత స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో కనిపించబోతున్నట్టు గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు దర్శకుడు. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్ డ్రాప్‌లో సాగే కథతో సినిమా ఉండ నుంది. వీడియోలో వెంకటేష్ ఓ చేతిలో డ్రగ్, మరో చేతిలో గన్ పట్టుకొని.. నేనిక్కడే ఉంటాన్రా.. ఎక్కడికీ వెళ్లను.. రమ్మను అని అంటున్నాడు. ఈ చిత్రం దక్షిణాది భాషలతోపాటు హిందీలో కూడా విడుదల కానుంది. వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్నాడు.

మేజర్ సర్జరీ పూర్తి



విజయ్ ఆంటోనీ ప్రస్తుతం పిచ్చైకారన్ (బిచ్చగాడు-2) చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవలే మలేషియా సమీపంలోని లంగ్‌కావి దీవిలో షూటింగ్ జరిగింది. ఇందులో భాగంగా... జెట్ స్కై విమానంలో వెళ్లే సీన్లు చిత్రీకరిస్తున్న సమయంలో విజయ్ ఆంటోనీకి గాయాలైన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాల వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో విజయ్ తొలిసారి స్పందించారు. ప్రస్తుతం చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విజయ్.. ట్విట్టర్ వేదికగా తన ఆరోగ్య పరిస్థితి గురించి తెలియజేశారు. 'డియర్ ఫ్రెండ్స్.. షూటింగ్ సమయంలో నేను ప్రమాదానికి గురయ్యా. నా దవడ, ముక్కు భాగాలకు తీవ్రమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం కోలుకుంటున్నాను. ఇప్పుడే మేజర్ సర్జరీ పూర్తి అయ్యింది. వీలైనంత త్వరలో మీతో మాట్లాడతాను. ఈ కఠిన పరిస్థితుల్లో నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు ' అంటూ పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన ఆయన అభిమానులు విజయ్ ఆంటోనీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కామెంట్లు పెడుతున్నారు.

'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' టీజర్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్'. రిపబ్లిక్ డే సందర్భంగా సినిమా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. ఈ విషయాన్ని తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్‌తో పాటు టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఫర్హాద్ సమ్‌జీ దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుంది. టాలీవుడ్ హీరో వెంకటేశ్ కీ రోల్ పోషిస్తున్నాడు. ఈ చిత్రంలో జగపతి బాబు, భాగ్యశ్రీ, భూమికా చావ్లా, మాళవికా శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాంచరణ్ అతిథి పాత్రలో మెరవబోతున్నాడు. హోంబ్యానర్ సల్మాన్ ఖాన్ ఫిలిమ్స్ బ్యానర్‌లో సల్మాన్ ఖాన్ తెరకెక్కిస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 21న థియేటర్లలో విడుదల కానుంది.

ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్

ఫైనల్‌కు బోపన్న-సానియా

- సెమీస్‌కు జకోవిచ్, టఫీ
- నేడు మహిళల సింగిల్స్ సెమీఫైనల్స్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లోకి భారత జోడీ రోహన్ బోపన్న-సానియా మీర్జా ప్రవేశించారు. బుధవారం ఉత్కంఠ భరితంగా జరిగిన తొలి సెమీస్‌లో భారత జోడీ 7-6(7-5), 6-7(5-7), 10-6తో 3వ సీడ్, సుప్రీస్(బ్రిటన్)-క్రాజిక్(అమెరికా)పై గెలిచారు. మార్గరెట్ కోర్ట్ ఎరేనాలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలిసెట్‌ను టైబ్రేక్‌లో గెలిచినా.. రెండో సెట్‌ను టైబ్రేక్‌లోనే కోల్పోయింది. దీంతో మూడో గేమ్‌లో పాయింట్లను కేటాయించగా.. భారత జోడీ ఓ దశలో 5-1పాయింట్ల ఆధిక్యతలో నిలిచింది. ఆ తర్వాత 8-6పాయింట్లతో ప్రత్యర్థి జంట చేరువైనా.. చివరి 10-6 పాయింట్లతో మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. ఈ గెలుపుతో బోపన్న-సానియా మీర్జా జోడీ తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరి రికార్డు నెలకొల్పారు. బొప్పన్న 2017లో కెనడాకు చెందిన గాబ్రియేలాతో కలిసి ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను గెలిచాడు. 2018 ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ రన్నరప్ టైటిల్‌ను గెలిచాడు. ఇక సానియా మీర్జా మహిళల డబుల్స్‌లో ఫ్రెంచ్ ఓపెన్ మినహా అన్ని గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు నెగ్గింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో గత ఏడాది వింబుల్డన్‌లో సెమీస్‌కు చేరగల్గింది. సానియా 2016లో చివరి సారిగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను మహిళల డబుల్స్ టైటిల్‌ను గెలిచింది. మరో సెమీస్‌లో బ్రెజిల్ స్టెఫానీ-మటోస్ జోడీ 4-6, 6-4 (11-9)తో ఆస్ట్రేలియా జోడీ గడెక్కీ-పోల్మన్స్‌పై గెలిచారు. శనివారం జరిగే టైటిల్ పోరులో భారతజోడీ బ్రెజిల్ జంటతో తలపడనున్నారు.

సెమీస్‌కు జకో, టఫీ

పురుషుల సింగిల్స్ ఫైనల్లోకి 4వ సీడ్, సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ ప్రవేశించాడు. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో జకోవిచ్ 6-1, 6-2, 6-4తో 5వ సీడ్ ఆండీ రుబ్లేవ్(రష్యా)పై వరుససెట్లలో గెలిచాడు. మరో సెమీస్‌లో టామీ పాల్ (అమెరికా) 7-6(8-6), 6-3, 5-7, 6-4తో సహచర ఆటగాడు షెల్టన్‌పై గెలుపొందాడు. ఇక మహిళల సింగిల్స్ సెమీస్‌కు లినెట్టె(పోలండ్), సబలెంక (రష్యా) ప్రవేశించారు. క్వార్టర్స్ లో 5వ సీడ్ సబలెంకా(రష్యా) 6-3, 6-2తో క్రొయేషియాకు చెందిన వేకిక్ పై, లినెట్టె 6-3, 7-5తో 30వ సీడ్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన ప్లిస్కోవాపై గెలిచారు.

గెలుపు దిశగా ఆంధ్రా

అస్సాంతో రంజీట్రోఫీ మ్యాచ్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అస్సాంతో జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు గెలుపుదిశగా దూసుకెళ్తోంది. జట్టుకు భారీ ఆధిక్యత లభించింది. విజయనగరం సమీపంలోని చింతలవలస వద్దనున్న పివిజి రాజు ఎసిఎ స్పోర్ట్స్ కాంప్లెక్సులో నిర్వహిస్తున్న రంజీమ్యాచ్‌లో ఆంధ్రా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 361 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో అస్సాం 113పరుగులే చేయడంతో ఆంధ్రకు 248 పరుగుల ఆధిక్యతను సంపాదించింది. అభిషేక్ రెడ్డి(75), కెప్టెన్ హనుమ విహారి(80), కరణ్ షిండే(90) అర్థసెంచరీలతో రాణించారు. అస్సాం బౌలర్ పుర్కాయస్థ నాలుగు వికెట్లు తీశాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన అస్సాం జట్టు రెండో రోజు బుధవారం అట ముగిసే సమయానికి ఐదు వికెట్లు నష్టపోయి 62 పరుగులు చేసింది. లలిత్‌కు రెండు, షోయబ్, మాధవ్ రాయుడుకు ఒక్కో వికెట్ దక్కాయి. అస్సాం జట్టు ఇంకా 186 పరుగులు వెనుకబడి ఉంది.

కబడ్డీ ఛాంప్ శ్రీకాకుళం

వాలీబాల్‌లో శ్రీకాకుళం, గుంటూరు.. ముగిసిన స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్, కర్నూలు జిల్లా

విజయనగరం, కర్నూలు జిల్లాల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు బుధవారంతో ముగిశాయి. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం అలుగోలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ అండర్-17 రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌గా శ్రీకాకుళం నిలిచింది. బాలురు, బాలికల విభాగాల్లో శ్రీకాకుళం జట్లు విజేతగా నిలిచాయి. బాలికల విభాగంలో ఫైనల్లో శ్రీకాకుళం జట్టు 54 పాయింట్లు, కర్నూలు జట్టు 52 పాయింట్లు సాధించాయి. చిత్తూరు, విజయనగరం జట్లు మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. బాలుర ఫైనల్ మ్యాచ్‌లో శ్రీకాకుళం 43-23 పాయింట్ల తేడాతో విజయనగరంపై గెలిచింది. ప్రకాశం, విశాఖ జట్లు మూడు, నాలుగు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు విజయనగరం జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బహుమతులు ప్రదానం చేశారు.

కర్నూలు ఎ క్యాంప్ మాంటిసోరి స్కూలులో జరిగిన అండర్ 17 వాలీబాల్ పోటీలలో బాలుర విభాగంలో శ్రీకాకుళం, బాలికల విభాగంలో గుంటూరు జట్లు విజేతలుగా నిలిచాయి. బాలుర విభాగం ఫైనల్ పోటీలలో శ్రీకాకుళం జట్టు 25-20, 25-23 స్కోరుతో పశ్చిమగోదావరి జిల్లా జట్టుపై గెలిచింది. బాలికల విభాగంలో గుంటూరు జట్టు 25-23, 25-21 స్కోర్‌తో విశాఖపట్టణం జట్టుపై గెలిచింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కర్నూలు డిఇఒ డాక్టర్ వి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎడి సామ్యూల్ పాల్జిల్లా, అగ్నిమాపక అధికారి అవినాష్, జై సింహాలు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ పోటీలు రాష్ట్రస్కూల్ గేమ్స్ పరిశీలకులు బంగారు రాజు పర్యవేక్షణలోను ఆర్గనైజింగ్ సెక్రటరీ జోసెఫ్ లక్ష్మయ్య నేతృత్వంలో జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్ పిఇటిల సహకారంతో పోటీలను విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68